



ESTD: 1999 www.voodayam.com

# వుదయం

వరంగల్ 01-09-2026 మంగళవారం సంపుటి : 11 | సంచిక : 263 SINCE 27 YEARS CIRCULATED TELUGU DAILY రూ. 3.00 | పేజీలు : 12 VOODAYAM Telugu DAily

Simultaneously Published from Warangal , Hyderabad, Adilabad, Karimnagar, Khammam & Guntur Follow us on





## తెలంగాణ రైజింగ్ 2047

# సర్కార్ బిగ్ ప్లాన్

### తెలంగాణ విద్యారంగంలో కొత్త అధ్యాయం

### గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా హైదరాబాద్



**హైదరాబాద్, ఆగస్టు 31 (వుదయం) :**

హైదరాబాద్‌ను దేశంలోనే అతిపెద్ద గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక అడుగులు వేసింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఉన్నతస్థాయి బృందం ఆగస్టు 19 నుండి 29 వరకు బ్రిటన్, అమెరికాల్లో విస్తృతంగా పర్యటించింది. ఈ పర్యటనలో భాగంగా ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలతో చర్చలు జరిపి పలు ఒప్పందాలు, అవగాహన ఒప్పందాలు (MoUs) మరియు లెటర్ ఆఫ్ ఇంటెంట్‌లను (LoI) ఖరారు చేసింది. ఈ పర్యటనలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబుతో పాటు పలువురు సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

**హైదరాబాద్‌లో అంతర్జాతీయ వర్సిటీల క్యాంపస్‌లు**

ఇప్పటికే ఐటీ, ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్ రంగాల్లో అంతర్జాతీయ స్థాయి గుర్తింపు సాధించిన హైదరాబాద్, ఇప్పుడు విద్యా మరియు పరిశోధనా రంగాల్లోనూ సరికొత్త విప్లవానికి సిద్ధమవుతోంది.

నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ (USA): అమెరికాకు చెందిన ఈ ప్రముఖ వర్సిటీ భారత్‌లో తన తొలి ఆఫ్‌షోర్ క్యాంపస్‌ను 'భారత్ ఫ్యూచర్ సిటీ'లో ఏర్పాటు చేసేందుకు సానుకూలత వ్యక్తం చేసింది.

యూనివర్సిటీ ఆఫ్ లండన్ (UK): ఇంగ్లండ్‌కు చెందిన 17 విద్యాసంస్థల సమాఖ్య అయిన ఈ యూనివర్సిటీ త్వరలోనే హైదరాబాద్‌లో తమ క్యాంపస్‌ను ప్రారంభించనుంది.

LSE & SOAS: లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, స్కూల్ ఆఫ్ ఆరియంటల్ అండ్ ఆఫ్రికన్ స్టడీస్ ప్రతినిధులు హైదరాబాద్‌ను సందర్శించి ఆఫ్‌షోర్ కేంద్రాల ఏర్పాటుపై అధ్యయనం చేయనున్నారు.

**ఎంసీఆర్ హెచ్ఆర్డీలో హార్వర్డ్ ఎగ్జిక్యూటివ్ కోర్సులు**

ప్రపంచ ప్రసిద్ధ హార్వర్డ్ యూనివర్సిటీ హైదరాబాద్‌లో స్వల్పకాలిక ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కోర్సులను నిర్వహించడానికి అంగీకరించింది. డాక్టర్ ఎంసీఆర్ హెచ్ఆర్డీ (MCR HRD) ఇన్స్టిట్యూట్ వేదికగా ప్రభుత్వ అధికారులు, కార్పొరేట్ దిగ్గజాల కోసం ఈ కోర్సులు నవంబర్ నెల నుంచే ప్రారంభం కానున్నాయి. దీనికోసం తరగతి గదులను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఆధునీకరిస్తున్నారు.

అలాగే ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, MIT, లండన్ బిజినెస్ స్కూల్, ఇంపీరియల్ కాలేజ్ లండన్ వంటి ప్రముఖ సంస్థలతో ఉమ్మడి పరిశోధనా కేంద్రాలు (Centres of Excellence) ఏర్పాటు చేయడంపై చర్చలు జరిగాయి.

**సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్**

దేశీ పర్యటన ముగిసిన అనంతరం ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మార్చాలనే లక్ష్యానికి ఈ ఒప్పందాలు బలాన్ని ఇస్తాయని పేర్కొన్నారు.

## అంతిమ సమరం వైపు కాదు

### పెరుగుతున్న ఉద్రిక్తతలు

# యుద్ధాల అంతం వైపు సాగాలి



### పుతిన్‌తో సమావేశంలో పిఎం మోదీ పిలుపు

### జోర్డాన్‌లోని యుఎస్ స్థావరంపై ఇరాన్ ప్రతిదాడి

### పోరాటాన్ని తీవ్రతం చేస్తామని ఐఆర్‌జిసి హెచ్చరిక

**బిష్కెక్ (కిర్గిజ్‌స్థాన్) :**

బిష్కెక్‌లో జరుగుతున్న షాంఘై సహకార సంస్థ (ఎస్సిఒ) శిఖరాగ్ర సదస్సు సందర్భంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో భారత ప్రధాని నరేంద్ర మోదీ ద్వైపాక్షిక భేటీ నిర్వహించారు. యుక్రెయిన్ సంక్షోభాన్ని పరిష్కరించేందుకు భారత్ ఎల్లప్పుడూ శాంతియుత ప్రయత్నాలకే మద్దతు ఇస్తుందని ఈ సందర్భంగా మోదీ స్పష్టం చేశారు. అనంతమైన యుద్ధాల వైపు కాకుండా, యుద్ధాలకు స్వస్తి చెప్పే దిశగా అడుగులు పడాలని ఆయన ఆకాంక్షించారు. మహాత్మా గాంధీ, గౌతమ బుద్ధుడు నడిచిన శాంతి నేల నుండి తాను ఒక శాంతి సందేశాన్ని తీసుకువచ్చానని మోదీ పేర్కొన్నారు. ప్రతికూల పరిస్థితుల్లో కూడా ఉభయ దేశాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ముందుకెళ్లవచ్చని తెలిపారు. నిత్యం సాగే యుద్ధం వల్ల మానవాళి నష్టపోతుందని, తక్షణమే పోరాటాలను విరమించి శాంతిని నెలకొల్పాలని కోరారు.

**స్నేహపూర్వక వాతావరణంలో చర్చలు**

సుమారు 30 నిమిషాల పాటు సాగిన ఈ భేటీకి ముందు, ప్రధాని మోదీ రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను కౌగిలించుకుని, షేక్‌హ్యాండ్ ఇచ్చి ఆప్యాయంగా పలకరించారు. అనంతరం ఈ సమావేశ దృశ్యాలను ఎక్స్ వేదికగా మోదీ పంచుకుంటూ, పుతిన్‌తో భేటీ ఎల్లప్పుడూ సంతోషకరమని పేర్కొన్నారు. గతంలో ఢిల్లీలో జరిగిన భేటీ విజయవంతమైందని, ఇరుదేశాల ఆర్థిక సంబంధాలను తదుపరి స్థాయికి తీసుకువెళ్లేందుకు ఇది దోహదపడిందని నాయకులిద్దరూ అభిప్రాయపడ్డారు. ప్రధానంగా వర్తకం, పెట్టుబడులు, ఇంధన రంగం, రక్షణ ఒప్పందాలపై చర్చించారు. త్వరలో జరగనున్న బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు కోసం పుతిన్ భారత్‌లో పర్యటించనుండగా, భారత ప్రజలు ఆయన రాక కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని మోదీ వెల్లడించారు.

**లారక్ ఐలాండ్‌పై యుఎస్ వైమానిక దాడి: మిడిల్ ఈస్ట్‌లో తీవ్రతరం అవుతున్న ఉద్రిక్తతలు**

మరొక వైపు పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చాయి. లారక్ ఐలాండ్‌లోని ఐఆర్‌జిసి రాకెట్ లాంచర్లను లక్ష్యంగా చేసుకుని అమెరికా దళాలు బాంబు దాడులు నిర్వహించాయి. జూలై చివర తర్వాత ఇరాన్‌పై అమెరికా జరిపిన మొదటి ప్రధాన దాడి ఇది కావడం గమనార్హం. డ్రోన్ ద్వారా ఈ దాడి జరిగినట్లు ఇరాన్ తస్నీమ్ వార్తా సంస్థ ధృవీకరించింది.

**జోర్డాన్‌లోని యుఎస్ స్థావరంపై ఇరాన్ ప్రతిదాడి**

లారక్ దాడికి ప్రతిస్పందనగా, జోర్డాన్‌లోని అమెరికా సైనిక స్థావరంపై టెహ్రాన్ బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. అయితే ఈ క్షిపణులలో అత్యధిక శాతాన్ని యుఎస్ ప్రతిబంధక వ్యవస్థలు అడ్డుకున్నాయని, ఆస్తి నష్టం లేదా ప్రాణ నష్టం పెద్దగా జరగలేదని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.

**పోరాటాన్ని తీవ్రతం చేస్తామని ఐఆర్‌జిసి హెచ్చరిక**

అమెరికా చేసిన దాడిలో సైనికులతో పాటు పౌరులు కూడా గాయపడటం, మరణించడం జరిగిందని ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ దాడికి దిగిన శత్రువులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించింది. ఇస్లామిక్ దేశాల అధినేతలు తమ అసలు శత్రువును గుర్తించి, వారి ప్రణాళికలను తిప్పికొట్టడానికి ఏకం కావాలని ఇరాన్ అత్యున్నత నాయకుడు ఖమేనీ పిలుపునిచ్చారు. ఆరు నెలలకు పైగా సాగుతున్న ఈ పోరు కారణంగా ఇప్పటికే వేలాది మంది ప్రాణాలు కోల్పోగా, లక్షలాది మంది నిరాశ్రయులయ్యారు. సుమారు 18 మంది అమెరికా సైనికులు ప్రాణాలు విడిచారు. ప్రపంచ చమురు రవాణాలో ఐదోవంతు భాగానికి కేంద్రంగా ఉండే హోర్ముజ్ జలసంధి దిగ్బంధానికి గురికావడంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతోంది.

## భూభారతితో భూ సమస్యలకు

# శాశ్వత పరిష్కారం

### విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### కేసముద్రంలో 780 మంది రైతులకు క్యూఆర్ కోడ్ పాస్‌బుక్కుల పంపిణీ



**హైదరాబాద్, ఆగస్టు 31 (వుదయం) :**

రాష్ట్రంలో రైతులు, భూ యజమానులు దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న భూసమస్యలను 'భూభారతి' రీసర్వే ద్వారా ప్రభుత్వం శాశ్వతంగా పరిష్కరిస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురంలో దాదాపు 60 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న అసైన్డ్ భూముల సమస్యకు పరిష్కారం చూపుతూ, 780 మంది రైతులకు 1,378 ఎకరాలకు సంబంధించిన క్యూఆర్ కోడ్, మ్యాప్, భూ ఆధార్‌తో కూడిన పట్టాదార్ పాస్‌బుక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణలో 125 ఏళ్ల క్రితం జరిగిన సర్వే తర్వాత సమగ్ర భూ సర్వే జరగలేదని, గత ప్రభుత్వాలు ఈ అంశాన్ని తీవ్రంగా నిర్లక్ష్యం చేశాయని విమర్శించారు. గతంలో ఉన్న ధరణి స్థానంలో ప్రజాప్రభుత్వం తెచ్చిన 'భూభారతి' చట్టం ద్వారా ప్రతి అంగుళం భూమిని పారదర్శకంగా సర్వే చేస్తున్నామని వివరించారు. తుంగతుర్తిలో 3,400 ఎకరాలకు పట్టాలు ఇచ్చామని, నారాయణపురంలో మిగిలిన 150 ఎకరాల భూసమస్యను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులందరికీ న్యాయం చేస్తామని స్పష్టం చేశారు.

**అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం**

అనంతరం మహబూబాబాద్ కలెక్టరేట్‌లో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో కలిసి నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల సమీక్షా సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడారు. కొందరు రెవెన్యూ అధికారుల పనితీరుపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, విధుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్యాలయాలకే పరిమితం కాకుండా నెలకు కనీసం రెండుసార్లు క్షేత్రస్థాయి ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని, 22ఏ నిషేధిత జాబితా విషయంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. సమీక్షా సమావేశాలకు తహసీల్దార్లు గైర్హాజరు కావడంపై మండిపడ్డ మంత్రి, అధికారులు జవాబుదారీతనంతో పనిచేసి ప్రభుత్వ సంస్కరణలను ప్రజలకు చేరవేయాలని ఆదేశించారు.

## ఇంతే కదా...!




## బిజెపి, కాంగ్రెస్ మధ్య

# ముదిరిన రాజకీయ మంటలు

### ప్రజాస్వామ్యంలో దాడులు సరికావు



**హైదరాబాద్, ఆగస్టు 31 (వుదయం) :**

రాష్ట్రంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీల మధ్య రాజకీయ వాతావరణం తీవ్రస్థాయికి చేరింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలపై బిజెపి చేపట్టిన దీక్షకు విద్యార్థులు, యువత నుంచి విశేష స్పందన లభించడంతో కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేకపోతోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు విమర్శించారు. విద్యార్థుల దృష్టిని మళ్లించేందుకే యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు బిజెపి రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడించేందుకు యత్నించి, ఆఫీసుపై నల్ల రంగు పూశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు తెలిపే హక్కు ఎవరికైనా ఉంటుందని, అయితే పార్టీ కార్యాలయాలు, నాయకుల నివాసాలపై దాడులకు తెగబడటం వివేకం అనిపించుకోదని రామచందర్‌రావు స్పష్టం చేశారు. జంతర్ మంతర్ వద్ద జరిగిన పరిణామాలకు, బిహార్ సంఘటనలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ఏం సంబంధమని ఆయన ప్రశ్నించారు. బిజెపి ఆఫీస్‌లు, నేతల ఇళ్లపై దాడికి దిగితే కాంగ్రెస్ కార్యకర్తలను రోడ్లపై తిరగనివ్వమని ఆయన ఘాటుగా హెచ్చరించారు.

**గాంధీభవన్ ముట్టడికి బీజేవైఎం యత్నం**

యూత్ కాంగ్రెస్ ముట్టడికి నిరసనగా బీజేవైఎం కార్యకర్తలు కాంగ్రెస్ రాష్ట్ర కార్యాలయమైన గాంధీభవన్‌ను ముట్టడించేందుకు యత్నించారు. ముందస్తు సమాచారంతో అక్కడ భారీగా మోహరించిన పోలీసులు బిజేవైఎం కార్యకర్తలను గాంధీభవన్ సమీపంలోనే అడ్డుకుని, అదుపులోకి తీసుకున్నారు.

**నల్గొండలో మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంపై దాడి**

హైదరాబాద్‌లో బిజెపి కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ దాడి యత్నానికి ప్రతిగా, నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంపై బిజెపి కార్యకర్తలు దాడులు జరిపారు.

## ఏపీకి కృష్ణా నీళ్ల మళ్లింపు

# మౌనం ఎందుకు?



### వెలిగొండ ప్రాజెక్టు ద్వారా నీటి తరలింపునకు అడ్డుకట్ట వేయాలి

### కేఆర్ఎంబీ, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి హరీశ్ రావు డిమాండ్

**హైదరాబాద్, ఆగస్టు 31 (వుదయం) :**

హైదరాబాద్: నీటి కేటాయింపులు, వరద జలాలు లేకపోయినప్పటికీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టు ద్వారా బేసిన్‌తో సంబంధం లేని ప్రాంతాలకు కృష్ణా జలాలను అడ్డగోలుగా తరలిస్తుంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మౌనం వహించడం తెలంగాణ రైతులకు తీరని ద్రోహమని మాజీ మంత్రి, బిఆర్ఎస్ నాయకుడు హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' (X) వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు.

ఒకవైపు ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో సాగునీటి ఎద్దడి తీవ్రమై, కృష్ణా బేసిన్ పరిధిలోని భీమా, కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ వంటి ప్రాజెక్టుల కింద ఉన్న ఆయకట్టు ఎండిపోతోందని హరీశ్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితిలో ఏపీ ప్రభుత్వం నిబంధనలను ఉల్లంఘిస్తూ మాల్యాల, ముచ్చుమర్రి, పోతిరెడ్డిపాడు, నాగార్జున సాగర్ కుడి కాల్వలతో పాటు ఇప్పుడు వెలిగొండ ద్వారా కూడా తెలంగాణ వాటా నీటిని తరలిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. ఉమ్మడి రంగారెడ్డి, పాలమూరు, నల్లగొండ జిల్లాల రైతుల ప్రయోజనాలను రేవంత్ ప్రభుత్వం తాకట్టు పెడుతూ ఏపీకి పరోక్షంగా సహకరిస్తోందని విమర్శించారు.

**కేఆర్ఎంబీ ప్రేక్షకపాత్ర దుర్మార్గం**

ప్రాజెక్టుల నిర్వహణను పర్యవేక్షించి రాష్ట్రాల నీటి వినియోగాన్ని క్రమబద్ధీకరించాల్సిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (KRMB) పట్టనట్లు వ్యవహరించడం పట్ల ఆయన మండిపడ్డారు. తెలంగాణ హక్కులను కాపాడాల్సిన కేఆర్ఎంబీ ప్రేక్షకపాత్ర పోషించడం దుర్మార్గమని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఈ అంశంపై తక్షణమే స్పందించాలని, కేఆర్ఎంబీపై ఒత్తిడి తెచ్చి తెలంగాణలోని కృష్ణా బేసిన్ ప్రాజెక్టులకు నీటిని నింపి,

## సుంకాలు తప్పించుకోవాలంటే

# ఇక్కడికే రావాలి

**అమెరికా :** అమెరికా, కెనడా దేశాల మధ్య వాణిజ్య వివాదం రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ఘాటు వ్యాఖ్యలపై కెనడా ప్రధాని మార్క్ కార్నీతో పాటు ఇతర నేతలు కూడా అంతే గట్టిగా స్పందిస్తుండటంతో ఇరుదేశాల దౌత్య సంబంధాలు మరింత క్షీణిస్తున్నాయి. ఈ క్రమంలోనే 'ట్రూత్' (Truth Social) వేదికగా వరుస పోస్టులు పెట్టిన ట్రంప్.. కెనడాను దారుణమైన దుర్వినియోగదారుగా అభివర్ణిస్తూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తమ దేశానికి కెనడా నుంచి ఎలాంటి కార్లు, పరికరాలు గానీ ఇతర ఉత్పత్తులు గానీ అవసరం లేదని ట్రంప్ స్పష్టం చేశారు. కెనడాతో జరిగే వాణిజ్యం వల్ల అమెరికా ప్రతి ఏటా 60 బిలియన్ డాలర్లకు పైగా (సుమారు రూ.5.7 లక్షల కోట్లు) తీవ్రంగా నష్టపోతోందని, దశాబ్దాలుగా ఈ దోపిడీ సాగుతోందని ఆరోపించారు. తమ ప్రభుత్వం విధించిన భారీ సుంకాల (టారిఫ్‌లు) నుంచి తప్పుకోవాలంటే కెనడాలోని కంపెనీలన్నీ తమ వ్యాపారాలను అమెరికాకే తరలించాలని ఆయన సూచించారు.

**అమెరికా టారిఫ్‌లకు తోడు కెనడా ప్రతీకార చర్యలు**

గతంలో డెట్రాయిట్‌లోని ఫోర్డ్ ఫ్యాక్టరీ మూతపడే పరిస్థితి రాగా, తన ఎన్నికల విజయం మరియు కఠినమైన టారిఫ్ విధానాల వల్లే అది పుంజుకుని ఇప్పుడు భారీ లాభాలను ఆర్జిస్తోందని ట్రంప్ గుర్తుచేశారు. జనరల్ మోటార్స్ సహా అనేక సంస్థల విషయంలో తమ పన్ను విధానాలే మేలు చేశాయని, గత ప్రభుత్వాలు కెనడా విషయంలో కఠినంగా వ్యవహరించడంలో విఫలమయ్యాయని విమర్శించారు. మరోవైపు ఇరుదేశాల మధ్య జరగాల్సిన కీలక వాణిజ్య ఒప్పందం చివరి నిమిషంలో రద్దయింది. కెనడా నుంచి దిగుమతి అయ్యే కార్లు, ట్రక్కులు, ఆటోమోటివ్ విడిభాగాలు మరియు ఉక్కు ఉత్పత్తులపై అమెరికా ఇప్పటికే 50 శాతం భారీ టారిఫ్‌లను విధించింది. అగ్రరాజ్యం తీసుకున్న ఈ నిర్ణయానికి ప్రతిగా కెనడా కూడా అమెరికా ఉత్పత్తులపై ప్రతీకార సుంకాలను ప్రకటించడంతో ఇరుదేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి.

# బండారి లక్ష్మయ్య ఉద్యోగ విరమణోత్సవం

- 37 ఏళ్ల సేవలకు ఘన వీడ్కోలు
- ఎన్ఎఫ్‌సీ ఫోర్‌మ్యాన్ బండారి లక్ష్మయ్య ఉద్యోగ విరమణ వేడుక
- వైభవంగా సన్మానించిన కుటుంబ సభ్యులు, సహోద్యోగులు







**మౌలాలి, ఆగస్టు 31 (వుదయం) :**

న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ (NFC) లో ఫోర్‌మ్యాన్ డి (Foreman D) గా పనిచేస్తున్న శ్రీ బండారి లక్ష్మయ్య గారి ఉద్యోగ విరమణ మహోత్సవాన్ని కుటుంబ సభ్యులు, సహోద్యోగులు మరియు ఆయన బృందం (టీమ్) అత్యంత వైభవంగా నిర్వహించారు. ఎన్ఎఫ్‌సీ సంస్థలో దాదాపు 37 సంవత్సరాల పాటు అందించిన అంకితభావంతో కూడిన విశిష్ట సేవలను కొనియాడుతూ ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లక్ష్మయ్య గారిని పూలమాలలు, శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. సంస్థ అభివృద్ధిలో మరియు విభాగపు పురోగతిలో ఆయన అందించిన సేవలు, క్రమశిక్షణ, తోటి ఉద్యోగులకు అందించిన ప్రోత్సాహాన్ని సహోద్యోగులు ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఈ వేడుకలో పాల్గొన్న కుటుంబ సభ్యులు, మిత్రులు మరియు ఆయన బృందం లక్ష్మయ్య గారికి ఉద్యోగ విరమణ అనంతర జీవితం ఆరోగ్యంగా, సంతోషంగా సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఉప్పలలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

అయిజ, ఆగస్టు 31
(వుదయం ప్రతినిధి)

జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం ఉప్పల గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. తహసిల్దార్ జ్యోతి ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద రేషన్ డీలర్ల సంఘం జోగులాంబ గద్వాల జిల్లా ఉపాధ్యక్షుడు రాములు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా రేషన్ డీలర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాములు, గ్రామ సర్పంచ్ తిమోతి, గ్రామపంచాయతీ కార్యదర్శి రామన్ గౌడ్, గ్రామ పెద్దలు, రేషన్ కార్డు లబ్ధిదారులు పాల్గొన్నారు. లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేసి, వాటి వినియోగంపై అవగాహన కల్పించారు. కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు, రేషన్ డీలర్లు సమన్వయంతో విజయవంతంగా పూర్తి చేశారు.

# బాలికల ఆరోగ్యం పరిశుభ్రతకు పెద్దపీట



- 83 ఉన్నత పాఠశాలలకు శానిటరీ న్యాప్కిన్ పంపిణీ

నారాయణపేట టౌన్ ఆగస్టు31
(వుదయం ప్రతినిధి)

బాలికలకు పరిశుభ్రమైన, సురక్షితమైన విద్యా వాతా వరణం కల్పించేందుకు జిల్లా కలెక్టర్ ప్రియాంక ప్రత్యేక చొరవతో జిల్లాలో బాలికల నమోదు ఉన్న 83 ఉన్నత పాఠశాలలకు సోమవారం శానిటరీ న్యాప్కిన్ ఇన్సినరేటర్లను స్వచ్ఛ భారత్ మిషన్ నిధులతో అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలికల రుతుక్రమ పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణకు పాఠశాలల్లో అవసరమైన సదుపాయాలు కల్పించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. ఇన్సినరేటర్ల వినియోగంతో శానిటరీ వ్యర్థాలను సురక్షితంగా నిర్వీర్యం చేసి పాఠశాలల్లో పరిశుభ్రమైనవాతావరణాన్ని కొనసాగించవచ్చని పేర్కొన్నారు.బాలికలకు వ్యక్తిగత రుతుక్రమ ఆరోగ్యం, శానిటరీ వ్యర్థాల సురక్షిత నిర్వహణపై అవగాహన కల్పించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి గోవింద రాజు, అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ విద్యాసాగర్, జిల్లా సైన్స్ అధికారి భాను ప్రకాష్, జెండర్ కోఆర్డినేటర్ సంగీత తదితరులు పాల్గొన్నారు.



# పోతులబొగుడ నుంచి వెల్దుర్తి రోడ్డును బాగుచేయాలని పాదయాత్ర

- పాదయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

వుదయం న్యూస్ శివ్వంపేట, ఆగస్టు 31

మెదక్ జిల్లా శివ్వంపేట మండలం పోతులబొగుడ నుంచి వెల్దుర్తి వరకు ఉన్న రహదారిని వెంటనే బాగు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్రను ప్రారంభించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రమణాగౌడ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పోతులబొగుడ చౌరస్తాకు ఉదయం 8 గంటలకు చేరుకోగా అక్కడి నుంచి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పాదయాత్ర చేశారు. రహదారి అధ్వానంగా మారడంతో | ప్రభుత్వం స్పందించి రహదారి మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. నిరంతరం ప్రజా సమస్యలపై | బీఆర్ఎస్ పార్టీ గళం విప్పుతుందని, మునుముందు కూడా పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యులు మన్సూర్, ఆత్మకమిటి మాజీ చైర్మన్ గౌరె వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు సంతోష్రెడ్డి, రాజశేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బేటి బచావో బేటి పడావో

- ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో భేటీ.....

వుదయం న్యూస్
శివ్వంపేట ఆగస్ట్ 31....

మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలోనీ ఎంపీడీవో కార్యాలయంలో ఈరోజు భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో స్నేహ గ్రూప్ కి చెందిన కిశోర బాలికలతో కలిసి మండల స్థాయి వివిధ శాఖల అధికారుల కు రక్షాబంధన్ కట్టడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా బాలికలకు భద్రత విద్య భవిష్యత్తుపై అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం అధికారులు మాట్లాడుతూ ప్రతి ఆడపిల్లకు 18 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే వివాహం జరిపించాలని బాలికలు ఉన్నత విద్యను అభ్యసించి తమ బంగారు భవిష్యత్తును నిర్మించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అలాగే బాల్య వివాహాలను అరికట్టడం ప్రతి శాఖకు చెందిన అధికారుల బాధ్యత అని బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరం తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని తెలియజేశారు. అనంతరం మండల స్థాయి అధికారుల చేత బాల్యవివాహల నిర్మూలన బాలికల విద్యా మరియు భద్రతలకు సంబంధించిన ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎఫ్ సూపర్వైజర్ శ్రీమతి సంతోష. అంగన్వాడీ టీచర్లు. పాల్గొన్నారు.



# అలంపూర్ ఆలయాల్లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రత్యేక పూజలు

- జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని మొక్క నాటిన మంత్రి

అలంపూర్, ఆగస్టు 31
(వుదయం బ్యూరో)



కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి సోమవారం అలంపూర్లోని ప్రసిద్ధ ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం రాత్రి అలంపూర్ హరిత హోటల్లో బస చేసిన ఆయన సోమవారం ఉదయం మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణతో కలిసి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్నారు.ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం, మేళతాళాలతో కేంద్ర మంత్రికి ఘన స్వాగతం పలికారు. తొలుత వినాయకుడికి పూజలు నిర్వహించిన మంత్రి అనంతరం బాల బ్రహ్మేశ్వర స్వామి వారికి అభిషేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం సమీపంలోని జోగులాంబ అమ్మవారి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పరిసరాల్లో మంత్రి కిషన్ రెడ్డి ఇతర అతిథులతో కలిసి మొక్కను నాటారు. ఆలయ అధికారులు, అర్చకులు స్వామి, అమ్మవారి చిత్రపటాలు, ప్రసాదాలను అందజేసి వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం అలంపూర్ క్షేత్ర విశిష్టతను మంత్రికి వివరించారు. తదుపరి హరిత హోటల్కు చేరుకున్న కేంద్ర మంత్రిని జిల్లాకు చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, రైతులు, ప్రజలు కలిసి తమ సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన కిషన్ రెడ్డి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.
అనంతరం జోగులాంబ రైల్వే స్టేషన్కు బయలుదేరే ముందు మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ ఎండీ గౌతమి, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, దేవాదాయ శాఖ ఉమ్మడి జిల్లా సహాయ కమిషనర్ శ్రీనివాసరాజు, ఈవో పురంధర్, అదనపు కలెక్టర్ మధుమోహన్, అదనపు ఎస్పీ శంకర్, ఆర్డీవో శ్రీనివాసరావు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి భరత్ ప్రసాద్తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత ఏకరూప దుస్తుల పంపిణీ

- ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి: సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి

గద్వాల ఆగస్టు 31
(వుదయం కరస్పాండెంట్)



గద్వాల నియోజకవర్గం పరిధిలోని పెద్దపల్లి గ్రామపంచాయతీ ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందించిన ఏకరూప దుస్తులను గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అల్వాల శిరీష మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల కోసం అందిస్తున్న ఉచిత సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుపై దృష్టి సారించి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాల స్థాయి నుంచే విద్యపై ఆసక్తిని పెంపొందించుకుని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. విద్యార్థులు ఉన్నతంగా చదువుకుని భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదిగి, కన్న తల్లిదండ్రులతో పాటు తమ గ్రామానికి కూడా పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జయలక్ష్మి, ఉపసర్పంచ్ లక్ష్మి నర్సింహా, వార్డు సభ్యుడు శివ, గ్రామస్తులు సువర్ణ, రమేష్తో పాటు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లు ,డ్రైనేజీలు ,విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని ప్రజావాణిలో వినతి

మాగనూర్ ఆగస్టు 31
(వుదయం న్యూస్)



మాగనూరు మండల కేంద్రంలోని కొత్త కాలనీలో సమస్యలు పరిష్కరించాలని మాగనూరు కాలనీ వాసులు సోమవారం రోజు ఎంపీడీవో ఆఫీసులో ప్రజావాణి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం 1988లో 200 పైచిలుకు ఇండ్ల స్థలాలు ఇవ్వడం జరిగింది అప్పటినుంచి ఇప్పటివరకు కాలనీలో ఏలాంటి అభివృద్ధి పనులు చేయకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు వర్షాకాలం వచ్చిందంటే విషపురుగులు పాములు ఇళ్లలోకి వచ్చే పరిస్థితి ఉంది పాము కాటుకు గురై మహిళ మరణించడం జరిగింది గుంతలు ఏర్పడి రోడ్డు కాలిబాటతో నడవలేని పరిస్థితి ఉంది చిన్న పిల్లలు ఆడుకోవడానికి బయట తిరిగే పరిస్థితి కూడా లేదు పిచ్చి మొక్కలు పెరిగి చెత్తచెదారంతో ఎక్కడి నీళ్లు అక్కడ ఆగి బురద మయంగా మారింది కావున కాలనీ సమస్యలు దృష్టిలో ఉంచుకొని వెంటనే సిసి రోడ్లు, డ్రైనేజీలు విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని ఎం పి ఓ కళ్యాణి గారికి ప్రజావాణిలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పుంజనూర్ ఆంజనేయులు, పాటి మీది వెంకటయ్య ,ట ప్ప రమేష్, లంగటి శేఖర్, పుంజనూర్ మహదేవ్, ఆంజనేయులు ,మారెప్ప రాజు, వాబయ్య , తదితరులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# దుబ్బాకలో మారిన రాజకీయ వాతావరణం

- ఒకే వాహనంలో ఎమ్మెల్యే, ఎంపీ
- నియోజకవర్గ అభివృద్ధి కోసం ఒకటైన నాయకులు
- ప్రశంసలు కురిపిస్తున్న ప్రజలు
- ఆశ్చర్యానికి గురైన రెండు పార్టీల కార్యకర్తలు

దుబ్బాక ప్రతినిధి,
ఆగస్టు 31, (వుదయం):



ఇప్పటి వరకు దుబ్బాక నియోజకవర్గంలో ఏ అభివృద్ధి కార్యక్రమం జరిగినా బీఆర్ఎస్ బీజేపీ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి ఉండేది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఒకే కార్యక్రమానికి వచ్చారంటే చాలు.. కార్యకర్తల నినాదాలు, ఉద్రిక్తత, భారీ పోలీసు బందోబస్తు సాధారణంగా కనిపించేవి. వాటన్నింటికీ భిన్నంగా సోమవారం జరిగిన పరిణామం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. అక్బర్పేట భూంపల్లి మండలం రామేశ్వరంపల్లి, భూంపల్లి గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు ఒకే వాహనంలో వచ్చి కలిసి వచ్చారు. ఒకరికొకరు ఆప్యాయంగా మాట్లాడుకోవడం, ఒకరికొకరు కొబ్బరికాయలు అందించుకోవడం, అభివృద్ధి పనులను సంయుక్తంగా ప్రారంభించడం, అదే వాహనంలో కలిసి ప్రయాణించడం చూసి కార్యకర్తలే ఆశ్చర్యపోయారు. ఎమ్మెల్యే, ఎంపీతో పాటు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కూడా ఒకే వేదికపై ఉన్నారు. ఎలాంటి పోలీసు బందోబస్తు లేకుండా, ఎలాంటి గొడవలు లేకుండా కార్యక్రమాలు ప్రశాంతంగా సజావుగా జరిగాయి. పార్టీలు వేరైనా, ఎజెండాలు వేరైనా అభివృద్ధి విషయంలో ఒకటిగా ఉండాలనే వారి నిర్ణయంపై నియోజకవర్గ ప్రజల నుండి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# బాబా కలలో చెప్పిన భక్తి మార్గం

- శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శివకుమార్ గౌడ్....

వుదయం న్యూస్
శివ్వంపేట ఆగస్ట్ 31....

మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని గూడూరు గ్రామంలో వెలసిన శ్రీ దత్తాత్రేయ మహాస్వామి కి శిరిడీ సాయి బాబా కు నేడు శ్రావణ మాసంలో సోమవారం పురస్కరించుకొని దత్తాత్రేయ మహాస్వామి కి శ్రీ గురుపీఠం ఆలయ ప్రధాన అర్చకులు శాస్త్రుల నటరాజ్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఫౌండర్ పెదగౌని జిన్నారం శివకుమార్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.అంతరం బాబా కు ప్రత్యేక పూజలు మధ్యన హారతి నిర్వహించి భక్తులతో బాబగురించి ఈలా వివరించారు.సమాధి నుంచే నా భక్తుల సందేహాలకు సమాధానం లభిస్తుంది" అని బాబా వాగ్దానం చేశారు. దానిని బాబా అప్పటికీ ఇప్పటికీ నిలబెట్టుకుంటున్నారు.బాబా తన భక్తుల చేత నిత్యం సద్గ్రంధాలను చదివించేవారు. అందులో భాగంగా కాకా సాహెబు దీక్షిత్ చేత ఏకనాథ భాగవతం, భావార్థ రామాయణం చదివించే వారు. బాబా సమాధి చెందాక కూడా దీక్షిత్ వీటిని పారాయణం చేసేవాడు.ఒకసారి దీక్షిత్ బొంబాయి చౌపాటీలో ఉన్న కాకా మహాజని ఇంట్లో బస చేశారు. దీక్షిత్ ఏకనాథ భాగవతం ఏకాదశ స్కంథంలోని రెండో అధ్యాయం చదువుతుంటే కాకా మహాజని, శ్యామా శ్రద్ధగా వినసాగారు. నవనాథులు జనక మహారాజుకు భాగవత ధర్మ సూత్రాల గురించి చెప్పడం ఈ అధ్యాయంలోని ముఖ్యాంశం. దీనితో ఆనాటి పారాయణం ముగిసింది."భక్తి అనే సాధన ద్వారా భగవంతుని పొందే మార్గాన్ని నవనాథులు అద్భుతంగా చెప్పారు. నవనాథులు వర్ణించిన రీతిలో భక్తిని పొందడం, మోక్షాన్ని పొందడం మనకు సాధ్యం కాదు" అని దీక్షిత్ శ్యామాతో చెప్పుకుని బాధపడ్డాడు." మనం అదృష్టం కొద్దీ శ్రీ సాయి అనే ఆభరణాన్ని పొందాము. బాబాపై స్థిర విశ్వాసం చూపి మోక్షాన్ని పొందడం సులభమే. నవనాథుల భక్తి గొప్పదే కావొచ్చు. బాబాను ప్రేమానురాగాలతో అర్చించే విషయంలో మన భక్తి మాత్రం తక్కువా? హరి, గురు నామ స్మరణలు మోక్షప్రదాలని బాబా చెప్పలేదా? అలాంటప్పుడు అనవసరంగా ఆందోళన చెందుతారెందుకు?" అని శ్యామా అన్నాడు. కానీ, దీక్షిత్ సమాధాన పడలేదు. నవనాథుల భక్తిని తాను ఎలా పొందాలనే విషయం ఆయనకు మనోవేదన కలిగించింది. బాబా ఇలాంటి ఆందోళనలను



తీర్చకుండా ఉంటారా?మర్నాడు మళ్లీ దీక్షిత్ ఏకనాథ భాగవతం పారాయణం మొదలుపెట్టాడు. ఇంతలో ఆనంద రావు పాడే అనే వ్యక్తి శ్యామాను వెతుక్కుంటూ అక్కడికి వచ్చాడు అని తెలిపారు. భక్తులు విని మంత్ర ముగ్ధులయ్యారు. ఈ కార్యక్రమంలో భక్తులు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితుని పరామర్శించిన నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్

వుదయం న్యూస్
శివ్వంపేట ఆగస్ట్ 31....

మెదక్ జిల్లా శివ్వంపేట గ్రామానికి చెందిన మంగోలి శంకర్ను నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి పరామర్శించారు.మంగలి శంకర్ కొడిపల్లి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. డ్యూటీ పని మీద శంకర్ మరియు హోంగార్డు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా నర్సాపూర్ మెదక్ హైవే పైన నర్సాపూర్ నుండి మెదక్ వెళ్తున్న కారు అతివేగంగా వచ్చి వీరు ప్రయాణిస్తున్న ద్విచక్ర



వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కానిస్టేబుల్ శంకర్కు తీవ్ర గాయాలయ్యాయి. ఇట్టి సమాచారాన్ని నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకొని నేడు మంగోలి శంకర్ ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది. అనంతరం @శివ్వంపేట గ్రామానికి చెందిన మియ్యడి నరసింహులు తెలంగాణ ప్రజా ప్రభుత్వం ద్వారా మంజూరైన ఇంద్రమ్మ ఇల్లు గృహప్రవేశానికి విచ్చేసి ఆయన చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం చేశారు . అనంతరం నర్సింలు దంపతులను అభినందించారు. నర్సింలు దంపతులు మా ఇంటి గృహప్రవేశానికి విచ్చేసిన మా అన్నయ్య అంటూ ఆవుల రాజిరెడ్డికి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవీన్ గుప్తా. సీనియర్ నాయకులు మాధవరెడ్డి. పిల్లుట్ల సర్పంచ్ మురళి గౌడ్. గణేష్. వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు .



# కేంద్ర మంత్రి పర్యటనలో ప్రత్యేక ప్రథమ చికిత్స కేంద్రాలు

- అలంపూర్, గద్వాల్ రైల్వే స్టేషన్లలో వైద్య సిబ్బంది, మందులు సిద్ధం
- అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్య సేవలకు ఏర్పాట్లు

గద్వాల, ఆగస్టు 31
(వుదయం కరస్పాండెంట్)

కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్రెడ్డి అలంపూర్ పర్యటనను పురస్కరించుకుని ప్రజలు, భక్తులు, పర్యటనకు హాజరైన వారికి అత్యవసర వైద్య సేవలు అందించేందుకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేశారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జె. సంధ్య కిరణ్మయి ఆదేశాల మేరకు అలంపూర్లోని శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయం సమీపంలో, అలంపూర్ రైల్వే స్టేషన్, గద్వాల్ రైల్వే స్టేషన్లలో ప్రత్యేక ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆయా కేంద్రాల్లో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచడంతో పాటు అవసరమైన మందులు, ప్రథమ చికిత్స సామగ్రి, అత్యవసర వైద్య పరికరాలను సిద్ధంగా ఉంచారు. పర్యటన సందర్భంగా ఎలాంటి అత్యవసర వైద్య పరిస్థితి తలెత్తినా వెంటనే స్పందించే విధంగా వైద్య సిబ్బందిని అప్రమత్తంగా ఉంచారు. ప్రజలు, భక్తులు, పర్యటనకు హాజరైన వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్య సహాయం అందించేలా అన్ని ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ ప్రత్యేక ప్రథమ చికిత్స కేంద్రాలను ప్రోగ్రాం అధికారి డాక్టర్ జి. రాజు, ఇన్చార్జి జిల్లా ఎక్స్టెన్షన్ మీడియా ఆఫీసర్ హిర్యానాయక్ సందర్శించి అక్కడి వైద్య ఏర్పాట్లను పరిశీలించారు. వైద్య సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు.

# నాయబ్ తహసీల్దార్ యాసీన్ ఖాన్ కి ఘనంగా వీడ్కోలు సత్కారం



కోహీర్ ఆగస్టు 31
(వుదయం ప్రతినిధి )

రెవెన్యూ శాఖలో 34 సంవత్సరాల పాటు విశిష్ట సేవలు అందించిన కోహీర్ నాయబ్ తహసీల్దార్ యాసీన్ ఖాన్ సోమవారం రోజున ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా కోహీర్ తహసీల్దార్ మరియు కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో భారత్ ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ అభినందన సభను అత్యంత వైభవంగా నిర్వహించారు.
మూడు దశాబ్దాలకు పైగా ప్రభుత్వ సర్వీసులో అనేక ప్రాంతాల్లో సేవలు అందించి, చివరిగా కోహీర్ తహసీల్దార్ కార్యాలయంలో నాయబ్ తహసీల్దార్గా విధులు పూర్తి చేసుకున్న ఆయనను తోటి సిబ్బంది ఊరేగింపుగా వేదిక వద్దకు తీసుకువచ్చారు. తన సుదీర్ఘ సర్వీస్ కాలంలో ఎదురైన అనుభవాలను, రెవెన్యూ శాఖలో తాను పనిచేసిన తీరును యాసీన్ ఖాన్ సభలో పంచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలోనూ, రైతులకు మరియు ప్రజలకు అందించిన సేవల్లో ఆయన చూపిన చొరవ అభినందనీయమని, సమస్యాత్మకమైన విషయాలను సైతం ఎంతో శాంతితో పరిష్కరించేవారని పలువురు అధికారులు కొనియాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మరియు మండల అభివృద్ధిలో ఆయన పాత్ర కీలకమైనదని ఈ సందర్భంగా హాజరైన ప్రజాప్రతినిధులు తెలిపారు.తోటి ఉద్యోగుల పట్ల ఎంతో ఆప్యాయంగా ఉంటూ, వారికి నిరంతరం మార్గదర్శనం చేస్తూ కార్యాలయంలో కుటుంబ వాతావరణాన్ని నింపేవారని సిబ్బంది గుర్తు చేసుకున్నారు. సభా ప్రాంగణంలో యాసీన్ ఖాన్ ని మరియు వారి ధర్మపత్నిని కోహీర్ మండలం విలేకరులు శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. సత్కార సభ అనంతరం హాజరైన అధికారులు, సిబ్బంది మరియు స్థానికులకు ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు.ఈ వీడ్కోలు సమావేశానికి మండలంలోని ప్రభుత్వ అధికారులు పలు గ్రామాల ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు రైతులు, స్థానిక నాయకులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. తోటి ఉద్యోగులు ఆయనతో దిగిన ఫోటోలు, జ్ఞాపకాలను పంచుకుంటూ సభను విజయవంతంగా సాగింది ఉద్యోగ బాధ్యతల నుండి విరమణ పొందిన యాసీన్ ఖాన్ శేష జీవితం ఆయురారోగ్యాలతో, సంతోషంగా మరియు ప్రశాంతంగా సాగాలని కార్యాలయ సిబ్బంది, మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

# జింకులబ్బెర తగ్గడం వల్ల దిగుబడి పై ప్రతికూల ప్రభావం పడుతుంది

- వ్యవసాయ శాఖ అధికారులు....


వుదయం న్యూస్
శివ్వంపేట ఆగస్ట్ 31:

మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో ఏటీఎం ఏ వారి సౌజన్యంతో రైతు క్షేత్ర పర్యటనలో భాగంగా నేడు బొడ్డు నర్సింలు పొలం సందర్శించి పంటకు యూరియా డిఏపి ఎంఓపి మరియు జింక్ ఎరువులను ఉపయోగిస్తున్నప్పటికీ వాటిలోని పోషకాలు పూర్తిగా మొక్కకు అందవు. నేలలో జరిగే రసాయనిక చర్యల వల్ల కొంత నత్రజని నష్టపోవడం. ఫాస్పరస్ బంధించబడటం. పొటాషియం మరియు జింక్ లభ్యత తగ్గడం జరుగుతుంది. దీనితో పంట ఎదుగుదల మరియు దిగుబడిపై ప్రతికూల ప్రభావం పడుతుంది. ఈ సమస్యకు సమర్థవంతమైన పర్యావరణహిత పరిష్కారమే NPKZn consortium బయోపెర్టిలైజర్. NPKZn consortium అనేది నత్రజని స్థిరీకరణ మీ ఫాస్పరస్ కరిగించడం పొటాషియం మరియు జింకును మొక్కకు అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయోజన కరమైన సూక్ష్మజీవులను సమ్మేళనం ఇది పోషకాల వినియోగ సామర్థ్యాన్ని పెంచి వేల అభివృద్ధీనీ మెరుగుపరిచి. మొక్కలు ఆరోగ్యంగా ఎదిగేలా చేస్తుంది. కె.వి.కె తుంకి రవి మాట్లాడుతూ ఫలితంగా రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తూ నేల సారవంతతను పెంపొందించి అధిక దిగుబడి మరియు మెరుగైన పంట నాణ్యతను సాధించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ సంధ్యారాణి పెరమేన్ డ్రాప్స్ పైన అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఓ లావణ్య. ఏ ఈ ఓ రవి. సౌజన్య. హరిత. రైతులు తదితరులు పాల్గొన్నారు.





# గ్రేటర్ హైదరాబాద్





## ఘనంగా శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయ శంకుస్థాపన

**నిజాంపేట్, ఆగష్టు 31,(వుదయం ప్రతినిధి ),**

నిజాంపేట్ సర్కిల్,

ఎన్టీఆర్ నగర్ లోని శ్రీ శ్రీ శ్రీ బాల త్రిపుర సుందరి దేవి సమేత విశ్వేశ్వర సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థాన శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని దేవత విగ్రహాలకు ప్రత్యేక పూజలు, భూమి పూజలు చేసారు. కమిటీ సభ్యులు కె ఎస్ ఆర్ ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఎన్టీఆర్ నగర్ నివాసులు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## హోమియోపతి వైద్య సేవల్లో డా. బస్వనందం కృషి అభినందనీయం

- **చిక్కడపల్లిలో ఈశ్వరప్ప హోమియోపతి ఆసుపత్రి ప్రారంభం**
- **వైద్య రంగానికి కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది: రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్**

**ముషీరాబాద్,ఆగస్టు31 (వుదయం)**



హోమియోపతి వైద్య రంగంలో గత నాలుగు దశాబ్దాలుగా విశేష సేవలందిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ దండెపు బస్వనందం కృషి అభినందనీయమని రాజ్యసభ సభ్యుడు డా. కె.లక్ష్మణ్ అన్నారు. హోమియోపతి వైద్యాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడంలో డా. బస్వనందం చేస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు.హైదరాబాద్ చిక్కడపల్లిలో నూతనంగా నిర్మించిన ఈశ్వరప్ప హోమియోపతి ఆసుపత్రిని ప్రభుత్వ హోమియోపతి వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. లింగరాజుతో కలిసి డా. కె.లక్ష్మణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వహణ, అందించే వైద్య సేవలను ఆయన పరిశీలించారు.

**వైద్య రంగానికి కేంద్రం అధిక ప్రాధాన్యం**

ఈ సందర్భంగా డా. కె.లక్ష్మణ్ మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వైద్య రంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. హైదరాబాద్ దేశంలోనే కాకుండా ఆసియా ఖండంలో ప్రముఖ వైద్య కేంద్రంగా అభివృద్ధి చెందిందని తెలిపారు. దేశ, విదేశాల నుంచి ప్రజలు మెరుగైన వైద్య సేవల కోసం హైదరాబాద్‌కు వస్తున్నారని పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో తెలంగాణలో ఎయిమ్స్ ఏర్పాటు కావడం రాష్ట్ర వైద్య రంగానికి మరింత బలాన్నిచ్చిందన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తున్నాయని చెప్పారు.డా. బస్వనందం నాలుగు దశాబ్దాలుగా సంపాదించిన అనుభవాన్ని ప్రజల ఆరోగ్యానికి ఉపయోగించాలని, నూతన ఆసుపత్రి ద్వారా మరింత మందికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని లక్ష్మణ్ ఆకాంక్షించారు.

**వ్యాధి మూలకారణాన్ని గుర్తించి చికిత్సే లక్ష్యం**

ఈశ్వరప్ప హోమియోపతి ఆసుపత్రి చైర్మన్ డా. దండెపు బస్వనందం మాట్లాడుతూ.. వ్యాధి లక్షణాలను మాత్రమే కాకుండా, దాని మూలకారణాలను గుర్తించి సమగ్రంగా చికిత్స అందించడమే తమ వైద్య విధాన లక్ష్యమన్నారు.హోమియోపతి వైద్యంపై కొంతమంది అనవసరమైన అపోహలు సృష్టిస్తున్నప్పటికీ, ప్రజల్లో ఈ వైద్య విధానంపై నమ్మకం రోజురోజుకూ పెరుగుతోందన్నారు. నాలుగు దశాబ్దాలుగా తనపై ప్రజలు ఉంచిన విశ్వాసమే తనకు అతిపెద్ద బలమని పేర్కొన్నారు.

ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఈశ్వరప్ప హోమియోపతి ఆసుపత్రి ద్వారా మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని డా. బస్వనందం తెలిపారు.ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా నూతన ఆసుపత్రి అందుబాటులోకి రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రజా గళమై కదం తొక్కుదాం కాంగ్రెస్ పై తిరగ బడదాం




- **బిఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్**

**కుత్బుల్లాపూర్, ఆగష్టు 31,(వుదయం ప్రతినిధి ),**

కుతుబుల్లాపూర్ నియోజకవర్గం బి అర్ ఎస్ పార్టీ కార్యాలయంలో విస్తృత స్థాయి సమావేశం ఎమ్మెల్యే వివేకానంద అధ్యక్షతన మేడ్చల్ జిల్లా పార్టీ అధ్యక్షులు శంబిపూర్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి 1,000 రోజులవుతున్నా ప్రజలను నట్టేట ముంచిన కాంగ్రెస్ 420 మోసాలపై బీఆర్ఎస్ సమరశంఖం పూరిస్తోందని, అబద్ధాలు, వంచనలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజా క్షేత్రంలో నిలదీసేందుకు సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు తెలంగాణ వ్యాప్తంగా పోరుబాట నిర్వహిస్తామని, ప్రజా గళమై కదం తొక్కుదాం.. కాంగ్రెస్ మోసపూరిత పాలనపై తిరగబడదాం అని నిజాంపేట్ సర్కిల్ బిఅర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ సర్కిల్ మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనారు.

## ప్రజావాణికి ఆరు దరఖాస్తులు

- **ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్**

**శంకర్‌పల్లి, ఆగష్టు 31 (వుదయం)**

శంకర్‌పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి మొత్తం ఆరు దరఖాస్తులు అందాయని ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్ తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారం కోసం దరఖాస్తులను సమర్పించారని ఆయన పేర్కొన్నారు. ప్రజావాణిలో అందిన ఆరు దరఖాస్తుల్లో ఐదు దరఖాస్తులు రెవెన్యూ శాఖకు సంబంధించినవిగా ఉండగా, మరో ఒక దరఖాస్తు ఇరిగేషన్ శాఖకు సంబంధించినదిగా ఉందని ఎంపీడీవో వివరించారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారులకు తెలియజేసేందుకు ప్రజావాణి కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతోందని, దరఖాస్తులపై సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖలకు పంపించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టేలా అధికారులు సమన్వయంతో పనిచేస్తారని చెప్పారు.ప్రజావాణి కార్యక్రమానికి మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన మొత్తం 21 మంది అధికారులు హాజరయ్యారని ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్ తెలిపారు.



ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు అధికారులను నేరుగా కలుసుకునే అవకాశం కల్పించడమే ప్రజావాణి కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన పూర్తి వివరాలతో దరఖాస్తులను సమర్పించాలని, తద్వారా సంబంధిత శాఖల ద్వారా త్వరితగతిన పరిశీలన జరిపి పరిష్కారానికి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని సూచించారు.

రెవెన్యూ, ఇరిగేషన్ తదితర శాఖలకు సంబంధించిన సమస్యలను అధికారులు నమోదు చేసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన ప్రక్రియను ప్రారంభిస్తారని తెలిపారు. ప్రజావాణికి వచ్చిన ప్రతి దరఖాస్తును అధికారులు బాధ్యతగా పరిశీలించి

, ప్రజలకు సాధ్యమైనంత మేరకు సమస్యల పరిష్కారం అందించేందుకు కృషి చేయాలని ఎంపీడీవో సూచించారు. ప్రజలు ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## చేవెళ్లలో "మన నేచురల్ డైరీ" ప్రారంభం





- **నూతన డైరీ షాప్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి**

**చేవెళ్ల,ఆగస్టు 31 (వుదయం)**

చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని సోమవారం విలేజ్ రోడ్డులో, పోస్టాఫీస్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన "మన నేచురల్ డైరీ"షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి, 15వ వార్డు కౌన్సిలర్, మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డితో పాటు పలువురు కౌన్సిలర్లు కలిసి "మన నేచురల్ డైరీ" షాప్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... నూతనంగా వ్యాపారం ప్రారంభించిన నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలకు నాణ్యమైన పాల ఉత్పత్తులు అందిస్తూ వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు,నాయకులు, డైరీ నిర్వాహకులు, సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సేవలు సమాజానికి చిరస్మరణీయం

- **మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి**
- **పాపిరెడ్డిగూడ హైస్కూల్ హెచ్ఎం కోప్పునూరి శ్రీశైలం పదవీ విరమణ సందర్భంగా ఘన సన్మానం**

**హైదరాబాద్ ,ఆగస్టు 31 (వుదయం)**

పాపిరెడ్డిగూడ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కోప్పునూరి శ్రీశైలం పదవీ విరమణ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి హాజరై పదవీ విరమణ చేస్తున్న హెచ్ఎం శ్రీశైలంను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు.

ఒక ఉపాధ్యాయుడిగా, ప్రధానోపాధ్యాయుడిగా శ్రీశైలం అందించిన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల ఉన్నతికి ఆయన చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని అన్నారు.పదవీ విరమణ అనేది సేవలకు ముగింపు కాదని, జీవితంలో మరో కొత్త అధ్యాయానికి ప్రారంభమని పేర్కొంటూ, శ్రీశైలం గారు భవిష్యత్తులో మరింత సంతోషంగా, ఆయురారోగ్యాలతో జీవించాలని తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శశిరేఖ యాదయ్య, మహిళా అధ్యక్షురాలు రాణి, వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొని పదవీ విరమణ పొందుతున్న ప్రధానోపాధ్యాయులు కోప్పునూరి శ్రీశైలంకు శుభాకాంక్షలు తెలిపారు.



## శంకర్‌పల్లిలో జిల్లా క్రికెట్ సెలక్షన్స్‌కు 34 మంది విద్యార్థులు ఎంపిక



- **ఎస్‌జీఎఫ్ఐ ఆధ్వర్యంలో అండర్-17, అండర్-14 జోన్ లెవెల్ క్రికెట్ సెలక్షన్స్**

**శంకర్‌పల్లి ఆగస్టు 31 (వుదయం)**

ఎస్‌జీఎఫ్ఐ ఆధ్వర్యంలో అండర్17, అండర్14 విద్యార్థుల జోన్ లెవెల్ క్రికెట్ సెలక్షన్ కార్యక్రమాన్ని శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని సింగపూర్ వార్డులో గల బీపీఆర్ క్రికెట్ గ్రౌండ్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సెలక్షన్స్‌కు వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొనగా, ప్రతిభ కనబరిచిన 34 మంది విద్యార్థులను జిల్లా స్థాయి క్రికెట్ సెలక్షన్స్‌కు ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులను తదుపరి జిల్లా స్థాయి పోటీలకు పంపించనున్నట్లు జోనల్ సెక్రెటరీ అరుంధతి తెలిపారు. విద్యార్థులు క్రీడల్లో రాణించేందుకు ఇటువంటి సెలక్షన్స్ ఎంతో ఉపయోగపడతాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ఎంఈఓ రవీందర్‌రావు, క్రికెట్ గ్రౌండ్ దాత పాపిరెడ్డి, అన్నదాత రాజేష్‌లకు జోనల్ సెక్రెటరీ అరుంధతి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల పీడీలు, పీఈటీలు, ఉపాధ్యాయులు, బీడీలు బసవరాజు, మల్లేష్, ప్రవీణ్, ప్రభాకర్, మహారాజుపేట హెచ్ఎం చిన్న కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్'ను విజయవంతం చేయండి

- **2003 డీఎస్సీ అధ్యక్షుడు శేఖర్**
- **సెప్టెంబర్ 1న ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాకు ఉపాధ్యాయులు తరలిరావాలని పిలుపు.**

**గజ్వేల్: ఆగస్టు 31 (వుదయం ప్రతినిధి)**

సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ పునరుద్ధరణ మరియు పీఆర్సీ అమలు డిమాండ్లతో సెప్టెంబర్ 1న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని 2003 డీఎస్సీ గజ్వేల్ డివిజన్ అధ్యక్షుడు కుకునూరి శేఖర్ పిలుపునిచ్చారు. సోమవారం గజ్వేల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒకే నోటిఫికేషన్ ద్వారా నియామకమైన ఉద్యోగులకు ఏపీలో



పాత పెన్షన్ అమలు చేస్తూ, తెలంగాణలో సీపీఎస్ అమలు చేయడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వ మెమో, హైకోర్టు తీర్పుల ప్రకారం 01.09.2004 కంటే ముందు నోటిఫికేషన్ వచ్చిన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. పీఆర్‌టీయూ టీఎస్ ఆధ్వర్యంలో జరిగే ఈ మహాధర్నాకు గజ్వేల్ డివిజన్, సిద్దిపేట జిల్లా ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు.

## రక్షా బంధన్ ను "శిక్షా బంధన్" గా మార్చిన మెదక్ డిపో మేనేజర్

- **చిట్టాపూర్ లో ప్రయాణికుల ధర్నా**

**అక్బర్ పేట-భూంపల్లి ప్రతినిధి, ఆగస్టు 31 ,**

వుదయం: రాఖీ పండుగ ముగిసి నాలుగు రోజులు గడిచినా మెదక్ డిపో డీఎం సోమవారం రాఖీ పండగ స్పెషల్ పేరుతో బస్ చార్జీలను రెండింతలు పెంచడంతో ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.దీంతో చిట్టాపూర్ వద్ద ప్రయాణికులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేసి బస్సులను నిలిపివేశారు.విషయం తెలుసుకున్న భూంపల్లి ఎస్ఐ ఘటనా స్థలానికి చేరుకుని మెదక్ డీఎంతో మాట్లాడారు. "ఇదే రూట్ లో నడుస్తున్న సిద్దిపేట, దుబ్బాక డిపోలు చార్జీలు పెంచనప్పుడు మీరు మాత్రమే ఎలా పెంచుతారు?" అని ప్రశ్నించారు.ప్రయాణికులు కూడా "రాఖీ పండుగ అయిపోయి నాలుగు రోజులైంది, ఇప్పుడు స్పెషల్ చార్జీలు ఏంటి? సిద్దిపేట, దుబ్బాక బస్సులు ఇదే రూట్ లో తిరుగుతున్నా వాళ్లు పెంచలేదు కదా?" అంటూ డీఎం, ఆర్టీసీ సిబ్బందిని నిలదీశారు.పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో చివరకు డీఎం తన తప్పును ఒప్పుకుని ప్రయాణికులకు క్షమాపణ చెప్పారు.



రిటర్న్ ట్రిప్పుల నుండి స్పెషల్ చార్జీలు ఉండవని, సాధారణ చార్జీలే వసూలు చేస్తామని హామీ ఇవ్వడంతో ప్రయాణికులు శాంతించి ధర్నాను విరమించారు. అనంతరం బస్సులు యథావిధిగా ప్రారంభమయ్యాయి.

పండుగ పేరుతో ఇష్టానుసారంగా చార్జీలు పెంచడంపై ప్రయాణికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## అధికారులతో గణేష్ ఉత్సవాల కో ఆర్డినేషన్ సమావేశం

- **భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో విస్తృత చర్చలు**

**కుత్బుల్లాపూర్, ఆగష్టు 31,(వుదయం ప్రతినిధి ),**



రాబోయే వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా, ప్రశాంతంగా నిర్వహించడంతో పాటు వినాయక నిమజ్జనాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కమిటీ, జోనల్ కమిషనర్ ఆధ్వర్యంలో అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.

సుచిత్ర ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహించిన ఈ సమావేశంలో కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకీష్ కుమార్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కోటి రెడ్డి, వివిధ శాఖల డిప్యూటీ కమిషనర్లు, ఏసీపీలు, స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, ఇరిగేషన్, రెవెన్యూ, విద్యుత్, వాటర్ వర్క్స్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాబోయే వినాయక చవితి ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లు, వినాయక మండపాల ఏర్పాటు, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, విద్యుత్ సరఫరా, తాగునీరు, రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీ పనుల పూర్తి, నిమజ్జన ప్రాంతాల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై పూర్తి స్థాయిలో చర్చించారు. జోనల్ కమిషనర్ పింకీష్ కుమార్, డీసీపీ కోటిరెడ్డి వినాయక చవితి ఉత్సవాల నిర్వహణకు అధికారులు తీసుకుంటున్న చర్యలు, చేపట్టాల్సిన ఏర్పాట్లను వివరించారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ ఆకుల సతీష్, కోకన్వీనర్లు జయశంకర్, బలరాం గత సంవత్సరం ఉత్సవాల సందర్భంగా ఎదురైన లోటుపాట్లు, సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా ఈసారి వర్షపాతం తక్కువగా ఉన్న నేపథ్యంలో నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని కోరారు. విద్యుత్, పోలీస్ శాఖల అనుమతులు సకాలంలో మంజూరు చేయడం, రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చడం, పెండింగ్ డ్రైనేజీ పనులను పూర్తి చేయడం, నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించడం వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ నెల 7వ తేదీలోపు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వినాయక మండపాల ఏర్పాటు నుంచి నిమజ్జనం పూర్తయ్యే వరకు అధికారులు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి పరస్పర సమన్వయంతో పనిచేసి ఉత్సవాలను దిగ్విజయంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ అసెంబ్లీ పరిధిలో గణేష్ మండపాల ఏర్పాటు లేదా భక్తులకు కల్పించాల్సిన మౌలిక వసతుల విషయంలో ఎటువంటి సమస్యలు, ఇబ్బందులు ఉన్నా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి దృష్టికి తీసుకురావాలని అధికారులు, భక్తులు, మండపాల నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ వినాయక చవితి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించేందుకు సమితి తనవంతు పూర్తి పాత్ర పోషిస్తుంది అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి తరఫున బౌరంపేట్ డివిజన్ కన్వీనర్లు కృష్ణారెడ్డి, కొంపల్లి సతీష్ సాగర్, సుభాష్‌నగర్ నుంచి విగ్నేష్, కుత్బుల్లాపూర్ నుంచి శరత్ గౌడ్, జీడిమెట్ల నుంచి శంకర్, జగద్గిరిగుట్ట నుంచి మాధవులు, కోకన్వీనర్లు అశోక్ నాయక్, కౌశిక్ నాయుడు, మాధవరావు, ఎల్లస్వామి, రాజు, నవీన్, శ్రీనివాస్ యాదవ్, కీర్తి శ్రీనివాస్, లానా, లీగల్ సెల్ ఇన్‌చార్జ్ శివానంద్, మహిళా ఇన్‌చార్జ్ సువాసిని శక్తి, అంకం సతీష్, కూకట్‌పల్లి-కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కోఆర్డినేటర్ జీవన్ తదితరులు పాల్గొన్నారు.


**IN THE COURT OF THE HON'BLE X JR. CIVIL JUDGE, CCC - HYD AT: HYDERABAD**
**O S No.2586 of 2026**

**Between :**
Smt Pooja Agarwal ...Plaintiffs
**AND**
The Tahsildar, Musheerabad Mandal,
All Concerned. ...Defendants
To,
All Concerned,
Sub: Publication matter for O S No: 2586 of 2026, req-reg;

Please take Notice that the above named Plaintiff has filed the above said suit for declaration of legal heir status that Plaintiff is only daughter of Sri Jagdish Prasad Agarwal, died on 02.02.2017, Smt Chandrakala Bai, died on 06.01.2023 at Domalguda, Hyderabad. In this regard, the Hon'ble Court posted said matter on 09.09.2026 at 10.30 A M, calling objections/claims from general public. If any person or persons having any sort of objections/claims, they may appear before Hon'ble Court either in person or through an Advocate otherwise the matter will be decided as per Law.

**//BY ORDER OF COURT//**

**Sd/-**
**M/s VENU CHEGGAM**
**Advocate Off @ 2-2-1167/8, Tilak Nagar, New Nallakunta, Hyd-44.**
**Ph: 9392498819.**



**IN THE COURT OF THE HONBLE IX JUNIOR CIVIL JUDGE, AT: CITY CIVIL COURTS, HYDERABAD**
**OS NO: 2608 OF 2026**

**Between :**
Mavileti Sagameswara Murty & Others ...Plaintiff
**AND**
1. The Tahsildar, Asifnagar Mandal
2. All Concerned. ...Defendant

**ALL CONCERNED** ...Defendant No. 2

Please take notice that the above named plaintiffs filed a suit for Declaration to declare the plaintiff as a class II legal heir of deceased Mavileti Vasudeva Murty and same is stand posted to 24-09-2026, if anybody having any objection in the above suit, appear at 10:30 A.M before the Hon'ble IX Junior Civil Judge, City Civil Courts, at Hyderabad in person or by an Advocate, failing which the Hon'ble court will proceed with the matter as per the law.

//By Order of the Hon'ble Court //

**Sd/-**
**G. SRI HARI KUMAR, B.A. LLB.**
**Advocate**
**Off: 16-2-705/1/2/3/A/1 to 3, Malkpet, Anand Nagar, Hyderabad-**
**Cell. 9885316384**



**IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD**
**O.S. No. 2474 of 2026**

**Between :**
S. Vani Yadav & others ......Plaintiffs
**AND**
The Tahsildar & another ....Defendants

Please take notice that the above case is filed of declaration of legal heirs of Late Sanganavaina Nagesh Yadav and is posted for appearance of the proposed defendants. If in case, you fail to appear before the above said Hon'ble Court at 10.30 a.m. on 15-09-2026 either in person or through Advocate the matter will be heard and determined in your absence.

(BY ORDER OF THE HON'BLE COURT)
Place: Hyderabad
Date: 01-09-2026

**Sd/-**
**P. JYOTSANA**
**P. SHARAD KUMAR**
**Advocates**
**# 2-3-703/1/2, Sai Deep Apartment, beside HP Petrol Bunk, Amberpet, Hyderabad.**
**Cell: 8790872077**




"వారిని నియమించకపోవటం విచారకరం

న్యాయశాస్త్రంలో విద్వత్తు కలిగిన నిపుణులను సుప్రీంకోర్టు జడ్జీలుగా నియమించడం అత్యున్నత న్యాయస్థానాన్ని వైవిధ్య భరితం చేస్తుంది. రాజ్యాంగంలోని 124 (3)(సీ) అధికరణం ప్రకారం ఇటువంటి నియామకాలకు వీలుంది. అయినా... గత 76 ఏళ్లలో హైకోర్టు న్యాయమూర్తులు లేదా ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాదులు తప్ప మరెవరూ సుప్రీంకోర్టు జడ్జీలుగా నియమితులు కాకపోవడం విచారకరం. న్యాయవిద్య నిపుణుల్లో వాస్తవ పరిస్థితుల్ని ఎదుర్కొన్న అనుభవం ఉండదన్న వాదన అర్థరహితం"

**- జస్టిస్ ఉజ్జల్ భూయాన్, సుప్రీంకోర్టు న్యాయమూర్తి**

## వే'మన' పద్యం

**గంగిగోవుపాలు గరిటెడైనను చాలు**
**కడివెడైన నేమి ఖరము పాలు**
**భక్తిగలుగు కూడు పట్టెడైనను చాలు**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**



# సంపాదకీయం

## దేశానికి విద్వేషం పనికిరాదు

అందరూ ఆచరణలో నిమగ్న మయ్యే ఉంటారు. కానీ ఆలోచనలూ మాటలే వారిననుసరించవు'' అని అంటా రొక కవి. ఇది తిరగేసి వ్యంగ్యంగా చెప్పిన మాట. అంటే, చెప్పేదానికి చేసేదానికి పొంతన ఉండదని అర్థం. మాటలకు చేతలకు చాలా వ్యత్యాసం ఉంటుందనేది ఎప్పటినుంచో మనకు తెలిసిన విషయమే. అందుకే అంటారు, 'మాటలు కోటలు దాటుతాయి, కాని చేతలు గడపలు దాటవు అని.' 'వట్టి మాటలు కట్టి పెట్టోయ్, గట్టి మేల్ తలపెట్టవోయ్' అన్న గురజాడ గీతం ఇలాంటి వారిని చూసే రాసుంటారు. అయితే చెప్పే మాటల ప్రకారం చేయకపోతే పోనీ, చెప్పినదానికి విరుద్ధంగా, పూర్తి వ్యతిరేకంగా చేస్తున్న వారి గురించి జాగ్రత్తగా ఆలోచించాల్సిన అవసరం ఉంది. అదేమంటే, 'సార్వత్రిక ఏకతా ఉత్సవాల' పేరుతో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నిర్వహిస్తున్న సభలు నేడు అమెరికా దేశపు న్యూయార్క్ సిటీలోనూ ఏర్పాటు చేస్తున్నారు. న్యూయార్క్‌లోని మాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లో ఆగస్టు 29 న జరిగే ఈ సభలో ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రసంగించారు.

సార్వత్రిక ఏకతా ఉత్సవమని దానికి పేరుపెట్టటం మరీ విడ్డూరంగా ఉంది. అయితే వారి ఏకత కేవలం మతపరమైన ఏకతకు సంబంధించింది కావచ్చు. వీళ్లు అసలు మనుషుల ఐక్యతను ఎప్పుడూ కోరుకోరు. వీరి సిద్ధాంతంలోనే విభజన, విద్వేషం ఉంటుంది. ఐక్యత, ఏకత అనే మాటలకే పూర్తి విరుద్ధమైన ఆచరణ వాళ్లది. అట్లాంటి వాళ్లు సార్వత్రిక ఏకత కోసం ఉత్సవం చేస్తున్నారు. సరే వారి అర్థంలో విద్వేషాలను, విభజనను వెళ్లగక్కటానికి కావలసిన ఏకత కోసం ఈ పాట్లన్నీ పడుతున్నారు. కాబట్టే ఏ మాటల వెనుక ఏ అర్థాలు దాగున్నాయో తెలుసుకోనంతవరకు మోసపోతూనే ఉంటాం. ఇప్పుడు ముసుగేసుకున్న ఆ సంఘ్ ఏర్పడి వందేండ్లు నిండిన సందర్భంగా ప్రపంచంలోనూ తమ గళాన్ని, గరళాన్ని చిందించే క్రమంలో ఏర్పాటు చేసుకున్నదే న్యూయార్క్‌లో భగవత్ ప్రసంగ సభ. భారతదేశం నుంచి వీళ్లు పోయి అక్కడ చెప్పేదేమిటి? ఈ దేశపు సాంస్కృతిక జీవన విధానాన్ని ఏమైనా ప్రతిబింబిస్తారా? ప్రపంచంలోని ప్రజలకు వీళ్లు వినిపించే సందేశం ఏమిటి? న్యూయార్క్‌లో ఉన్న ప్రజలకు, ప్రజాస్వామిక వాదులకు వీళ్ల విషయాలన్నీ తెలుసు. అందుకే 'మోహన్ భగవత్ ఇక్కడ సభ పెట్టటాన్ని మేం వ్యతిరేకిస్తున్నాం' అని ప్రదర్శన తీశారు. వాళ్లింకా ఏమన్నారంటే, మహాత్మా గాంధీని చంపిన వారసులు వీళ్లు, వీళ్ల సభను జరగనివ్వమని నినదించారు. అంతే కాదు, వేలాది మందిని చంపిన యుద్ధ పిపాసి, ఫాసిస్టు హిట్లర్ వీరికి ఆదర్శం. అటువంటి సంఘ్ శక్తులకు అవకాశం ఇవ్వవద్దని ధర్నా నిర్వహించారు. హిందూ మతతత్వ శక్తులకు ఇక్కడ చోటులేదని పెద్దఎత్తున మాడిసన్ వీధులలో ప్రదర్శనలు తీశారు. వాళ్లంతా హిందూ సమూహాలే కావడం విశేషం. ఇక న్యూయార్క్ మేయర్ జొహ్రాన్ మమ్దాని కూడా తాను ఈ కార్యక్రమానికి మద్దతివ్వటం లేదని ప్రకటించారు. అయితే అదొక ప్రైవేటు కార్యక్రమం కావడం వల్ల దాన్ని రద్దుచేసే అధికార పరిధి నగర ప్రభుత్వానికి ఉందా అన్నది వేరే ప్రశ్న అని ఆయన పేర్కొన్నారు. కానీ ఆరెస్సెస్ గురించిన తన అభిప్రాయాలను బహిరంగంగానే వ్యక్తం చేశారు. మమ్దాని గుజరాత్ రాష్ట్ర వారసత్వం కలిగినవారు. భారతదేశానికి సంబంధించిన అవగాహన ఉన్నవాడు. ఆయన ఏమన్నారంటే, 'తన కుటుంబం తనకు నేర్పిన భారతదేశం, తాను పెరిగిన భారతదేశం ''బహుళత్వ సమాజం, లౌకిక గణతంత్రం'' అని, భారతదేశానికి చెందిన ప్రతి వ్యక్తికీ ఆ దేశంలో తనదైన స్థానం, హక్కు, గౌరవం ఉందనే భావనతో తాను పెరిగానని చెప్పారు. ఒక దేశం ఎవరిది? అనే ప్రశ్నకు సమాధానం ఒకే మతం, ఒకే వర్ణం, ఒకే గుర్తింపుగా మారకూడదని, ఏ దేశాన్నయినా ఇతరులను వెలివేసే, పక్కనపెట్టే దృక్పథంతో చూడటం తనకు ఆందోళన కలిగించే విషయమని, అందుకే ఆరెస్సెస్ కార్యక్రమానికి మద్దతు ఇవ్వడం లేదని స్పష్టం చేశారు.

మమ్దాని వ్యాఖ్యలు మొత్తం సంఘ్ భావజాలంపై చేసినవి. అనేక మతాలు, భాషలు, సంస్కృతులు కలిగిన భారతదేశాన్ని గుర్తుచేసి, దేశపు బలాన్ని స్పష్టం చేశారు. మమ్దాని చేసిన వ్యాఖ్యలు ఆరెస్సెస్ అసలు స్వరూపాన్ని బయటపెట్టింది. అంతేకాక సంఘ్ ఆలోచనలతో నడుస్తున్న దేశంలో ప్రభుత్వ విధానాల అసహ్యతనూ ఎత్తిచూపింది. మేయర్ జొహ్రాన్ అనుభవంలోని భారతదేశాన్ని, దాని స్వరూపాన్ని, స్వభావాన్ని మార్చే ప్రయత్నం ఇప్పుడు జరుగుతున్నది. దేశ వారసత్వ సంపద అయిన లౌకికత్వాన్ని తొలగించి, దేశం కేవలం హిందూత్వ రాష్ట్రంగా మలచే ప్రయత్నం చేస్తున్నారు. బహుళ సంస్కృతులను, భిన్నత్వాలను ఏకత పేరుతో నిరాకరించడం, ప్రపంచం ముందు భారత దేశాన్ని ఒక మతతత్వ దేశంగా చూపెట్టడానికి, దిగజార్చడానికి ఆరెస్సెస్ కృషి చేస్తున్నది.

ప్రపంచ దేశాలకీ ఈ చర్యల పట్ల తీవ్ర వ్యతిరేకత ఎదురవుతున్నది. ఏకత పేరుతో అప్రజాస్వామిక, నిరంకుశ, ద్వేష ప్రచారం వమ్ముకాక తప్పదు.

### రచనలు పంపండి

ఉదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# దీనస్థితిలో బీడీ కార్మికులు

బీడీ కార్మికుల బతుకులు రోజురోజుకూ మసిబారుతున్నాయి. ఒకవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు బీడీ పరిశ్రమను సంక్షోభంలోకి నెడుతుండగా, మరోవైపు యాజమాన్యాల శ్రమ దోపిడీతో కార్మిక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకుంటున్నాయి. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోకపోవడం, జీవనభృతి పెంపు నిలిచిపోవడం, రిటైర్మెంట్ పెన్షన్ సరిపడా లేకపోవడం, గతంలో అందిన సంక్షేమ సౌకర్యాలు దూరమవడం వంటి సమస్యలతో లక్షలాది మంది బీడీ కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తెలంగాణలో బీడీ పరిశ్రమపై ఆధారపడి సుమారు లక్షల మంది కార్మికులు పనిచేస్తున్నారు.. బీడీ కట్టలపై డేంజర్ గుర్తులు తప్పనిసరిగా ముద్రించాలని, కంపెనీ పేరు స్పష్టంగా కనిపించకుండా డేంజర్ గుర్తులే ప్రధానంగా ఉండాలని నిబంధనలు విధించడంతో మార్కెట్‌పై ప్రభావం పడుతోంది. ప్రతి ఏడాది డేంజర్ గుర్తులు మారుతుండటంతో కంపెనీ పేరు, శాశ్వత ట్రేడ్‌మార్క్ కనిపించకుండా పోతున్నాయి. కానీ ఎందుకు తీసుకోవడం లేదు? అలాగే బీడీ పరిశ్రమ ముడిసరుకులు, ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం 28 శాతం జీఎస్టీ వసూలు చేస్తున్నది. బీడీ కార్మికులు పోరాడి సాధించుకున్న జీవో నంబర్ 41ను గత ప్రభుత్వం అమలు చేయ లేదు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కనీస వేతనాల జీవోలను అమలు చేయకుండా బీడీ పరిశ్రమను షెడ్యూల్ పరిశ్రమ నుంచి తొలగిం చింది. బీడీ, చుట్ట కార్మికుల చట్టం 1966తో పాటు 29 రకాల కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. వీటి వల్ల కార్మికులు అనేక హక్కులు కోల్పోతున్న పరిస్థితి ఉంది. బీడీ కార్మికులు యాభైఏండ్ల వరకు అనారోగ్య సమస్యలను లెక్కచేయకుండా పనిచేస్తున్నప్పటికీ రిటైర్మెంట్ అనంతరం సరిపడా పెన్షన్ అందడం లేదు. ప్రైవేటు విద్య, వైద్య ఖర్చులు, నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో కుటుంబాల జీవన ప్రమాణాలు పడిపోతున్నాయి. ఈ నేపథ్యంలో



రిటైర్మెంట్ పెన్షన్‌ను కనీసం నెలకు రూ.10 వేలకు పెంచాలని అనేక ఏండ్లుగా పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. బీడీ కార్మికుల సంక్షేమానికి 1976లో సంక్షేమ సెస్ చట్టం, సంక్షేమ నిధి చట్టం అమల్లోకి వచ్చాయి. బీడీలపై సెస్ వసూలు చేసి ఆ మొత్తాన్ని సంక్షేమ నిధికి అందించడం ద్వారా వైద్యం, గృహవసతి, పిల్లల విద్య, తాగునీరు, పారిశుధ్యం, కుటుంబ సంక్షేమం వంటి కార్యక్రమాలు చేపట్టేవారు. 1998 సవరణతో ప్రతి వెయ్యి బీడీలకు 50 పైసల నుంచి రూ.5 వరకు సెస్ పెంచారు .బీడీ కార్మికుల పిల్లలకు మొదటి తరగతి నుంచి కళాశాల, యూనివర్సిటీ వరకు సంవత్సరానికి రూ.వేయి నుంచి రూ.25వేల వరకు విద్యా సహాయం అందించాల్సి ఉండేది. అందువల్ల పరిశ్రమపై విధించే ప్రత్యేక సంక్షేమ సెస్‌లో కార్మికుల సంక్షేమానికి స్పష్టమైన వాటా ఉండాలి. మరోవైపు బీడీ పరిశ్రమ యాయజమానులు కూడా కార్మికులను శ్రమదోపిడీకి గురిచేస్తున్నారు. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా కూలి, వేతనాలు పెంచడం లేదు. పైగా తునికాకు, పొగాకులో నెలకు వెయ్యి నుంచి రెండు వేల వరకు బీడీల్లో కోతలు విధిస్తున్నారు. కొన్ని పరిశ్రమల్లో పూర్తి కూలి చెల్లించకపోవడంతో పాటు చెల్లించిన కూలీ నుంచి తిరిగి డబ్బులు వసూలు చేస్తున్నారు. దీంతో బీడీ కార్మికులు ఆర్థికంగా చితికిపోతున్నారు. ఉచితంగా లేదా తక్కువ ఖర్చుతో సమగ్ర వైద్య సేవలందించాలి. పిల్లలకు విద్యా స్కాలర్‌షిప్‌లు, కుటుంబాలకు గృహ నిర్మాణ సహాయం, వృద్ధాప్యం, అనారోగ్యం, వైకల్యం వంటి పరిస్థితుల్లో సామాజిక భద్రతా పెన్షన్‌ను మెరుగుపరచాలి. బీడీ కార్మికుల బతుకులు ప్రభుత్వాల దయపై ఆధారపడకుండా చట్టబద్ధమైన హక్కులుగా సంక్షేమం అమలు కావాలి. జీవనభృతి పెంపు, కనీస వేతనాలు, రిటైర్మెంట్ పెన్షన్, వైద్యం, విద్య, గృహవసతి వంటి హక్కులను తక్షణమే అమలు చేయాలి. బీడీ పరిశ్రమపై పన్నులు, ఆంక్షలు విధించే ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమ బాధ్యతను కూడా విస్మరించకూడదు. ముఖ్యంగా ఇంటి వద్ద బీడీలు చుట్టే మహిళా కార్మికులతో సహా ప్రతి కార్మికుడికి చట్టబద్ధమైన హక్కులు కల్పించాలి. బీడీ కార్మికుల శ్రమతో పరిశ్రమలు నడుస్తున్నప్పుడు.. వారి బతుకులు మాత్రం సంక్షోభంలో ఉండటం అన్యాయం. ఈ అన్యాయానికి ముగింపు పలికేందుకు యాజమాన్యాల శ్రమదోపిడీకి, ప్రభుత్వాల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా అన్ని కేటగిరీల బీడీ కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలి. ఐక్య పోరాటమే హక్కుల సాధనకు మార్గం.. సంఘటిత శక్తే బీడీ కార్మికుల భవిష్యత్తుకు భరోసా.

# ఉత్తరమా..నీవెక్కడ...?

పోస్ట్ కార్డు, ఇన్‌ల్యాండ్ కవర్, పోస్టల్ స్టాంపులను మరిచి పోయాం. పోస్టు డబ్బాలో ఉత్తరాలు వేయడం ఒక నాటి అనుభవం అయిపోయింది. వందల ఏండ్లుగా సమాచార వితరణకు వ్యక్తిగతంగా మాట్లాడడంతో పాటు సుదూర తీరాల ఆత్మీయులకు ఉత్తరాలు రాయడం అనే మార్గాలను అనుసరించాం. నేటి డిజిటల్ యుగంలో అంటర్నెట్ వేగానికి సాంప్రదాయ ఉత్తరాలు రాయడమనే ఆచారం కొట్టుకుపోయింది. క్రమంగా ఉత్తరాలు రాసే కళ మసకబారుతోంది. "ఉత్తరాలు రాయడమనే కళ" లేదా "ఆర్ట్ ఆఫ్ లెటర్ రైటింగ్"ను పోషించడం, మన అభిప్రాయాలను నిర్భయంగా చెప్పడం ఓ అద్భుతమైన నైపుణ్యం. మనం రాసే ఉత్తరాలను స్వీకర్తలు తమ జీవితకాలం పాటు అగ్రపథాన ఆస్తులుగా భద్రపరుచుకుంటారు. మనకు వచ్చిన అపూర్వ ఉత్తరాలను కూడా మనం దాచుకొని ఉన్నాం, అప్పుడప్పుడు వాటిని చదువుకొని గత స్మృతులను నెమరు వేసుకుంటున్నాం. ఉత్తరాలు రాయడంతో మానవీయ బంధాలు బలపడతాయి.



**ప్రపంచ ఉత్తరాలు రాసే దినోత్సవం :**

ఉత్తరాల ప్రాముఖ్యతను వివరించడం, ఉత్తరాలు రాసే కళ పట్ల అవగాహన కల్పించడం, మానవ సంబంధాలను మెరుగు పరుచుకోవడం లాంటి అంశాలను ప్రచారం చేయడానికి ప్రతి ఏట 01 సెప్టెంబర్ రోజున "ప్రపంచ ఉత్తరాలు రాసే దినోత్సవం" లేదా "వరల్డ్ లెటర్ రైటింగ్ డే" పాటించడం 2014 నుంచి ఆనవాయితీగా మారింది. నేటి యువతకు ఉత్తరాలు రాసే అలవాటు లేకుండా పోతున్నది. డిజిటల్ వేదికల్లో అర్థంపర్థం లేని సమాచారాలను వేగంగా పంపడం లేదా స్వీకరించడం మాత్రమే తెలిసి యువతలో ఆర్ట్ ఆఫ్ లెటర్ రైటింగ్ పట్ల అవగాహన లేకుండా పోతున్నదని గమనించి ఉత్తరాలకు పూర్వవైభవం కల్పించడానికి ఈ వేదికలను వినియోగించడం జరుగుతోంది. నేడు ఒక పెన్ను, పేపర్ తీసుకొని బాల్య మిత్రులకు లేదా మనల్ని ప్రభావితం చేసిన ఉపాధ్యాయులు లేదా వ్యక్తులకు ఉత్తరం రాసి వారిని విస్మయ పరుస్తూ మీ సత్సంబంధాలను గుర్తు చేయండి. మీ మనసు లోతుల్లో దాగిన భావాలను వ్యక్తం చేయడం. ఉత్తరంలో రాసిన ప్రతి అక్షరం గ్రహీతకు సంతోషాల విందును పంచుతుంది. మన అభిప్రాయాలు, మన భావోద్వేగాలు, మన మధ్య నెలకొన్న చిన్న చిన్న భేదాభిప్రాయాలను వ్యక్తం చేయడానికి ఉత్తరాలు మాత్రమే ఉత్తమ సాధనాలు అని మరిచి పోరాదు.

**లెటర్ రైటింగ్ ఆర్ట్ లేదా ఉత్తరాలు రాసే కళ:**

మన అభిప్రాయాలు, భావోద్వేగాలు, సమాచార వితరణలు, మానవీయ సంబంధాలు, వ్యక్తిగత అభిప్రాయాలు లాంటి అంశాలను స్పష్టంగా, సరళంగా, కళాత్మకంగా, అర్థవంతంగా, సులభ సరళిలో ఉత్తరాలను రాయడమనే నైపుణ్యాన్ని "ఆర్ట్ ఆఫ్ లెటర్ రైటింగ్" అని అంటాం. ఉత్తరాలు రాసే కళ ఒక రోజులోనే ఒక ఉత్తరంతోనో రాదు. దీనిని క్రమంగా అభివృద్ధి చేసుకోవాలి. అత్యంత ప్రభావితం చేసిన ప్రముఖులు రాసిన ఉత్తరాలను చదవడంతో కొన్ని మెలకువలు తెలుసుకోవచ్చు. మన రాసిన ప్రతి అక్షరం చదువరిని ఆకట్టుకోవాలి. నేటి యువత, బాలబాలికలకు ఉత్తరాలు రాయడమనే కళ పట్ల ఆసక్తిని పెంచే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. మనం రాసిన ఉత్తరం, దానిని పొందిన వ్యక్తులు చిరకాలం ఆ ఉత్తరాలను దాచుకునే విధంగా ఉండాలి. ఉత్తరం మానవ సంబంధాలు పెంచే ఓ అద్భుతమైన సాధనం. ఉత్తరం రాయడానికి లోతైన ఆలోచనలు చేస్తాం. మన వ్యక్తం చేయవలసిన భావాలను క్రమ పద్ధతిలో రాయడానికి ప్రయత్నం చేస్తాం. ప్రపంచ మానవాళిని ప్రభావితం చేసిన ప్రముఖుల ఉత్తరాలు నేటికీ ప్రజాదరణలో ఉన్నాయి. మన సమీప బంధువులు, కుటుంబ సభ్యులు, మిత్రులు, పెద్దలతో మానవీయ సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి ఉత్తరాలు రాసే కళ ఉపకరిస్తుందని తెలుసుకొని వేచి నుంచే ఉత్తరాలు రాయడం ఒక అలవాటుగా చేసుకుందాం. ఉత్తరాలు రాస్తూ మన స్నేహితులు, బంధువులను సంతోష భావాక్షర సాగరంలో ముంచేద్దాం.



మధుసూదన్ రెడ్డి
9949700037

# గెలవాల్సింది వాస్తవమే

పోలీస్ స్టేషన్ అంటే ఒక భవనం కాదు. సామాన్యుడికి న్యాయం దొరుకుతుందన్న చివరి నమ్మకం. తనకు జరిగిన అన్యాయాన్ని చెప్పుకోవడానికి, తన గోడును వినిపించుకోవడానికి, చట్టం తనవైపు నిలుస్తుందన్న ఆశతో ఒక పౌరుడు అడుగుపెట్టే ప్రదేశం. అందుకే పోలీస్ స్టేషన్ తలుపులు అందరికీ ఒకేలా తెరుచుకోవాలి. అక్కడ వ్యక్తి స్థాయి, పరిచయం, పలుకుబడి, సామాజిక స్థానం ఆధారంగా స్పందనలో తేడా ఉండకూడదు. పోలీసింగ్‌కు ప్రాతిపదికగా ఉండాల్సింది వ్యక్తి కాదు.. వాస్తవం. పరిచయం కాదు.. చట్టం.

కానీ హనుమకొండ జిల్లా శాయంపేట పోలీస్ స్టేషన్ వ్యవహారశైలిపై స్థానికంగా వినిపిస్తున్న కొన్ని ఆరోపణలు ఈ ప్రాథమిక సూత్రాన్నే ప్రశ్నిస్తున్నాయి. కొందరు విలేఖరులు లేదా ఎస్ఐకి సన్నిహితంగా ఉండే వ్యక్తులు అందించే సమాచారానికి అసాధారణ ప్రాధాన్యం లభిస్తోందని, అదే స్థాయిలో ఇతరుల నుంచి వచ్చే సమాచారం, ఫిర్యాదులపై స్పందన కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలు నిజమా కాదా అన్నది వేరే విషయం. కానీ ఇలాంటి అనుమానాలు ఎందుకు ఏర్పడుతున్నాయన్నది మాత్రం పోలీసు వ్యవస్థ ఆలోచించాల్సిన అంశం.విలేఖరి పోలీసులకు సమాచారం ఇవ్వడం తప్పు కాదు. పోలీసులకు నమ్మకమైన సమాచార వనరులు ఉండటం కూడా సహజమే. ఒక సంఘటనపై విలేఖరి దృష్టికి వచ్చిన అంశాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లవచ్చు. ఒక పౌరుడు కూడా సమాచారం అందించవచ్చు. కానీ సమాచారం అందినంత మాత్రాన అది వాస్తవంగా మారదు. ఒకరు చెప్పిన విషయం విచారణకు దారి చూపవచ్చు కానీ విచారణకు ముగింపు కాదు. సమాచారాన్ని ధ్రువీకరించడం, సంబంధిత వ్యక్తుల వాదనలు వినడం, పత్రాలను పరిశీలించడం, అందుబాటులో ఉన్న ఆధారాలను సేకరించడం పోలీసుల బాధ్యత.ఇక్కడే అసలు తేడా ఉంది. సమాచారం పోలీసులకు ఉపయోగపడవచ్చు.. కానీ సమాచారం పోలీసు నిర్ణయానికి ప్రత్యామ్నాయం కాదు.





ఒక విలేఖరి రాసిన వార్తలో ఆరోపణ ఉండవచ్చు. ఒక బాధితుడు చెప్పిన మాటల్లో ఆవేదన ఉండవచ్చు. ఒక వర్గం అందించిన సమాచారంలో వాస్తవం కొంత ఉండవచ్చు. అదే సమయంలో దానిలో అతిశయోక్తి లేదా ఏకపక్షత కూడా ఉండవచ్చు. అందుకే పోలీసు వ్యవస్థ ఒక వార్తను, ఒక ఫిర్యాదును లేదా ఒక వ్యక్తి సమాచారాన్ని యథాతథంగా స్వీకరించకుండా స్వతంత్రంగా పరిశీలించాలి. లేకపోతే పోలీసులు విచారణ చేసే వ్యవస్థగా కాకుండా, ఎవరో ఒకరు ఇచ్చిన సమాచారాన్ని అమలు చేసే వ్యవస్థగా మారే ప్రమాదం ఉంటుంది.ముఖ్యంగా సివిల్ వివాదాల విషయంలో ఈ జాగ్రత్త మరింత అవసరం. భూమి, ఆస్తి, కుటుంబం, హక్కులు వంటి అంశాలపై వ్యక్తుల మధ్య వివాదాలు ఉండటం సహజం. వాటిలో క్రిమినల్ అంశాలు ఉన్నప్పుడు పోలీసులకు చట్టపరమైన బాధ్యత ఉంటుంది. కానీ ప్రతి వివాదాన్నీ ఒక వర్గం చెప్పిన కోణంలోనే చూడటం సమస్యలకు దారితీస్తుంది. ఒక వర్గం ఫిర్యాదు చేస్తే మరో వర్గం వాదన ఏమిటి? పత్రాలు ఏం చెబుతున్నా



యి? కోర్టులో ఏదైనా కేసు పెండింగ్‌లో ఉందా? వివాదం అసలు స్వరూపం ఏమిటి? వంటి అంశాలను పరిశీలించాల్సిందే. లేకపోతే పోలీస్ స్టేషన్ న్యాయస్థానం స్థానాన్ని తీసుకునే పరిస్థితి ఏర్పడుతుంది. ఇది పోలీసులకూ మంచిది కాదు.. ప్రజలకు అంతకంటే మంచిది కాదు.శాయంపేట పోలీస్ స్టేషన్ చుట్టూ వినిపిస్తున్న మరో ప్రశ్న మీడియా సంబంధాల గురించినది. ఒక ఎస్ఐకి కొందరు విలేఖరులతో పరిచయం ఉండటం సహజం. పోలీసులు, మీడియా మధ్య వృత్తిపరమైన సంబంధం ప్రజాస్వామ్యంలో అవసరమే. పోలీసులు మీడియా నుంచి సమాచారం పొందుతారు. మీడియా పోలీసుల నుంచి అధికారిక సమాచారం పొందుతుంది. కానీ ఈ సంబంధం పరస్పర వృత్తిపరమైన సహకారంగా ఉండాల్సిందే తప్ప, పోలీసు నిర్ణయాలను ప్రభావితం చేసే అనధికారిక సంబంధంగా మారకూడదు. ఎవరైనా పోలీసులకు సమాచారం అందించవచ్చు. కానీ అందువల్ల వారికి పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక ప్రాధాన్యం రావాల్సిన అవసరం లేదు. పరిచయం తలుపు తెరవవచ్చు.. కానీ చట్టం మాత్రమే నిర్ణయం తీసుకోవాలి. ఇదే పోలీసింగ్‌లో నిష్పాక్షికతకు కనీస ప్రమాణం.ఇలాంటి సందర్భాల్లో ప్రశ్నలు అడగడం వ్యక్తిగత విమర్శ కాదు. అసలు ప్రశ్న వ్యవస్థ గురించినది. ఒకే తరహా ఫిర్యాదులకు వేర్వేరు స్పందనలు ఉన్నాయా? ఒక వర్గం నుంచి సమాచారం వస్తే వెంటనే చర్య, మరొక వర్గం నుంచి వస్తే నిర్లక్ష్యం జరుగుతోందా? కొందరు వ్యక్తులకు పోలీస్ స్టేషన్‌లో సాధారణ పరిమితులకు మించి ప్రాధాన్యం ఉందా? ఒక వర్గం చెప్పిన విషయాన్ని మాత్రమే ఆధారంగా తీసుకుని చర్యలు జరుగుతున్నాయా? అన్నది పరిశీలిస్తేనే అసలు పరిస్థితి బయటపడుతుంది.ప్రత్యేకంగా సివిల్ వివాదాల విషయంలో పోలీసుల వ్యవహారశైలిపై ప్రెస్‌మీట్లు, ప్రెస్‌నోట్లు ఎందుకు వస్తున్నాయి? సోషల్ మీడియాలో వాయిస్ రికార్డులు ఎందుకు వైరల్ అవుతున్నాయి? ఎవరు ఎవరికి సమాచారం అందిస్తున్నారు? ఆ సమాచారాన్ని పోలీసు అధికారులు స్వతంత్రంగా ధ్రువీకరిస్తున్నారా? లేక ఒకరి మాట మరొకరి మీద చర్యకు కారణమవుతోందా? ఇవన్నీ సమాధానం కోరుతున్న ప్రశ్నలు. ఈ ప్రశ్నలకు సమాధానం మాటలతో ఇవ్వడం కంటే రికార్డులతో ఇవ్వడం ఉత్తమం. ఎవరి ఫిర్యాదు ఎప్పుడు వచ్చింది? దానిపై ఎప్పుడు స్పందించారు? ఏ ఆధారంతో స్పందించారు? సంబంధిత వ్యక్తుల వాదనలు తెలుసుకున్నారా? ఒకే రకమైన కేసుల్లో ఒకే విధమైన విధానం పాటించారా? అన్న విషయాలను పరిశీలిస్తే ఆరోపణల్లో వాస్తవం ఎంత ఉందో స్పష్టమవుతుంది.ఒకవేళ ఆరోపణల్లో వాస్తవం లేకపోతే సమగ్ర పరిశీలన వాటిని కొట్టివేస్తుంది. ఒకవేళ వాస్తవం ఉంటే వ్యవస్థలోని లోపాన్ని సరిదిద్దుకునే అవకాశం ఉంటుంది. రెండు సందర్భాల్లోనూ నష్టం జరిగేది కాదు. అసలు నష్టం జరిగేది ఆరోపణలను పరిశీలించకుండా వదిలేసినప్పుడు. ఎందుకంటే ఒకసారి పోలీసు వ్యవస్థపై ప్రజల్లో 'ఎవరి మాటకు ఎంత విలువ ఉందో బట్టి స్పందన మారుతుంది' అనే భావన ఏర్పడితే దాన్ని తొలగించడం చాలా కష్టం.పోలీసింగ్ అంటే కేవలం కేసులు నమోదు చేయడం కాదు. ప్రజల్లో చట్టంపై నమ్మకాన్ని నిలబెట్టడం కూడా. బాధితుడు పోలీస్ స్టేషన్‌కు వెళ్లినప్పుడు తన వెనుక ఎవరూ లేకపోయినా తన మాట వినబడుతుందనే నమ్మకం ఉండాలి. అదే పోలీసు వ్యవస్థకు అసలైన బలం.శాయంపేట పోలీస్ స్టేషన్‌పై వస్తున్న ఆరోపణలు నిజమా కాదా అన్నది విచారణతోనే తేలాలి. కానీ ఈ సందర్భంగా ఒక ప్రాథమిక సూత్రాన్ని మాత్రం గుర్తుచేసుకోవాలి. పోలీసులకు సమాచారం ఇచ్చేవారు చాలామంది ఉండవచ్చు. పోలీసులకు సన్నిహితులు కూడా ఉండవచ్చు. కానీ పోలీసు నిర్ణయానికి సన్నిహితుడు ఒక్కరే ఉండాలి అదే వాస్తవం. ఎవరు చెప్పారు అనేది విచారణకు ఆరంభం కావచ్చు. ఏ ఆధారం ఉంది అనేదే నిర్ణయానికి ముగింపు కావాలి. పోలీస్ స్టేషన్ పరిచయాల ఆధారంగా పనిచేస్తుందన్న అనుమానం ప్రజల్లో కలగకూడదు. అది చట్టం ఆధారంగా పనిచేస్తుందన్న విశ్వాసం కలగాలి. బాధితుడి పక్షాన నిలిచే పోలీసింగ్ మాత్రమే ప్రజాస్వామ్య పోలీసింగ్. లేకపోతే పోలీస్ స్టేషన్ ప్రజలకు రక్షణ కేంద్రంగా కాకుండా.. పరిచయాలు ఉన్నవారికి మాత్రమే వినిపించే గోడగా మిగిలిపోయే ప్రమాదం ఉంది. అందుకే శాయంపేటలో ప్రశ్న ఒక ఎస్ఐ ఎవరి మాట వింటున్నారన్నది కాదు. పోలీస్ స్టేషన్ చివరికి ఎవరి మాటకు విలువ ఇస్తోంది అన్నది — పరిచయానికా? ప్రభావానికా? లేక వాస్తవానికా? ఈ ప్రశ్నకు సమాధానం వ్యక్తుల మాటల్లో కాదు.. పోలీసింగ్ రికార్డుల్లోనే కనిపించాలి.



రాజేందర్ దామెర (దారా)

# విద్యుత్ రంగం రక్షణకు ప్రజా ఉద్యమం

విద్యుత్తు లేకుండా ఆధునిక జీవితం ఒక్క అడుగు కూడా ముందుకు సాగదు. నీటి నుంచి వ్యవసాయం వరకు, విద్య నుంచి వైద్యం వరకు, దేశ ఆర్థిక వ్యవస్థ నుంచి సామాన్యుడి జీవనం వరకు ప్రతి రంగానికీ విద్యుత్తే ఆధారం. అలాంటి విద్యుత్తు ప్రజల హక్కా? లేక కార్పొరేట్ల సొత్తా? అనే ప్రశ్న మరోసారి దేశం ముందుకు వచ్చింది. ఎందుకంటే, 26 ఏండ్ల క్రితం ఉమ్మడి ఏపీలో విద్యుత్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బషీర్‌బాగ్‌లో ప్రజలు సాగించిన పోరాటం ప్రైవేటీకరణను తిప్పికొట్టింది. ఆ పోరాటంలో పోలీసు కాల్పులకు బలై ప్రాణాలు అర్పించిన అమర వీరుల త్యాగం విద్యుత్తు రంగాన్ని ప్రజల కోసం కాపాడే పోరాటానికి చిరస్మరణీయ స్ఫూర్తిగా నిలిచింది. నేడు అదే రంగంపై కార్పొరేట్ ఆధిపత్యం ముప్పు పొంచి ఉన్న వేళ.. బషీర్‌బాగ్ అమరవీరుల త్యాగాలు మరోసారి మనకు దిశానిర్దేశం చేస్తున్నాయి. వారి స్ఫూర్తితో విద్యుత్తును ప్రజా సేవగా కాపాడుకునేందుకు మరో విశాల ప్రజా ఉద్యమం అవసరమైన సమయం ఆసన్నమైంది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నూతన విద్యుత్ చట్టాన్ని తీసుకొస్తున్నది. 2021లో తీసుకొచ్చిన విద్యుత్ చట్టంపై రైతాంగం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయగా, కార్మికోద్యమం కూడా వ్యతిరేకించింది. దీంతో కేంద్ర ప్రభుత్వం ఆ ప్రతిపాదనను తాత్కాలికంగా నిలిపివేసింది. అయితే బడా కార్పొరేట్ల ఒత్తిడితో మోడీ ప్రభుత్వం తాజాగా విద్యుత్ సవరణ చట్టాన్ని తీసుకొస్తున్నది. ఇందులో వినియోగదారులపై విద్యుత్ ఛార్జీలను విపరీతంగా పెంచేలా "కాస్ట్ రిఫ్లెక్టింగ్ ఛార్జెస్" అనే ప్రతిపాదనను తీసుకొచ్చింది. అంటే, బయట పరిస్థితులను బట్టి విద్యుత్ ధరలను ఎప్పటికప్పుడు పెంచుకునే అవకాశం కల్పించడమే. తద్వారా విద్యుత్ రంగాన్ని మార్కెట్ శక్తులకు అప్పగించేందుకు అనువైన పరిస్థితులను సిద్ధం చేస్తున్నారు. నేడు డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్ ధరలు ఎలాగైతే మాటి మాటికీ పెరుగుతున్నాయో.. రేపు



విద్యుత్ ఛార్జీలు కూడా అదే విధంగా పెరుగుతూ పోయే ప్రమాదం ఉంది. కార్పొరేట్లకు బొగ్గు, విద్యుత్తు రంగాల అప్పగింత థర్మల్ విద్యుత్ కోసం ఇప్పటివరకు సింగరేణి, కోల్ ఇండియా లాంటి ప్రభుత్వరంగ సంస్థలు బొగ్గును సరఫరా చేస్తున్నాయి. వారు ఉత్పత్తి చేసిన బొగ్గును కేటీపీఎస్, వీటీపీఎస్, ఎన్టీపీసీలాంటి అనేక రాష్ట్ర, కేంద్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థల కు తక్కువ ధరకు సింగరేణి అమ్ముతుంది. దీన్ని క్యాప్టివ్ మైనింగ్ అంటాము. ఇప్పుడు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దీన్ని కమర్షియల్ మైనింగ్‌గా మార్చింది. అంటే, ఈ దేశంలోని బొగ్గుతో పాటు ఆయిల్, గ్యాస్, ఖనిజాలు, ప్రకృతి వనరులు, సహజ వనరులని జాతిసంపదగా దేశ ప్రజలందరి సొత్తుగా ఇక నుండి ఉండబోవు. కొందరి వ్యక్తిగత ఆస్తిగా మారుతాయి. అదానీ, అంబానీ తదితర సంస్థలు బొగ్గును, దేన్నయినా సరే తవ్వుకొని ఎక్కడికైనా తరలించి అమ్ముకోవచ్చు. ఫలితంగా బొగ్గు కొరత ఏర్పడి విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెరుగుతాయి. కె.జి. బేసిన్ అంబానీ వ్యక్తిగత ఆస్తిగా మార్చివేయమడిన తర్వాత మనం గ్యాస్ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాం.

అతను డాలర్లలో గ్యాసును బహిరంగ మార్కెట్‌లో అమ్ముకోవడంతో మనకు గ్యాస్ ఆధారిత విద్యుత్ ధరలు అంతులేకుండా పెరుగుతూనే ఉన్నాయి. పారిశ్రామిక అభివృద్ధి కూడా దెబ్బతిని ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయి. కానీ, అంబానీలు మాత్రం అంతులేని లాభాలను గడిస్తున్నారు. ఈ విధానాలను నాటి వాజ్‌పేయి, చంద్రబాబు ప్రభుత్వాలు అమలులోకి తెచ్చాయి. మన దగ్గర తక్కువ రేటుకు వచ్చే సింగరేణి బొగ్గును కాదని, ఇటీవల మోడీ ప్రభుత్వం ఆస్ట్రేలియాలో మైనింగ్ చేసే అదానీ బొగ్గును మన విద్యుత్ సంస్థలు ఖచ్చితంగా 15శాతం కొనాలని ఆదేశించడం వల్ల పెరిగిన విద్యుత్ ఉత్పత్తి ఖర్చును మనమే మోయాల్సి వస్తుంది. అంటే, ఈ బీజేపీఆరెస్సెస్, ప్రభుత్వం ఎవరి కోసం పనిచేస్తున్నదో అర్థం చేసుకోవాలి. చౌకగా లభించే సోలార్ విద్యుత్‌రంగాన్ని కూడా కూడా ఏకపక్షంగా ప్రైవేట్ వ్యక్తులకే గుత్తాధిపత్యం కట్టబెట్టడం అత్యంత ప్రమాదకరం.



# జాతీయం-అంతర్జాతీయం



## ప్రసార సంస్థ విశ్వసనీయతపై ప్రశ్నలు

- **మే నుంచి 50కి పైగా కార్యక్రమాలు**
- **మోడీకి కృతజ్ఞత కార్యక్రమంలోనూ ఏడుగురు**
- **ఒకపక్క ప్రజల్లో 'ఈ20'పై విమర్శలు..**
- **మరోపక్క డీడీ న్యూస్‌లో అనుకూల వార్తలు**

**న్యూఢిల్లీ, ఆగస్టు 31 (ఎ.ఎం.ఎస్) :**
ఈ20పై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. వాహనదారుల్లో చాలా మంది మైలేజీ తగ్గుతోందనీ, వాహనాల పనితీరుపై ఆందోళనలు వ్యక్తం చేస్తుండగా.. కేంద్రం మాత్రం ఈ20 రైతులకు ప్రయోజనం చేకూరుస్తుందని వాదిస్తోంది. ఈ ప్రభుత్వ వాదనకు ప్రభుత్వ ప్రసార సంస్థ డీడీ న్యూస్ విస్తృత ప్రచారం కల్పించింది. ముఖ్యంగా గతంలో మోడీ ప్రభుత్వ విధానాలకు మద్దతు తెలిపిన ఏడుగురు రైతు నేతలతో ఈ20ని సమర్థిస్తూ వీడియోలు ప్రసారం చేయడం, వారి నేపథ్యాన్ని ప్రేక్షకులకు వెల్లడించకపోవడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

దేశంలో ఈ20 పెట్రోల్‌పై తీవ్ర వివాదం నెలకొంది. పెట్రోల్‌లో ఇథనాల్‌ను కలపడం ద్వారా ముడి చమురు దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడంతో పాటు రైతులకు కొత్త మార్కెట్ లభిస్తుందని కేంద్రం చెప్తోంది. అయితే మరోవైపు వాహనదారులు మైలేజీ తగ్గడం, వాహనాల పనితీరుపై సమస్యలు తలెత్తుతున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రసార సంస్థ డీడీ న్యూస్ ఈ20ని ఎలా ప్రచారం చేసిందనే అంశంపై 'న్యూస్‌లాండ్రీ' కథనం చర్చకు దారి తీసింది.

న్యూస్‌లాండ్రీ కథనం ప్రకారం.. మే నుంచి డీడీ న్యూస్ ఈ20పై 50కి పైగా కార్యక్రమాలు (ఎక్స్‌ప్లెనర్లు, డిబేట్లు, గ్రౌండ్ రిపోర్టులు) ప్రసారం చేసింది. అయితే జులై 28న ఒకేరోజు ఏడుగురు రైతు నేతల వీడియోలను తన అధికారిక యూట్యూబ్ ఛానల్‌లో వరుసగా ప్రసారం జరిపింది. ఈ వీడియోల్లో రైతులకు ఇథనాల్ మిశ్రమం వల్ల ప్రయోజనం కలుగుతోందని ప్రధానంగా ఉంది. ఈ20ని వ్యతిరేకించే వారి వాదనలను కొందరు నేతలు తీవ్రంగా విమర్శించారు. కాగా ఈ వీడియోలలో వినిపించినవారి వాదనలు ఒకే తరహాలో ఉండటం గమనార్హం.

భారతీయ కృషక్ సమాజ్‌కు చెందిన కృష్ణవీర్ చౌదరి ఈ20ని వ్యతిరేకించే వారిని 'దేశ వ్యతిరేకులు'గా వివరించారు. రైతులు 'అన్నదాత' నుంచి




'శక్తిదాత'గా మారుతున్నారనీ, ఇథనాల్ మిశ్రమాన్ని వ్యతిరేకించడం సమర్థనీయం కాదని ఆయన అన్నారు. ఇక కె.పి.సింగ్ ధైనువాన్ అనే వ్యక్తి ఈ20పై వస్తున్న ఆందోళనలను పూర్తిగా నిరాధారమైనవిగా పేర్కొంటూ.. ఇథనాల్ విస్తరణను 'వికసిత్ భారత్ 2047' లక్ష్యానికి ముడిపెట్టారు. చెరకు, వరి, మొక్కజన్న రైతులకు ఇథనాల్ కార్యక్రమం గణనీయమైన ప్రయోజనం కలిగిస్తోందని అశోక్ బల్యాన్ అన్నారు. కె.సాయిరెడ్డి, వినోద్ ఆనంద్, ధర్మేంద్ర చౌదరి, రాంపాల్ జాట్ అనే రైతు నేతలు కూడా ఇలాగే ఈ20 అనుకూల వ్యాఖ్యలు చేశారు.

ఈ ఏడుగురు రైతు నేతలది ప్రభుత్వ అనుకూల వైఖరేనని వారి నేపథ్యాన్ని బట్టి తెలుసుకోవచ్చు. కృష్ణవీర్ చౌదరి 2014లో బీజేపీలో చేరారు. 2024లో బీజేపీ అభ్యర్థి తరఫున ప్రచారం చేశారు. 202021 రైతుల ఉద్యమ సమయంలో మూడు సాగు చట్టాలకు మద్దతు తెలిపారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ ఎంఎస్‌పీ కమిటీలో సభ్యుడిగా ఉన్నారు. అశోక్ బల్యాన్ కూడా మూడు వ్యవసాయ చట్టాలకు మద్దతు తెలిపిన రైతు సంఘాల్లో ఒకదానికి నాయకత్వం వహించారు. కె.సాయిరెడ్డి నేతృత్వంలోని భారతీయ కిసాన్ సంఘ్ ఆరెస్సెస్ అనుబంధ సంస్థగా ఉంది. ఆ సంస్థ కేంద్ర ప్రభుత్వ విధానాలకు, ఈ20 లక్ష్యానికి మద్దతు ఇచ్చింది. ఇక కె.పి. సింగ్ ధైనువాన్ పలు బీజేపీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మోడీ, యోగికి మద్దతుగా సోషల్ మీడియాలో పలు పోస్టులూ ఉన్నాయి. వినోద్ ఆనంద్.. కేంద్ర ప్రభుత్వ ఎంఎస్‌పీ, వ్యవసాయ సంస్కరణలపై ఉన్నతస్థాయి కమిటీలో సభ్యుడిగా ఉన్నారు. ధర్మేంద్ర చౌదరి సోషల్ మీడియా ఖాతాల్లో బీజేపీ సీనియర్ నేతలతో సమావేశాల చిత్రాలు ఉన్నాయి. రాంపాల్ జాట్ గతంలో బీజేపీతో అనుబంధంగా ఉన్నారు. ఈ ఏడుగురు రైతు నేతలు గతేడాది ఆగస్టు 12న ఢిల్లీలోని పూసా కాంప్లెక్స్‌లో జరిగిన 'ప్రధాన మంత్రి ఆభార్ కార్యక్రమం'లో పాల్గొన్నారు. మోడీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ20పై డీడీ న్యూస్ వ్యవహరించిన తీరు ఇప్పుడు అనేక సందేహాలు కలిగిస్తోంది. ఒక ప్రజా ప్రసార సంస్థగా వ్యవహరించే డీడీ న్యూస్..ప్రభుత్వానికి అనుకూల ప్రసార మాధ్యమంగా మారడం ఆందోళనకరమని విశ్లేషకులు చెప్తున్నారు. ఇదే విషయంలో వ్యతిరేక అభిప్రాయాలకు కూడా ఎందుకు చోటు కల్పించలేదన్న ప్రశ్నలు వెలువడుతున్నాయి. దీంతో ప్రజాధనంతో నడిచే ప్రసార సంస్థ విశ్వసనీయత, తటస్థతపై పలువురు ప్రశ్నిస్తున్నారు.

'న్యూస్‌లాండ్రీ' సంబంధిత రైతు నేతలను సంప్రదించగా... వారి స్పందనలు మాత్రం పూర్తి విరుద్ధంగా ఉన్నాయి. ఈ20తో రైతులకు ప్రయోజనం లేదని ధర్మేంద్ర చౌదరి అన్నారు. చెరకు ధరలు పెంచితే రైతులకు ఉపయోగం ఉంటుందని చెప్పారు. రాంపాల్ జాట్ మాట్లాడుతూ.. తన ప్రాంతంలోని రైతులకు ఇథనాల్ మిశ్రమం వల్ల ఎలాంటి ప్రయోజనమూ లేదని తెలిపారు. వాహనాలు దెబ్బతింటున్నాయనే ఫిర్యాదులు కూడా వస్తున్నాయని తెలిపారు. అయితే ప్రభుత్వ విధానాలపై చర్చించడం తమ విధానమని అశోక్ బల్యాన్, కృష్ణవీర్ చౌదరిలు చెప్పారు.

## అమెరికాలో ప్రకృతి కన్నెర్ర

- **కాన్యన్ నేషనల్ పార్కులో ఒక్కసారిగా వరదలు**
- **మొత్తం 20 మందికిపైగా పర్యాటకులు గల్లంతు**
- **కొలరాడో నదిలోకి కొట్టుకుపోయిన వంతెనలు, భవనాలు**
- **పర్యాటక ప్రాంతాల మూసివేత**
- **సోమవారం వరకు హెచ్చరికలు**

**వాషింగ్టన్, ఆగస్టు 31 :**
మొన్నటికి మొన్న నేపాల్‌లో ఆకస్మిక వరదలు వచ్చి.. 900 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. 2000 మందికి పైగా గల్లంతు కాగా.. ఇప్పటికీ వారి ఆచూకీ కోసం అధికారులు సహాయక చర్యలు చేపడుతూనే ఉన్నారు. అయితే ఈ ఘటనపై ప్రపంచమంతా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తుండగానే.. మరోవైపు అమెరికాలో ప్రకృతి తన వినాశరూపాన్ని చూపించింది. ఆరిజోనా రాష్ట్రంలోని ప్రసిద్ధ గ్రాండ్ కాన్యన్ నేషనల్ పార్క్‌లో ఒక్కసారిగా సంభవించిన ఆకస్మిక వరదలు సంచలనం సృష్టించాయి. ఈ ఊహించని వరద ఉధృతిలో 15 మంది పర్వతారోహకులు సహా 20 మందికి పైగా పర్యాటకులు గల్లంతయ్యారు. అయితే ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.

నేషనల్ పార్క్ పరిధిలోని బ్రైట్ ఏంజెల్ కాన్యన్, ఫాంటమ్ రాంచ్ ప్రాంతాలను ఈ మెరుపు వరదలు తీవ్రంగా ముంచెత్తాయి. శనివారం మధ్యాహ్నం సుమారు 2.30 గంటల సమయంలో కొలరాడో నదిలోకి ప్రవహించే బ్రైట్ ఏంజెల్ క్రీక్‌లో ఈ వరద ప్రవాహం మొదలైంది. ప్రవాహ ధాటికి పెద్ద పెద్ద బండరాళ్లు, లోహపు నిర్మాణాలు, నడక దారుల్లోని ప్లాట్‌ఫారమ్‌లు, కాలినడక వంతెనలు కొలరాడో నదిలోకి కొట్టుకుపోయాయి. ఈ వరదలు ఎంత



భీకరంగా వచ్చాయంటే.. క్రీక్ మార్గం వెడల్పుగా మారి సరికొత్త నదీ ప్రవాహంగా రూపాంతరం చెందిందని నేషనల్ పార్క్ సర్వీస్ అధికారులు తెలిపారు. ఆరిజోనా ప్రాంతపు లోయ ఎంత వేగంగా మారుతుందో చెప్పడానికి ఈ ఘటనే ప్రత్యక్ష నిదర్శనమని నిపుణులు పేర్కొన్నారు.

ఈ ఆకస్మిక వరదలకు గల కారణాలను నేషనల్ వెదర్ సర్వీస్ వాతావరణ నిపుణులు వివరించారు. ఎత్తైన పర్వత ప్రాంతంలో కేవలం 30 నిమిషాల వ్యవధిలోనే అర అంగుళం నుంచి ఒక అంగుళం వరకు తీవ్రమైన వర్షపాతం నమోదైంది. ఆరిజోనా పర్వత శ్రేణులు తీవ్రమైన లోతును కలిగి ఉండటంతో కురిసిన వర్షం నీరంతా నేలలోకి ఇంకకుండా.. 6,000 అడుగుల ఎత్తు నుంచి ఒకేసారి కొలరాడో నది వైపు విరుచుకుపడింది. దీంతో అక్కడ క్యాంపింగ్ చేస్తున్న పర్యాటకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని రెస్క్యూ సిబ్బంది తెలిపారు.

సమాచారం అందుకున్న నేషనల్ పార్క్ సర్వీస్ సిబ్బంది, ఆరిజోనా రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కలిసి ప్రభావిత ప్రాంతాల్లో వెంటనే రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభించారు. సుమారు 50 మందికి పైగా పర్వతారోహకులు నది ఉప్పొంగడం, భవనాల శిథిలాలు ప్రవాహంలో కొట్టుకుపోవడం ప్రత్యక్షంగా చూశారని బాధితులు వెల్లడించారు. భద్రతా సిబ్బంది వెంటనే స్పందించి హెలికాప్టర్ల ద్వారా శనివారం రాత్రి, ఆదివారం ఉదయానికి ఫాంటమ్ రాంచ్ ప్రాంతం నుంచి 62 మంది పర్యాటకులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు ధృవీకరించారు.

ప్రస్తుతం బ్రైట్ ఏంజెల్ క్యాంప్‌గ్రౌండ్, ఫాంటమ్ రాంచ్ ప్రాంతంతో పాటు నార్త్ కైబాబ్ ట్రాక్ మార్గాలను అధికారులు తాత్కాలికంగా మూసివేశారు. కొలరాడో నదిలో బోటింగ్, రాఫ్టింగ్ క్రీడలను కూడా నిలిపివేశారు. ఆరిజోనా ప్రాంతంలో సోమవారం వరకు మళ్లీ భారీ వర్షాలు, పిడుగులు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. దాంతో మళ్లీ కొండచరియలు విరిగిపడటం, కొత్తగా వరదలు వచ్చే ప్రమాదం ఉందని నేషనల్ పార్క్ సర్వీస్ తెలిపింది. గల్లంతైన పర్యాటకుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

## కర్నాటకలో రైలు ప్రమాదం

***ముగ్గురు మృతి**

**బెంగళూరు, ఆగస్టు 31 (ఎ.ఎం.ఎస్) :**
బెంగళూరు రూరల్ జిల్లా దొడ్డబళ్లాపుర రైల్వేస్టేషన్‌లో సోమవారం ఉదయం ట్రాక్ దాటుతున్న ఇద్దరు బాలికలు సహా ఓ మహిళను రైలు ఢీకొంది. సమాచారం అందుకున్న యలహంక రైల్వే పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతులు హిందూపురానికి చెందిన ఇర్ఫాన (46), రుకియా (13), రాకియా(8)గా గుర్తించారు. సెలవురోజు కావడంతో వీరు దొడ్డబళ్లాపురలోని బంధువుల ఇంటికి వచ్చారు. సోమవారం తిరిగి ఇంటికి వెళ్లే క్రమంలో ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు.






## 5న సీజేపీ నిరసనలు

- **వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్**
- **విచారణకు తిరస్కరించిన న్యాయస్థానం**

**న్యూఢిల్లీ, ఆగస్టు 31 (ఎ.ఎం.ఎస్) :**
సెప్టెంబర్ 5న 'క్రాకోచ్ జనతా పార్టీ' నిరసన ప్రదర్శనలకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. తాజాగా సీజేపీ తలపెట్టిన ధర్నాపై నిషేధం విధించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై ఉత్తర్వులు జారీ చేయడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ విచారణ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రతిఒక్కరూ శాంతియుతంగా, చట్టబద్ధంగా ప్రవర్తిస్తారని తాము ఆశిస్తున్నామని పేర్కొంది. శాంతిభద్రతలను నెలకొల్పాల్సిన బాధ్యత ప్రభుత్వం, పోలీసులపై ఉంది. ఏది చట్టవిరుద్ధమో, ఏది అనుమతించదగినదో చెబుతూ పోలీసులు, విద్యార్థులు ఇరుపక్షాలు చట్టాన్ని గౌరవించి దానికి అనుగుణంగా ప్రవర్తించాలని ధర్మాసనం పేర్కొంది. సెప్టెంబర్ 1213 తేదీల్లో ఢిల్లీలో బ్రిక్స్ సమావేశం జరుగనున్న నేపథ్యంలో శాంతిభద్రతల రీత్యా ఇండియా గేట్, సెంట్రల్ విస్టా సమీప ప్రాంతాలలో పెద్దఎత్తున విద్యార్థులు చేరడాన్ని నియంత్రించాలని రిటైర్డ్ ఢి[illegible]స్ అధికారి రాజేంద్ర సింగ్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు..

ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, న్యాయమూర్తులు బాగ్చి,వి.మోహనలతో కూడిన ధర్మాసనం, నీట్ నిరసనల సమయంలో పోలీసుల హింస ఆరోపణలను పరిశీలించడానికి తాము ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి విచారణ కమిటీకి తన పిటిషన్‌ను సమర్పించాలని పిటిషనర్‌ను కోరింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 10కి వాయిదా వేసింది.

నీట్ పరీక్ష అవకతవకలకు వ్యతిరేకంగా 36రోజులు సిజెపి చేపట్టిన ఆందోళనను విరమించుకోవాలని జూలై 25న కేంద్రం చర్చలు జరిపింది. ఈ చర్చల్లో భాగంగా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపిస్తూ సిజెపి ఆందోళనలకు పిలుపు నిచ్చింది. సెప్టెంబరు 5 ఉపాధ్యాయుల దినోత్సవం నాడు ఇండియా గేట్ నుండి ఢిల్లీ పోలీస్ ప్రధాన కార్యాలయం వరకు మార్చ్ కు పిలుపునిచ్చింది.

## ఇథనాల్‌పై పిల్‌పై విచారణకు సుప్రీం నో..

- **దాని శాతాన్ని పెట్రోల్ బంకులు వెల్లడించాలా? అంటూ ఆగ్రహం**
- **ఆర్టికల్ 32 కింద విచారించలేమంటూ వెల్లడి**

**న్యూఢిల్లీ, ఆగస్టు 31:**
పెట్రోల్ కొనుగోలు చేసినప్పుడు అందులో ఎంత శాతం ఇథనాల్ ఉందో తెలుసుకోవాలనుకుంటున్నారా? ప్రస్తుతం పెట్రోల్ బంకులు ఈ ప్రశ్నకు సమాధానం ఇవ్వాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు తెలిపింది. ఫిల్లింగ్ స్టేషన్ల వద్ద పెట్రోల్‌లో కలిపిన ఇథనాల్ శాతాన్ని తప్పనిసరిగా బహిర్గతం చేసేలా ఉత్తర్వులు జారీ చేయాలని పేర్కొంటూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. అయితే, పిటిషనర్ ఈ అంశాన్ని సంబంధిత అధికారిక సంస్థల దృష్టికి తీసుకెళ్లవచ్చని సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. న్యాయమూర్తులు జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ పి.బి. వరాలేలతో కూడిన ధర్మాసనం లాయర్ నరేంద్ర కుమార్ గోస్వామి దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించింది.

పెట్రోల్ బంకుల్లో ఉండే నాజిల్స్‌పై ఇథనాల్ వివరాలను స్పష్టంగా ప్రదర్శించాలని, ఇంధనం కొనుగోలు చేసిన బిల్లులు, రశీదులపై శాతాన్ని విధిగా ప్రింట్ చేయాలని, వివిధ వాహనాల తయారీ, మోడల్స్, ఇంజిన్ రకాలు, తయారీ సంవత్సరాల ఆధారంగా... ఏ వాహనానికి ఏ రకమైన ఇథనాల్ మిశ్రమం సరిపోతుందో తెలిపే డేటాబేస్‌ను రూపొందించాని పిటిషనర్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ20 విధానాన్ని ఈ పిటిషన్ సవాలు చేయడం లేదని కోర్టుకు తెలిపారు. కస్టమర్లు తాము కొనుగోలు చేస్తున్న ఇంధనం గురించి




పూర్తి సమాచారం తెలుసుకునే హక్కు మాత్రమే కోరుతున్నామని, ప్రస్తుతం బంకుల్లో విక్రయిస్తున్న పెట్రోల్ ఈ20 అవునో కాదో స్పష్టంగా తెలియడం లేదని వాదించారు. అయితే ఆర్టికల్ 32 కింద ఈ ప్రజాప్రయోజన పిటిషన్‌ను విచారించడానికి నిరాకరించిన సుప్రీంకోర్టు.. పిటిషనర్ సంబంధిత అధికారిని లేదా సంబంధిత హైకోర్టును ఆశ్రయించవచ్చని స్పష్టం చేసింది.

ఈ20 పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్, 80 శాతం సాధారణ పెట్రోల్ ఉంటాయి. భారత్ చమురు దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం, కర్బన ఉద్గారాలను అదుపు చేయడం, దేశీయంగా తయారయ్యే బయో ఫ్యూయల్ వినియోగాన్ని పెంచడం లక్ష్యంగా ప్రభుత్వం ఈ ఇథనాల్ బ్లెండింగ్ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది.

కానీ, దీనిపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇథనాల్ మిశ్రమానికి అనుగుణంగా లేని పాత వాహనాలు, కొత్త ఈ20 వాహనాల్లా సమర్థవంతంగా పనిచేయకపోవచ్చు. మైలేజ్ తగ్గడం, ఫ్యూయల్ సిస్టమ్‌లో తుప్పు పట్టడం, సుదీర్ఘకాలంలో ఇంజన్ నిర్వహణ వంటి విషయాలపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. వీటిపై స్పందించిన ప్రభుత్వం.. మైలేజ్ అనేది డ్రైవింగ్ అలవాట్లు, ట్రాఫిక్, వాహన నిర్వహణ, టైర్లలో గాలి ఒత్తిడి, ఏసీ వినియోగం వంటి అనేక అంశాలపై ఆధారపడి ఉంటుందని గతంలో స్పష్టం చేసింది.

ఇటీవల భారత ఆటో మొబైల్ పరిశ్రమల సంస్థ నాణ్యత లేని ఇథనాల్ కలిపిన ఇంధనం వల్ల వాహనాలు దెబ్బతింటాయంటూ గతంలో ఇచ్చిన హెచ్చరికను ఉపసంహరించుకుని, తన వద్ద ఉన్న డేటాను సవరిస్తామని తెలిపింది. ఈ20 ఇంధనంపై దేశవ్యాప్తంగా విస్తృత చర్చ జరుగుతున్న వేళ ఈ పరిణామం చోటుచేసుకుంది. మరోవైపు, తాము నిర్వహించిన పరీక్షల్లో ఈ20 పెట్రోల్ నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలకే లోబడి ఉందని ప్రభుత్వ రంగ చమురు సంస్థలు స్పష్టం చేశాయి.

## న్యూజిలాండ్‌లో భారీ భూకంపం

- **భయాందోళనలో ప్రజలు**

**వెల్లింగ్టన్, ఆగస్టు 31 :**
న్యూజిలాండ్ సమీపంలోని కెర్మెడెక్ దీవుల వద్ద ఆదివారం రాత్రి భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 5.7 తీవ్రత నమోదైనట్లు భూభౌతిక శాస్త్రవేత్తలు తెలిపారు. యూఎస్‌జీఎస్ ప్రకారం భూకంప కేంద్రం సముద్ర ఉపరితలం నుంచి 35-40 కిలోమీటర్ల లోతులో ఉంది. రాత్రివేళ ప్రకంపనలు రావడంతో తీర ప్రాంత ప్రజలు భయాందోళనకు గురయ్యారు. అయితే ఇప్పటివరకు ఎలాంటి సునామీ హెచ్చరికలు జారీ చే



**న్యూజిలాండ్ సమీపంలోని కెర్మెడెక్ దీవుల వద్ద ఆదివారం రాత్రి భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 5.7 తీవ్రత నమోదైనట్లు భూభౌతిక శాస్త్రవేత్తలు తెలిపారు. యూఎస్‌జీఎస్ ప్రకారం భూకంప కేంద్రం సముద్ర ఉపరితలం నుంచి 35–40 కిలోమీటర్ల లోతులో ఉంది. రాత్రివేళ ప్రకంపనలు రావడంతో తీర ప్రాంత ప్రజలు భయాందోళనకు గురయ్యారు.**

యలేదని అధికారులు తెలిపారు.

## ఇరాన్ అధ్యక్షుడితో ప్రధాని మోడీ భేటి

**బిష్కెక్, ఆగస్టు 31 :**
కిర్గిజిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో షాంఘై సహకార సంస్థ సదస్సు సందర్భంగా ఇరాన్ ప్రెసిడెంట్ మసూద్ పెజెష్కియన్ ను పీఎం మోడీ కలిశారు. అంతకముందు పీఎం మోడీ భారత పీఎం మోడీ, ఆర్మేనియా ప్రధాని నికోల్ పషిన్యాన్‌తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. ఇరు దేశాల అధినేతల రక్షణ రంగంలో తోడ్పాటును పరస్పరం అందింపుచ్చుకొనున్నారు. 2020లో భారత్‌అర్మేనియా రక్షణ భాగస్వామ్యం ఊపందుకుంది.



అర్మేనియా ఎటిఎజిఎస్ టోవ్డ్ ఆర్టిలరీ గన్ సిస్టమ్, మల్టీ టెర్రైన్ ఆర్టిలరీ గన్ మార్గ్ 155ఎంఎం సెల్ఫ్‌ప్రొపెల్డ్ హోవిట్జర్, ఎఎల్ఎస్ 51 డ్రోన్లు, జెన్ యాంటీడ్రోన్ సిస్టమ్ మరియు పినాకా మల్టీబ్యారెల్ రాకెట్ లాంచర్ సిస్టమ్‌లను కూడా కొనుగోలు చేసింది.

## ఒకటిన ఢిల్లీలో సీపీఐ నిరసనలు

- **ముందస్తు అనుమతులు తీసుకున్న నేతలు**

**న్యూఢిల్లీ, ఆగస్టు 31 (ఎ.ఎం.ఎస్)**
: సెప్టెంబర్ 1న ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో సీపీఐ భారీ నిరసనలకు పిలుపు నిచ్చింది. అందుకు సంబంధిత అధికారుల నుంచి ముందుస్తు అనుమతులు కూడా తీసుకుంది. ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొనకుండా యూపీలోని యోగి ప్రభుత్వం పలువురు పార్టీ నాయకులను హౌస్ అరెస్ట్ చేస్తోంది. యోగీ ప్రభుత్వ చర్యలపై సీపీఐ జనరల్ సెక్రటరీ డి.రాజా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. అన్యాయంగా తమ పార్టీ నాయకులను అరెస్ట్ చేయడం సరికాదని, నిరసనలకు తాము అనుమతి తీసుకున్నామని తెలియజేశారు. ఈ వ్యవహారంపై కేంద్ర హోం మంత్రి జోక్యం చేసుకోవాలని, తమ పార్టీ నాయకుల అక్రమ అరెస్ట్‌ల విషయంలో




తక్షణమే దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు. "ఇటువంటి చర్యలు భారత రాజ్యాంగం ప్రజలకు, వివిధ చట్టాల ద్వారా రాజకీయ పార్టీలకు కల్పించిన ప్రాథమిక హక్కులను బహిరంగంగా ఉల్లంఘించడమే కాకుండా, ఒక ప్రజాస్వామ్య దేశంలో ప్రజాస్వామ్య హక్కులను నిరాకరించడమే అవుతుంది." సీపీఐ కార్యకర్తలపై ఎలాంటి చట్టవిరుద్ధమైన, అప్రజాస్వామిక చర్యలు తీసుకోకుండా పోలీసులకు, రాష్ట్ర యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేయాలని ఆయన లేఖలో కోరారు.

## అసలైన శత్రువు ఎవరో గుర్తించండి

- **ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ విజ్ఞప్తి**
- **మహమ్మద్ ప్రవక్త జయంతి సందర్భంగా ఇస్లామిక్ దేశాలకు సూచన**
- **ఇరాన్ పౌరులు, అధికారులకు కీలక సూచనలు**

**టెహ్రాన్, ఆగస్టు 31 :**
పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమై ఆరు నెలలు పూర్తయిన సందర్భంగా.. ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ ఇస్లామిక్ ప్రపంచానికి కీలక సందేశాన్ని ఇచ్చారు. ముస్లిం దేశాలు, ముఖ్యంగా గల్ఫ్ ప్రాంత దేశాలు తమ మధ్య ఉన్న విభేదాలను పక్కనబెట్టి.. ఏకమవ్వాలని సూచించారు. నిజమైన శత్రువులు ఎవరో గుర్తించి వారికి వ్యతిరేకంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. మహమ్మద్ ప్రవక్త జయంతి వారోత్సవాలను పురస్కరించుకుని ఆయన తన అధికారిక టెలిగ్రామ్ ఖాతా ద్వారా ఈ లిఖితపూర్వక ప్రకటనను విడుదల చేశారు. ఇస్లామిక్ దేశాల మధ్య సఖ్యత, సహకారం, ఐక్యత లేకపోవడం వల్లే పశ్చిమాసియా ప్రాంతంలో నిరంతరం ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయని మొజ్తబా ఖమేనీ ఆవేదన వ్యక్తం చేశారు. ముస్లింల మధ్య ఐక్యత లేకపోవడం వల్లే పాలస్తీనా తీవ్రమైన నిస్సహాయ స్థితికి దిగజారిందని, అంతులేని వ్యథకు గురైందని పేర్కొన్నారు. "తెలిసో తెలియకో,



ఉద్దేశపూర్వకంగానో లేక అనుకోకుండానో ముస్లిం సమాజంలో ఘర్షణలకు, విభేదాలకు కారణమయ్యే ప్రతి ఒక్కరూ ఇస్లాం శత్రువుల ప్రణాళికలకే సహకరిస్తున్నారు. గల్ఫ్ దేశాలు ఇస్లాం జెండా నీడన ఐక్యంగా ఉంటే శత్రువులు వారి భూభాగాలపై కన్నేసేవారా?" అని ఆయన ప్రశ్నించారు. గల్ఫ్ పాలకులంతా తమ అసలైన శత్రువులైన అమెరికా, ఇజ్రాయెల్‌లను స్పష్టంగా గుర్తించి..వారి కుట్రలను అర్థం చేసుకుని ఎదుర్కోవాలని విజ్ఞప్తి చేశారు. కేవలం పొరుగు దేశాలకే కాకుండా.. ఇరాన్‌లోని ప్రజలు, అధికారులు కూడా తమ మధ్య ఎలాంటి విభేదాలకు తావివ్వకూడదని ఖమేనీ సూచించారు. సామాజిక సమైక్యతను దెబ్బతీసే ఏ చర్య అయినా నిషేధించదగినదని ఆయన తేల్చి చెప్పారు..వారి కుట్రలను అర్థం చేసుకుని ఎదుర్కోవాలని విజ్ఞప్తి చేశారు. కేవలం పొరుగు దేశాలకే కాకుండా.. ఇరాన్‌లోని ప్రజలు, అధికారులు కూడా తమ మధ్య ఎలాంటి విభేదాలకు తావివ్వకూడదని ఖమేనీ సూచించారు. యుద్ధం, సుదీర్ఘ ఆంక్షలు, అమెరికా నౌకాదళ దిగ్బంధం వల్ల తలనెత్తిన ఆర్థిక సంక్షోభాన్ని తట్టుకోవడానికి దేశంలో ఉత్పత్తిని పెంచాలని, ఇరాన్ ఆర్థిక వ్యవస్థలో డాలర్ వాడకాన్ని విడతలవారీగా తగ్గించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఏడాది ఫిబ్రవరి 28వ తేదీన యుద్ధ ప్రారంభంలో తండ్రి అలీ ఖమేనీ మరణించిన తర్వాత మొజ్తబా ఖమేనీ ఇరాన్ అత్యున్నత నాయకుడిగా బాధ్యతలు చేపట్టారు.

అయితే బాధ్యతలు స్వీకరించి ఆరు నెలలు గడుస్తున్నా.. ఆయన ఇప్పటి వరకు ఒక్కసారి కూడా బహిరంగంగా కనిపించలేదు. ఆయనకు సంబంధించిన ఎలాంటి ఆడియో లేదా వీడియో దృశ్యాలను అధికారులు విడుదల చేయకపోవడం గమనార్హం. యుద్ధంలో భాగంగా సౌదీ అరేబియా, యుఏఈ, జోర్డాన్, కువైట్ , ఖతార్, బహ్రెయిన్‌లలోని అమెరికా సైనిక స్థావరాలను ఇరాన్ లక్ష్యంగా చేసుకోవడంతో ఆయా దేశాలతో తీవ్ర దౌత్యపరమైన ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఆయన పంపిన ఈ లిఖితపూర్వక సందేశం ప్రాధాన్యత సంతరించుకుంది.

# వరంగల్ | ఖమ్మం | నల్లగొండ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## భూముల రీ సర్వే వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలి



**– జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**

**హనుమకొండ, ఆగస్టు 31 (వుదయం జిల్లా ప్రతినిధి) :**

జిల్లాలోని గ్రామాలలో చేపట్టిన భూ రీ సర్వే వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని భూములు కొలతలు శాఖ కార్యాలయంలో జిల్లాలోని 70 గ్రామాలలో చేపట్టిన రిసర్వే వివరాలను సాఫ్ట్వేర్ లో నమోదు చేస్తుండగా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా భూముల రీ సర్వే ను 5 దశల్లో చేపట్టిన వివరాలను భూములు, కొలతలు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నూర్ సింగ్, డీఐ సారంగపాణి తెలిపారు. రీసర్వే లో ముందుగా గ్రామ సరిహద్దు నిర్ధారణకు సర్వే, గ్రామకంఠం సరిహద్దుల సర్వే, ప్రభుత్వ కాలువలు రోడ్లు శిఖం భూముల సర్వే, ప్రభుత్వ ఆస్తులు, పాఠశాలలు, ఆసుపత్రులు, అసన్ చేసిన భూముల రీ సర్వే, పట్టాదారు భూముల రీ సర్వేను చేపట్టినట్లు కలెక్టర్ కు వివరించారు.

ఈ సర్వే కు సంబంధించి డేటాను సాఫ్ట్వేర్ లో క్షేత్రస్థాయిలో భూముల రీ సర్వే వివరాలను, ల్యాండ్ పార్సల్ మ్యాప్స్( ఎల్పిఎం) సిద్ధం చేస్తున్నారా అని కలెక్టర్ అడిగారు. రైతుల వారీగా పాలిగన్ మ్యాప్ ల నమోదు చేస్తుండగా కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... భూముల రీ సర్వే సమగ్ర వివరాలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. ఈ సందర్భంగా సర్వేయర్లు స్టాలిన్, విజయ్, సుజాత, తదితరులు ఉన్నారు.

## ఓపెన్ స్కూల్ ప్రవేశాల గడువు సెప్టెంబర్ 15 వరకు పొడిగింపు



**జనగామ, ఆగస్టు 31 (వుదయం ప్రతినిధి) :**

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (TOSS) ఆధ్వర్యంలో 2026-27 విద్యా సంవత్సరానికి ఎస్ఎస్సీ, ఇంటర్మీడియట్ కోర్సుల ప్రవేశాల గడువును నిర్ణీత ఫీజుతో సెప్టెంబర్ 15, 2026 వరకు పొడిగించినట్లు జిల్లా కలెక్టర్, విద్యా శాఖ అధికారి సందీప్ కుమార్ ఝా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. టాస్ డైరెక్టర్ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు, ఆన్లైన్ ద్వారా ప్రవేశ దరఖాస్తుల సమర్పణ, అప్లోడ్ ప్రక్రియ సెప్టెంబర్ 1 నుంచి సెప్టెంబర్ 15, 2026 వరకు కొనసాగనుంది. విద్యను మధ్యలో నిలిపివేసిన వారు, ఉద్యోగులు, గృహిణులు, ఇతర అర్హత కలిగిన అభ్యర్థులు

ఈ అవకాశాన్ని వినియోగించుకొని టాస్ ద్వారా ఎస్ఎస్సీ (లేదా) ఇంటర్మీడియట్ కోర్సుల్లో ప్రవేశాలు పొందాలని సూచించారు. ప్రవేశాలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం సమీపంలోని టాస్ అధ్యయన కేంద్రం (లేదా) జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్‌ను సంప్రదించాలని కోరారు.

## ఘనంగా సంచార జాతుల విముక్తి ఉత్సవం



**హనుమకొండ, ఆగస్టు 31 (వుదయం ప్రతినిధి) :**

జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆదేశానుసారంగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జె. రంగారెడ్డి ఆధ్వర్యంలో సంచార జాతుల విముక్తి ఉత్సవం సందర్భంగా సోమవారం హనుమకొండలోని కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు

ఈ సందర్భంగా అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే, అంబేద్కర్ చిత్రపటాలకు జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ ఎన్. రవి, తదితరులు పూలమాలలు వేశారు. అనంతరం మాట్లాడుతూ... సంచార జాతులకు సంబంధించిన సమస్యలను తెలియజేసినచో... వాటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో వివిధ బీసీ కుల సంఘ నాయకులు, సంచార జాతి నాయకులు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేసారు .ఈ కార్యక్రమంలో ఎస్. లక్ష్మణ్ , ఆర్. సంపూర్ణ, సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారులు, అడ్మినిస్ట్రేటివ్ అధికారులు, వసతి గృహ సంక్షేమ అధికారులు, బీసీ సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి



**– డి.ఆర్. ఓ. వి. రవి కుమార్.**

**ములుగు, ఆగస్టు 31 (వుదయం ప్రతినిధి) :**

ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని డి.ఆర్. ఓ. వి. రవి కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్) సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డి.ఆర్. ఓ. వి. రవి కుమార్ ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 33 దరఖాస్తులు అందగా, వాటిలో భూ సమస్యలకు సంబంధించి 14, ఇందిరమ్మ ఇండ్లకు 04, పెన్షన్లకు 02, ఇతర శాఖలకు సంబంధించినవి

13 దరఖాస్తులు ఉన్నాయి. ఈ సందర్భంగా డి.ఆర్. ఓ. వి. రవి కుమార్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపించడం జరిగిందని తెలిపారు. ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తుకు అధికారులు ప్రాధాన్యతనిస్తూ, నిర్ణీత గడువులోపు సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా

## ప్రజాసేవే పరమావధిగా సమగ్ర అభివృద్ధే లక్ష్యం



**: రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**స్థానిక కాటన్ మార్కెట్ నుండి ప్రకాశ్ నగర్ మీదుగా దంసలాపురం రోడ్డు వరకు బీటీ రోడ్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పనులకు శంకుస్థాపన**

**ఖమ్మం, వుదయం బ్యూరో ఆగస్టు- 31**

సమగ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం మంత్రి, స్థానిక ప్రకాశ్ నగర్ లో కాటన్ మార్కెట్ నుండి ప్రకాశ్ నగర్ మీదుగా ఎస్ వి ఎం స్కూల్, దంసలాపురం రోడ్డు వరకు రూ. 12 కోట్లతో నిర్మించే బీటీ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ, తనకు ప్రజాశ్రేయస్సే ముఖ్యమని, తాను ఎప్పుడూ పదవులను ఆశించలేదని, కేవలం ప్రజల ఆకాంక్షలు, ఒత్తిడి మేరకే రాజకీయాల్లో కొనసాగుతున్నానని తెలిపారు. స్వార్థ రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవ చేయడమే తన జీవిత లక్ష్యమని పేర్కొన్నారు. ఖమ్మం ప్రజలు తనపై ఉంచిన నమ్మకానికి, ఇచ్చిన ఆదరణకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, అభివృద్ధి రూపంలో ఆ రుణం తీర్చుకుంటానని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. వ్యవసాయ శాఖ మంత్రిగా రాష్ట్రంలోని లక్షలాది మంది రైతులు, రైతు కూలీల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. ఖమ్మం నియోజకవర్గానికి అవసరమైన విద్యా, వైద్య, రహదారుల నిర్మాణంతో పాటు మౌళిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. నియోజకవర్గ ప్రజలు కోరిన, తన దృష్టికి వచ్చిన ప్రతీ సమస్యను పరిష్కరిస్తానని మంత్రి తెలిపారు. రాజకీయ వర్గాలు, కులమతాలకు అతీతంగా ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ అందరి సహకారంతో ఖమ్మం రూపురేఖలు మారుస్తామని మంత్రి అన్నారు. ఖమ్మం పట్టణాన్ని అన్ని రంగాల్లో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపడమే తమ ఏకైక కోరిక అని, నియోజకవర్గంలో రవాణా, తాగునీరు, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్ తర్వాత ఆ స్థాయిలో వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణం ఖమ్మమేనని తెలిపారు. పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా, వ్యక్తిగతంగా అభివృద్ధి చెందేలా మౌళిక వసతులు కల్పిస్తామన్నారు. ప్రజలందరూ అంగీకరిస్తే 100 సంవత్సరాల భవిష్యత్తు అవసరాలకు సరిపడేలా రోడ్ల వెడల్పు, అభివృద్ధి బాధ్యతను తాను తీసుకుంటానని మంత్రి అన్నారు.

ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## విముక్త జాతుల అభ్యున్నతికి ప్రాధాన్యమివ్వాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**గ్రామ స్థాయిలో సమస్యలను గుర్తించి నివేదికలు సిద్ధం చేయండి - అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు**

**సూర్యాపేట, ఆగస్టు 31: వుదయం ప్రతినిధి**

సమాజంలో అత్యంత వెనుకబడిన విముక్త జాతుల సమగ్ర అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన విముక్త జాతుల దినోత్సవ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చారిత్రక కారణాల వల్ల తీవ్ర అణచివేతకు గురైన ఈ వర్గాలకు సామాజిక భద్రతతో పాటు ఆర్థిక పరిపుష్టి కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. బ్రిటిష్ పాలనా కాలంలో ప్రవేశపెట్టిన 'క్రిమినల్ ట్రైబ్స్ యాక్ట్' వల్ల కొన్ని వీర కమ్యూనిటీలు తీవ్ర అన్యాయానికి గురయ్యాయని కలెక్టర్ పేర్కొన్నారు. పుట్టుకతోనే నేరస్తులుగా ముద్ర వేసి సమాజానికి దూరం చేసిన ఆనాటి దురాచారాలు వారి అభివృద్ధికి పెద్ద ఆటంకంగా మారాయన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం ఆ చట్టం రద్దయినప్పటికీ, నేటికీ ఆ వర్గాలు అనేక రకాలుగా వెనుకబడి ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా స్థాయిలో వారికి తగిన గుర్తింపు కార్డులు, రేషన్ కార్డులు, గృహ వసతి కల్పించడం ద్వారా వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపాల్సిన అవసరం ఉందన్నారు.

**క్షేత్రస్థాయి నుంచి కార్యాచరణ:**

విముక్త జాతుల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి గ్రామీణ స్థాయి నుంచి సమగ్ర సమాచారాన్ని సేకరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు (ఎంపీడీఓలు), డీఎల్పీఓలు, పంచాయతీ కార్యదర్శులను భాగస్వామ్యం చేసి గ్రామాల్లో లోపాలు, అవసరాలను గుర్తించాలన్నారు ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద అర్హులైన వారికి విడతల వారీగా లబ్ధి చేకూర్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.

**ప్రజాప్రతినిధుల సామాజిక బాధ్యత ప్రశంసనీయం:**

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, జడ్పీ సీఈఓ శిరీష, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి విశాల్, మాజీ శాసనసభ్యులు దోసపాటి గోపాల్, కౌన్సిలర్ ఊరా రామ్మూర్తి, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్, యాదవ సంఘం నాయకులు కోడి లింగయ్య, పూసల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, బహుజన మహాసభ సంఘం నుండి వీరబోయిన వెంకట్ యాదవ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర బాధ్యులు చిన్న శ్రీరాములు, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ సామాజిక వర్గాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పేదల గుడిసెలు కూల్చిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి



**మితిమీరిపోతున్న భూకబ్జాదారుల ఆగడాలు, ప్రభుత్వ భూములను కాపాడాలని నర్సంపేట ఆర్డీవోకు ఎంసిపిఐ(యు) నేతల వినతి.**

**వరంగల్ జిల్లా నర్సంపేట వుదయం ప్రతినిధి ఆగస్టు 31.**

నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని మాదన్నపేట రోడ్డులో సర్వేనెంబర్ 111/1/70 లో గత ఐదేళ్లుగా నిరుపేద ఒంటరి మహిళలు వేసుకున్న గుడిసెలను కూల్చిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలనోసం ఆర్డీవోకి ఎంసిపిఐ (యు) నేతలు వినతిపత్రం అందజేశారు. అనంతరం

పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు ప్రభుత్వ అసైన్డ్ భూముల్లో క్రయ విక్రయాలు జరుపుతూ ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని కోట్లాది రూపాయల వ్యాపారం చేస్తున్నారని నర్సంపేటలో భూకబ్జా దారుల రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆగడాలు మితిమీరిపోతున్నాయన్నారు.

పేదలను నిరాశ్రయులు చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వ అసైన్డ్ భూములపై విచారణ జరపాలన్నారు. అన్యాక్రాంతమవుతున్న కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులు కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కొత్తకొండ రాజమౌళి ,జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం, కలకోట్ల యాదగిరి కర్నే సాంబయ్య, కేశెట్టి శ్రీనివాస్ భైరబోయిన నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**అండగా నిలిచిన 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి.**

పరకాల, ఆగస్టు 31 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణానికి చెందిన జర్నలిస్ట్ ఓదెల శివకుమార్ తండ్రి బిక్షపతి ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి పరామర్శించి అండగా నిలిచారు. తనవంతు సహాయంగా 50 కిలోల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులను అందజేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ పూర్ణచారి మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. జర్నలిస్టులు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కష్టకాలంలో అందించే చిన్నపాటి సహాయం సైతం బాధిత కుటుంబానికి ఎంతో ధైర్యాన్ని ఇస్తుందని తెలిపారు. తమ కుటుంబానికి అండగా నిలిచిన కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారికి జర్నలిస్ట్ శివకుమార్, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో మరాఠి నర్సింగ్, ఘంటారావం రవీందర్, క్యాతం రమేష్, విజయేందర్‌తో పాటు స్థానికులు పాల్గొన్నారు

## డబుల్ బెడ్రూం ఇళ్లను ఘనంగా ప్రారంభించి అందజేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**యాదాద్రి భువనగిరి,ఆగస్టు 31 (వుదయం జిల్లా ప్రతినిధి) :**

భువనగిరి పట్టణం సింగనగూడెంలో గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్రూం ఇళ్లను భువనగిరి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పూర్తి చేసి ఆదివారం ఘనంగా ప్రారంభించి లబ్ధిదారులకు అందజేశారు. భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగెళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ గారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని భువనగిరి ఎమ్మెల్యే గౌరవనీయులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు, మున్సిపల్ చైర్మన్ తంగెళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ గారు, జాయింట్ కలెక్టర్ గౌరవనీయులు భాస్కర్ రావు గారు కలిసి ఘనంగా ప్రారంభించి లబ్ధిదారులకు ఇళ్లను అందజేశారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇళ్లను అసంపూర్తిగా వదిలేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వాటిని పూర్తి చేసి అర్హులైన పేదలకు అందజేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. చైర్మన్ తంగెళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గారి చొరవ, కృషి వల్లనే సింగనగూడెం డబుల్ బెడ్రూం ఇళ్లు పూర్తయ్యాయని, భువనగిరి పట్టణ అభివృద్ధికి ఎమ్మెల్యే గారి సహకారంతో ముందుకు వెళ్తామని, పేదల సొంతింటి కలను నెరవేర్చడంలో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని అన్నారు.జేసీ భాస్కర్ రావు గారు మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అర్హులైన లబ్ధిదారులందరికీ పారదర్శకంగా ఇళ్లను అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ తంగెళ్లపల్లి రవికుమార్ గారు, మున్సిపల్ కమిషనర్ చంద్రప్రకాష్ రెడ్డి గారు, గ్రంథాలయ చైర్మన్ ఆవేస్ చిస్తి గారు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మాజీ చైర్మన్లు, పట్టణ కాంగ్రెస్ మరియు మండల కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది, రెవెన్యూ అధికారులు, గృహ నిర్మాణ శాఖ అధికారులు, లబ్ధిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఆశ్రమ పాఠశాల పనులు నిలిపివేయాలి పి.ఓ కు ఫిర్యాదు



**జయశంకర్ భూపాలపల్లి ఆగస్టు 31(వుదయం జిల్లా ప్రతినిధి)**

మేడిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో చేపట్టిన పనులను తక్షణమే నిలిపివేసి, మళ్లీ గ్రామసభ ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం వీడీసీ కమిటీని ఎన్నుకోవాలని కోరుతూ మాజీ సర్పంచ్ చింతల సుధాకర్, అప్పాల భూమేష్ యాదవ్, ఎటునాగారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కు ఫిర్యాదు చేసినట్లు వారు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు గ్రామసభలో చర్చించకుండా, వార్డు సభ్యులకు సమాచారం ఇవ్వకుండా వీడీసీ తీర్మానాలు చేశారు

అని గ్రామానికి సంబంధం లేని వ్యక్తి ని వీడీసీ కమిటీలో ఎలా నియమించారో విచారించాలి అని ఓ నాయకురాలి భర్తకు సంబంధించిన కుటుంబ సభ్యులు బంధువులు,

పంచాయతీ సిబ్బంది పేర్లు తీర్మానాల్లో ఉండటంపై విచారణ చేయాలి అని వీడీసీ సభ్యుల సంతకాల పై అనుమానాలు ఉన్నందున అసలు రికార్డులను పరిశీలించి నిజానిజాలు తేల్చాలి, అవసరమైతే ఫోరెన్సిక్ పరీక్ష నిర్వహించాలి అని ప్రస్తుత వీడీసీ ని రద్దు చేసి, మళ్లీ గ్రామసభ నిర్వహించి గ్రామ ప్రజల సమక్షంలో కొత్త వీడీసీ కమిటీని నిబంధనల ప్రకారం ఎన్నుకునే వరకు ఆశ్రమ పాఠశాల పనులను నిలిపివేయాలని తీర్మానాలు తప్పుడు లేదా నకిలీవిగా తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు పి.ఓ కు ఫిర్యాదు చేసినట్లు ప్రకటనలో వెల్లడించారు.

## డెమో అశోక్‌రెడ్డి సేవలు చిరస్మరణీయం



**– డీఎంహెచ్ఓ డా. అప్పయ్య**

**హనుమకొండ టౌన్, ఆగస్టు 31(వుదయం జిల్లా ప్రతినిధి) :**

వైద్య ఆరోగ్య శాఖలో 41 సంవత్సరాల పాటు సుదీర్ఘ, అంకితభావంతో కూడిన సేవలు అందించిన హనుమకొండ జిల్లా విస్తరణ, మీడియా అధికారి (DEMO) వేముల అశోక్‌రెడ్డి సేవలు చిరస్మరణీయమని డీఎంహెచ్ఓ డా. అప్పయ్య కొనియాడారు. పదవీ విరమణ పొందిన అశోక్‌రెడ్డి వీడ్కోలు సన్మాన కార్యక్రమం డీఎంహెచ్ఓ అధ్యక్షతన ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా డా. అప్పయ్య మాట్లాడుతూ సమాచారంవిద్యకమ్యూనికేషన్ ద్వారా ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడంలో, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సఫలం చేయడంలో అశోక్‌రెడ్డి కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జగన్మోహన్‌రావు మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం, రాష్ట్ర అవతరణ దినోత్సవాల వేళ సృజనాత్మక శకటాల (Tableau) రూపకల్పనలో ఆయన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.

టీజీవో హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఆకవరపు శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ 41 ఏళ్ల పాటు ప్రజారోగ్య విభాగానికి సేవలు అందించడం విశేషమన్నారు.

అనంతరం అశోక్‌రెడ్డిని అధికారుల సమక్షంలో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డీఎంహెచ్ఓ డా. సిహెచ్. రాజారెడ్డి, అదనపు డీఎంహెచ్ఓ డా. మదన్‌మోహన్, టీబీ ఆస్పత్రి ఆర్ఎంఓ డా. వెంకటరమణ, డా. కృష్ణారావు, డా. రజిత, రిటైర్డ్ జేడీ జయకుమార్, హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ల నాయకులు నవాజ్‌ఖాన్, కొప్పు ప్రసాద్, కిరణ్, ఏపీ సంఘ ప్రతినిధులు నాగేశ్వరరావు, మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

## 43 ఏళ్ల సుదీర్ఘ సేవకు వీడ్కోలు



**సింగరేణి హెడ్ ఓవర్‌మెన్‌గా కోల గురుమూర్తి పదవీ విరమణ**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 31 (వుదయం ప్రతినిధి)**

సింగరేణి సంస్థలో 43 సంవత్సరాల సుదీర్ఘ సేవను విజయవంతంగా పూర్తి చేసుకుని శ్రీ కోల గురుమూర్తి శనివారం పదవీ విరమణ చేశారు. బదిలీ వర్కర్‌గా 12101982న ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించిన ఆయన అంచెలంచెలుగా ఎదిగి హెడ్ ఓవర్‌మెన్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూ 31082026న పదవీ విరమణ చేశారు.నాలుగు దశాబ్దాలకు పైగా సాగిన తన ఉద్యోగ ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ, కుటుంబ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తూ, వృత్తిపట్ల నిజాయితీ, నిబద్ధత, అంకితభావంతో సేవలందించారు. సింగరేణి సంస్థకు ఆయన అందించిన సేవలు, కష్టపడి పనిచేసిన తీరు సహచర ఉద్యోగులకు స్ఫూర్తిదాయకంగా నిలిచాయి.

పదవీ విరమణ సందర్భంగా సహచరులు, కుటుంబ సభ్యులు, సన్నిహితులు కోల గురుమూర్తికి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగ జీవితానికి మాత్రమే విరామం లభించిందని, ఇకపై కుటుంబ సభ్యులతో ఆరోగ్యంగా, ఆనందంగా, ప్రశాంతంగా మరెన్నో సంవత్సరాలు గడపాలని ఆకాంక్షించారు.

## మున్సిపల్ కార్పొరేషన్ 48 వార్డులను అభివృద్ధి చేయడమే నా లక్ష్యం



**నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి**

**నల్గొండ జిల్లా వుదయం ప్రతినిధి ఆగస్టు 31**

నేడు నలగొండ మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో

నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని అన్ని వార్డుల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి అన్నారు ఈరోజు జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ ..ఎన్నికల వరకే పార్టీలు అని ఆ తర్వాత పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. తనుకు ఏ డివిజన్ పై వివక్షత లేదని అన్ని డివిజన్ లను అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతిరోజు ఒక వార్డును సందర్శించి ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు కార్పొరేషన్ లో అన్ని డివిజన్లలో వందల రూపాయలతో మిగిలిన సిసి రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు జరుగుతున్నాయన్నారు. తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారుడివిజన్ లలో ఏ సమస్యలు ఉన్నా సమావేశం దృష్టికి, తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడం జరుగుతుందని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు డిప్యూటీ మేయర్ వివిధ కార్పొరేటర్లు ప్రభుత్వ ఉద్యోగులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## పి హెచ్ సి ని తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ డా. బి. రాజా రెడ్డి



**వరంగల్, ఆగస్టు 31 (వుదయం ప్రతినిధి) :**

దుగ్గొండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. రాజా రెడ్డి వైద్య సేవలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న వైద్య సేవలు, రికార్డులు, రిజిస్టర్లు మరియు సంబంధిత ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై సిబ్బందితో వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను సమయానికి అందించాలని, అన్ని ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని డా. రాజా రెడ్డి సూచించారు. సిబ్బంది విధులకు నిర్ణీత సమయానికి హాజరై, పని వేళలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు.రికార్డులు, రిజిస్టర్లను ఎప్పటికప్పుడు సక్రమంగా, పూర్తి వివరాలతో నిర్వహించాలని, సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సేవలను నిరంతరం పర్యవేక్షించాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా. సజిదా, స్థానిక వైద్య అధికారులు కిరణ్ కుమార్, డా. రాకేష్, వైద్య సిబ్బంది

# కరీంనగర్ |అదిలాబాద్ | నిజామాబాద్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఉచిత నేత్ర పరీక్షల క్యాంపు

**కామారెడ్డి, ఆగస్టు 31 (ఉదయం ప్రతినిధి):**



తెలంగాణా ప్రభుత్వ ఆదేశాల మేరకు కంటి దానంపై ప్రజల్లో అవగాహన పెంచడం, స్వచ్ఛంద నేత్రదాన ప్రతిజ్ఞ లను ప్రోత్సహించడం, కార్నియల్ దానానికి సంబంధించిన అపోహలను, మూఢనమ్మకాలను తొలగించే లక్ష్యం తో 25 ఆగస్టు నుండి 8 సెప్టెంబర్ 2026 వరకు తెలంగాణ వ్యాప్తంగా 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా వైద్య & ఆరోగ్య శాఖ కామారెడ్డీ అధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. సమాజంలో నేత్ర ఆరోగ్యంపై అవగాహన పెంచడం, దృష్టి సమస్యలతో బాధ పడుతున్న వారికి వైద్య సహాయం అందించే లక్ష్యంతో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఉచిత నేత్ర పరీక్షల క్యాంప్, అవగాహన సదస్సు, నేత్ర దాన ప్రతిజ్ఞ ప్రచారం కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది, కలెక్టరేట్ కు వచ్చే సాధారణ ప్రజలందరికీ ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి తగిన సలహాలు, సూచనలు అందించారు. నేత్ర దానం యొక్క ప్రాముఖ్యతపై ప్రతిజ్ఞ చేయించారు. నిపుణులైన నేత్ర వైద్య నిపుణుల ద్వారా కలెక్టరేట్ సిబ్బందికి, ప్రజలకు కంప్యూటరీకృత నేత్ర పరీక్షలు నిర్వహించారు. ఇట్టి శిబిరంలో 175 మందికి కంటి పరీక్షలు చేయడం జరిగింది. 113 మందికి కంటి అద్దాలు పంపిణి చేయడం జరిగింది. దైనందిన జీవితంలో కంటి చూపును సంరక్షించుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, డిజిటల్ స్క్రీన్ల వల్ల కలిగే కంటి అలసటను నివారించే మార్గాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. అంధత్వాన్ని నివారించడంలో నేత్రదానం యొక్క ప్రాముఖ్యతను వివరించి, జిల్లా అధికారుల చేత ఉద్యోగులు పలువురిచే నేత్ర దాన ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.వెంకటి, ఆప్థాల్మిక్ ఆఫీసర్లు రవిందర్, హరికిషన్, వైద్యులు డా.మారుతి బాబు, డా.సంతోష్, ఆశాలు, ఏ.ఎన్.ఎం.లు, జిల్లా స్థాయి అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, కలెక్టరేట్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని ఈ శిబిరాన్ని విజయవంతం చేశారు.

## 22ఏ భూముల విషయంలో ఆధారాలతోనే నిర్ణయాలు తీసుకోవాలి : కలెక్టర్

**పెద్దపల్లి ఆగస్టు 31 (ఉదయం ప్రతినిధి)**



22ఏ నిషేధిత భూములకు సంబంధించిన వ్యవహారాల్లో పూర్తి ఆధారాలు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం మాత్రమే నిర్ణయాలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములుతో కలిసి 22ఏ నిషేధిత భూముల జాబితాపై రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 22ఏ భూముల కు సంబంధించి రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వస్తున్న ఫిర్యాదులు, భూముల రికార్డుల పరిశీలన, జాబితాలో చేర్చడం, తొలగింపు ప్రక్రియ తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ఏదైనా ప్రైవేట్ భూమి పొరపాటున 22ఏ నిషేధిత జాబితాలో నమోదైనట్లు నిర్ధారణ అయితే, సర్వే నంబర్ వారీగా డీలీటెడ్ లిస్ట్ రూపొందించి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. 22ఏ జాబితాలో భూములను చేర్చే సమయంలో అనుసరించే విధానాన్నే తొలగింపు ప్రక్రియలోనూ పాటించాలని సూచించారు. తొల గించే ప్రతి సర్వే నంబర్‌కు నిర్దిష్ట కారణాలు, స్పష్టమైన రిమార్క్స్ తప్పని సరిగా నమోదుచేయాలనిఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 22ఏ సమస్యలను పారదర్శకంగా,వేగంగాపరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. 22ఏ భూములకు సంబంధించిన ఫిర్యాదులపై అధికారులు సమన్వయంతో పనిచేసి, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం మాత్రమే నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్డీఓ గంగయ్య, తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురిలో పర్యావరణ ముప్వ గోదావరి చెంత చెత్తకుప్పలా....

**ధర్మపురి ఆగస్ట్31(ఉదయం ప్రతినిధి):**

**డ్రైనేజి క్లోజింగ్ పోయింట్ల వద్ద చెత్త నిల్వలు...**

**స్వచ్ఛ గోదావరి పేరిట అంతా డ్రామా**

**డంపింగ్ సమస్యను పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం**

**బీఆర్ఎస్ నాయకులు**



ధర్మపురి పుణ్యక్షేత్రంలో పవిత్ర గోదావరి నది పరిరక్షణ గాలికూడుతోందని,నది తీరాన ఇష్టానుసారంగా చెత్తాచెదారం డంప్ చేస్తూ పర్యావరణానికి తీవ్ర ముప్పు తలపెడుతున్నారని బీఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లవుతున్నా ఇప్పటివరకు మున్సిపాలిటీకి సరైన డంపింగ్ యార్డును కేటాయించలేకపోవడం వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు. సోమవా రం ధర్మపురి పట్టణ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గోదావరి తీరంలోని చెత్త డంపింగ్ ప్రదేశాన్ని నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, మండల కన్వీనర్ అయ్యోరి రాజేష్ కుమార్, సీనియర్ నాయకుడు సంగి శేఖర్ విలేకరులతో మాట్లాడుతూ స్వచ్ఛ గోదావరిని తయారు చేశామని గొప్పలు చెప్పుకుంటున్న పాలకులకు, ఈ డంపింగ్ సమస్య కళ్ల ముందు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. గత రెండు రోజులుగా జేసీబీలతో చెత్తను గోదావరి వైపునకు నెడుతున్నారని, ఒక భారీ వర్షం పడితే ఈ చెత్తంతా నేరుగా నదిలోనే కలిసిపోయే ప్రమా దముందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది మున్సిపాలిటీ సిబ్బంది పనా లేక పుష్కరాల అభివృద్ధి పనుల పేరిట ఎవరైనా చేస్తున్నారా అనేది అంతుచి క్కడం లేదన్నారు.అభివృద్ధి పనుల్లో భాగంగా చేస్తే అక్కడి చెత్తను వేరే ప్రాంతానికి తరలించాలి కానీ,గోదావ రిలోకి చేరేలా చేయడం ఏమిటని నిలదీశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సుమారు రూ.8 కోట్ల వ్యయంతో గోదావరిలో మురికి నీరు కలవకుండా నిర్మించిన మహా డ్రైనేజీ క్లోజింగ్ పాయింట్ వద్దే ఈ చెత్తను వేయడం వల్ల డ్రైనేజీ మూసుకుపోయి మురికి నీరు నిలిచిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.గత ప్రభుత్వ హయాంలోనే ధర్మపురి మున్సిపాలిటీ చెత్త నిర్వహణ కోసం మూడు ప్రదేశా లను గుర్తించి, జీవో కాపీలను కూడా అందించినట్లు వారు గుర్తుచేశారు. ఇప్పటికైనా ఆ స్థలాల్లోనే డంపింగ్ ఏర్పాటు చేసి గోదావరిని రక్షించాలని డిమాండ్ చేశారు. నది తీరాన చెత్త వేయడం వల్ల పక్కనే ఉన్న బోయవాడ ప్రజలతో పాటు సివిల్ ఆసుపత్రికి వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,మున్సిపల్ అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ బండారి రంజిత్, చిలువేరి శ్యామ్ సుందర్, చిర్నెని నర్సయ్య, చుక్క రవి, పెరుమాండ్ల ఎల్లగౌడ్, బాకీ శేఖర్, జెట్టి రాజన్న, అనందాసు శ్రీని వాస్,కళ్లెం రాజిరెడ్డి,మూటపెల్లి లడ్డు, మొలుగూరి ప్రశాంత్, అంబటి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశంకు ఘన స్వాగతం పలికిన కొత్తపల్లి బీజేపీ నాయకులు

**కరీంనగర్ ఆగస్టు 31 (ఉదయం ప్రతినిధి):**



బీజేపీ రాష్ట్ర పార్టీ సమావేశం నిమిత్తం హైదరాబాద్‌కు బయలుదేరిన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశంకు కొత్తపల్లి మండల బీజేపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొట్టమొదటిసారిగా కొత్తపల్లి గ్రామానికి విచ్చేసిన సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలోని బూత్ అధ్యక్షులు, పోలింగ్ బూత్ బాధ్యులు, కార్యకర్తలతో సమావేశమైన జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం పార్టీ కార్యక్రమాలు, సంస్థాగత బలోపేతంపై చర్చించి శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సంఘ నరేష్ ,బీజేపీ తిమ్మాపూర్ మండల మాజీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి, జిల్లా నాయకులు గుంజేటి శివకుమార్, బీజేవైఎం మండల అధ్యక్షులు గడ్డం అరుణ్, కొత్తపల్లి గ్రామ బూత్ అధ్యక్షులు మార్క శ్రీనివాస్ బీఎల్-2 బాధ్యులు గడ్డం లక్ష్మణ్, మార్క శ్రీకాంత్, జెల్ల విజయ్, నోముల మల్లేష్, దుంబాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి



**మంచిర్యాల /రామకృష్ణాపూర్/ఆగస్టు 31 (ఉదయం ప్రతినిధి)**

రామకృష్ణాపూర్ పట్టణ పోలీస్‌స్టేషన్‌ను బెల్లంపల్లి ఏసీపీ కిరణ్‌కుమార్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌కు చేరుకున్న ఆయన ముందుగా పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ ఆవరణను పరిశుభ్రంగా, పచ్చదనంతో ఉంచాలని సూచిస్తూ మొక్కలు నాటారు.అనంతరం పోలీస్‌స్టేషన్‌లోని పెండింగ్ కేసుల ఫైళ్లు, రికార్డులు, కంప్యూటర్ వ్యవస్థ పనితీరు, సీసీ కెమెరాల పనితీరును ఏసీపీ క్షుణ్ణంగా పరిశీలించారు. పట్టణంలో నమోదైన పలు కేసులపురోగతిపై సీఐ పర్స రమేష్, ఎస్ఐ జాడి శ్రీధర్‌తో చర్చించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రజలకు మెరుగైన సేవలిందించాలని సిబ్బందికి సూచించారు. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఇన్‌చార్జి నరసయ్య, హెడ్ కానిస్టేబుళ్లు జంగు,వెంకటేశ్వర్లు, అఖిల్‌రెడ్డి, సునీల్‌కుమార్, సీసీటీఎన్ ఎస్ సిబ్బంది బాలకృష్ణ, సాయికృష్ణ, మహిళా కానిస్టేబుల్ రమ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లతో పేదల జీవితాల్లో వెలుగులు

**- మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్‌రెడ్డి**



**ఆదిలాబాద్, ఆగస్టు 31 (ఉదయం ప్రతినిధి):**

పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం పేద కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపుతోందని ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సొంత ఇల్లు సమకూరడంతో పేద కుటుంబాల్లో ఆనందం, భరోసా పెరుగుతుందని పేర్కొన్నారు.తాంసి మండలంలోని వడ్డాడి గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాల కార్యక్రమానికి శ్రీకాంత్‌రెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నూతనంగా గృహప్రవేశం చేసిన లబ్ధిదారులను వారు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అనుముల సువర్ణ, రాజు, అరుగుల సురేఖ–ఆశన్న నిర్మించనున్న ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ చేశారు.ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధిదారులు నాణ్యమైన ఇళ్లను నిర్మించుకోవాలని శ్రీకాంత్‌రెడ్డి సూచించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి జిల్లా ఎస్పీ నితికా పంత్



**ఆసిఫాబాద్, (ఉదయం ప్రతినిధి)**

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటికి చట్టపరమైన పరిష్కారం అందించాలనే ఉద్దేశంతో జిల్లా ఎస్పీ నితికా పంత్ ఐపీఎస్ గారి ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎస్పీకి నేరుగా వివరించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఎస్పీ సావధానంగా విని, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల ఫిర్యాదులపై నిర్లక్ష్యం లేకుండా, నిర్ణీత సమయంలో చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులకు సూచించారు. బాధితులకు న్యాయం జరిగేలా ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతతో పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖ అందిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.

## జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు...

**జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్**



**జగిత్యాల ఆగస్టు 31 (ఉదయం ప్రతినిధి)**

శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (సెప్టెంబర్ 1వ తేది నుండి 30వ తేది వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్ తెలిపారు దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు రాస్తా రోకోలు నిరసనలు ర్యాలిలు పబ్లిక్ మీటింగ్ లు సభలు సమావేశాలు నిర్వహించరాదని నిబంధనలకు విరుద్దిదంగా డిజే వినియోగించరాదని తెలిపారు శాతిభ ద్రత ల కు భంగం కలిగించే విధంగా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు

## వృద్ధాప్యంలో 'ప్రణామ్' ఆసరా

**- వృద్ధులతో కలిసి అల్పాహారం చేసిన కలెక్టర్**

**ఆదిలాబాద్, ఆగస్టు 31 (ఉదయం ప్రతినిధి):**



వృద్ధాప్యంలో ఒంటరితనానికి దూరంగా ఆహ్లాదకర వాతావరణంలో సమయం గడిపేందుకు 'ప్రణామ్' డే కేర్ సెంటర్లు చక్కటి వేదికగా నిలుస్తున్నాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. వయోవృద్ధులకు సాంత్వన, మానసిక ఉల్లాసం కల్పించడంతో పాటు సామాజిక భద్రతను అందించడమే 'ప్రణామ్' కేంద్రాల లక్ష్యమని తెలిపారు. వృద్ధులంతా ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని 'ప్రణామ్' వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌లో కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ రాజర్షి షా కేంద్రంలోని వసతులను పరిశీలించి, వృద్ధులకు అందుతున్న సేవలు, కల్పించిన సౌకర్యాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ స్వయంగా వృద్ధులకు అల్పాహారం వడ్డించి, వారితో కలిసి అల్పాహారం చేశారు. వృద్ధులతో ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. తమతో కలిసి కూర్చొని ఆప్యాయంగా మాట్లాడిన కలెక్టర్‌కు సీనియర్ సిటిజన్లు కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ.. మారుతున్న జీవన విధానం నేపథ్యంలో వయోవృద్ధులు ఒంటరితనానికి గురికాకుండా పగటి సమయంలో ఆహ్లాదకర వాతావరణంలో గడిపేందుకు 'ప్రణామ్' డే కేర్ సెంటర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. వృద్ధులకు అవసరమైన ప్రాథమిక సదుపాయాలతో పాటు మానసిక ప్రశాంతత, సామాజిక భద్రత కల్పించడమే కేంద్రాల ప్రధాన ఉద్దేశమని వివరించారు.కేంద్రంలో అందిస్తున్న రోజువారీ ఆరోగ్య పర్యవేక్షణ, వినోద కార్యక్రమాలు, పరస్పర ఆత్మీయత వంటి సేవలు వృద్ధుల్లో మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న సేవలను అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి మిల్కా, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సీనియర్ సిటిజన్లు తదితరులు పాల్గొన్నారు.

## సంచార తెగల అభ్యున్నతికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**నిర్మల్ జిల్లా 31 ఆగస్ట్ 2026 (ఉదయం ప్రతినిధి)**

**అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్**

జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంచార జాతుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వెనుకబడిన సంచార, విముక్త తెగల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. సంచార జాతుల పిల్లలకు నాణ్యమైన విద్యనందించడంతో పాటు యువతకు స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వాలు అందించే పథకాలను వినియోగించుకోవాలని తెలిపారు. సంచార జాతుల సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ సమాజంలో వారి ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాథోడ్ రమేష్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు

**సిరిసిల్ల, ఆగస్టు 31 (ఉదయం ప్రతినిధి):**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ఐడీఓసీ ప్రజావాణికి 162 దరఖాస్తులు**

ప్రజావాణిలో ప్రజలు సమర్పించే అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆమె ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 162 అర్జీలు అందగా.. వాటిని సంబంధిత శాఖల అధికారులకు పంపి సకాలంలో పరిష్కరించాలని సూచించారు, ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని, ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.

**ఆర్డీఓ కార్యాలయాల్లో 8 అర్జీలు...**

సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో నాలుగు దరఖాస్తులు వచ్చాయి. వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలోనూ నాలుగు అర్జీలు అందాయి. సంబంధిత శాఖల అధికారులకు వాటిని అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు.

**మండలాల్లోనూ స్వీకరణ..**

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీఓ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి నిర్వహించారు. ఎంపీడీఓలు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మండలాల వారీగా దరఖాస్తులు: బోయినపల్లి 7, చందుర్తి 0, ఇల్లంతకుంట 8, గంభీరావుపేట 10, కోనరావుపేట 8, ముస్తాబాద్ 20, రుద్రంగి 0, తంగళ్లపల్లి 12, వీర్నపల్లి 7, వేములవాడ అర్బన్ 6, వేములవాడ రూరల్ 4, ఎల్లారెడ్డిపేట 8 చొప్పున దరఖాస్తులు వచ్చాయి. ఐడీఓసీ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, జడ్పీ సీఈవో వెంకట మాధవరావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలి

**నిజామాబాద్, ఆగస్ట్ 31:ఇందూరు:**

**సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్...**

ప్రభుత్వాసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. నగరంలోని సుభాష్ నగర్ లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సీఎంఆర్ఎఫ్ నిధులను కేవలం 20 శాతం మాత్రమే చెల్లిస్తున్నారని, వీటిని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆరోగ్య సమస్యలు ఉన్న పేదలు తమ కార్యాలయంలో సంప్రదిస్తే ప్రభుత్వాసుపత్రికి రిఫర్ చేస్తామన్నారు. ఉత్తమ చికిత్స అందేలా చూస్తామన్నారు. అలాగే హైదరాబాదులోని బీబీ నగర్ లో గల ఏయిమ్స్ లో అత్యాధునిక వైద్య సేవలు ఉన్నాయని గుర్తు చేశారు. అలాగే నిమ్స్ లో చికిత్స పొందే వారికి తన ద్వారా ఎల్ఓసి అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కూడా రెండు టిమ్స్ ఆసుపత్రులు నిర్మించారన్నారు. వారి సేవలను కూడా వినియోగించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్ లు మఠం పవన్, రాజేందర్, విజయ మల్లేష్ యాదవ్, కల్పే అర్చనా చిరంజీవి, సీనియర్ నాయకులు ఇప్పకాయల కిషోర్, మాస్టర్ శంకర్, స్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# మహబూబ్ నగర్ | మెదక్ - ఉమ్మడి జిల్లాల వార్తలు



## పాంబండ గ్రామదేవత జరిగేలమ్మకు బోనాలు

- సర్పంచ్ నాయిని సమత వేణుగోపాల్ రెడ్డి....

వుదయం న్యూస్
శివ్వంపేట ఆగస్టు 30....

మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని పాంబండ గ్రామంలో బోనాల పండగ,శ్రావణ మాసంలో పాంబండ గ్రామదేవత శ్రీ గరిగేలమ్మ కు నేడు గ్రామంలో ప్రతి ఏటమాది రిదిని ఘనంగా గరిగేలమ్మ దేవతకు బోనాలు సమర్పించారు. అనంతరం గ్రామ సర్పంచ్ పెద్దలు మాట్లాడుతూ. మంగ్రమములో ప్రతి ఏట మాదిరిగానే శ్రావణమాసం ఆదివారం రోజున భక్తి శ్రద్ధలతో పూజలు. బోనాలు. అమ్మవా రి మొక్కులు సమర్పించుకుంటాము. గరిగేలమ్మ అనే పదానికి ఎంతగానో విశిష్టమైన స్థానం ఉంది. ఇది ప్రధానం గా పెళ్లి తంతులో వాడే గరిగె ముంత (కుండ) రూపంలోకొన్ని ప్రాంతాల్లో గ్రామ దేవతగా పూజిస్తారు. వివాహ వేడుకలు గౌరి దేవి ప్రతీకగా. ఈ గరిగె ముంతను పూజించడం సాక్షాత్ గౌరీ దేవిని పూజించడంతో సమానమని భావిస్తారు. ఈ దేవతను పాంబండ గ్రామదేవత గా ప్రతి ఏట శ్రావణ మాసంలో పూజలు బోనాలు అమ్మకు సమర్పిస్తామని.వారు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీపై గ్రామసభ



మెదక్ జిల్లా వుదయం

నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో సోమవారం వి.బి.జి. రామ్ ఉపాధి హామీ పథకం అమలు తీరు, పథకం ద్వారా కలిగే ప్రయోజనాలపై గ్రామసభ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఉపాధి హామీ పథకం ఉద్దేశాలు, గ్రామస్తులకు కలిగే ప్రయోజనాలను అధికారులు వివరించారు.ఈ కార్యక్ర మంలో సర్పంచ్ బొమ్మన మల్లేశం, ఉప సర్పంచ్ ఆకుల మహేందర్, గ్రామ కా ర్యదర్శి శ్యామల, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ బిక్షపతి, గ్రామస్తులు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## భుజాలపై బ్యాగు బరువు.. భవిష్యత్తుపై ప్రభావం!

- పిల్లలకు ఊరట.. స్కూళ్లలో 'నో బ్యాగ్ డే'
- ఆటలు.. పాటలు.. ప్రయోగాలతో పాఠశాలలో సందడి

గద్వాల, ఆగస్టు 31
(వుదయం బ్యూరో)



పుస్తకాలు, నోటు పుస్తకాలతో నిండిన భారీ స్కూల్ బ్యాగులు మోస్తూ పాఠశా లలకు వెళ్లే విద్యార్థులకు 'నో బ్యాగ్ డే' ఉపశమనంగా మారుతోంది. విద్యా ర్థులపై పుస్తకాల భారం తగ్గించడంతో పాటు, చదువును మరింత ఆసక్తికరం గా మార్చేందుకు తెలంగాణలో 2023 జూన్ నుంచి 'నో బ్యాగ్ డే' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ప్రతి నెలా మూడో శనివారం బ్యాగులెస్ డేగా నిర్వహిస్తూ, విద్యార్థులకు ఆటలు, పాటలు, ప్రయో గాలు, కథలు, సృజనాత్మక కార్యక్రమా లు, నైపుణ్యాభివృద్ధి కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు.

**బ్యాగు బరువు.. ఆరోగ్యంపై ప్రభావం**

చిన్న వయసులోనే రోజూ అధిక బరు వున్న బ్యాగ్‌ను మోయడం వల్ల పిల్లల శరీరంపై అదనపు ఒత్తిడి పడే అవకాశం ఉంది. ముఖ్యంగా భుజాలు, మెడ, వెన్ను పూసపై ఒత్తిడి పెరగడం, వెన్నునొప్పి, కండరాల అలసట, శరీర భంగిమలో మార్పులు వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని వైద్య నిపుణులు, అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఎక్కువ బరువును ఒకే భుజంపై మోయడం వల్ల శరీర భంగిమ మరింత ప్రభావితమయ్యే అవకాశం ఉంది.

**10 శాతానికి మించకూడదు**

ఎన్‌సీఈఆర్‌టీ స్కూల్ బ్యాగ్ పాలసీ-2020 ప్రకారం విద్యార్థి మోసే బ్యాగ్ బరువు సాధారణంగా అతని/ఆమె శరీర బరువులో 10 శాతానికి మించకూడదు. ఉదాహరణకు 30 కిలోల బరువున్న విద్యార్థి బ్యాగ్ సుమారు 3 కిలోలకు మించకుండా ఉండటం మంచిది. అయితే పలు సందర్భాల్లో విద్యార్థులు దీనికంటే ఎక్కువ బరువున్న బ్యాగులు మోస్తుండటంతో తల్లిదండ్రులు, పాఠశా లలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది.

**పుస్తకాలకు బదులు.. అనుభవపూర్వక విద్య**

'నో బ్యాగ్ డే' రోజున పుస్తకాల బరువుకు దూరంగా ఉండే విద్యార్థులకు ఆటలు, పాటలు, కథలు, చిత్రలేఖనం, ప్రయోగా లు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నైపుణ్యాభివృద్ధి వంటి కార్యకలాపాలు ని ర్వహించడంతో విద్యార్థుల్లో సృజనాత్మ కత పెంపొందే అవకాశం ఉంటుంది. చదువు అంటే కేవలం పుస్తకాలు చదవడం మాత్రమే కాదని, అనుభవాల ద్వారా కూడా ఎన్నో విషయాలు నేర్చు కోవచ్చనే ఆలోచనను ఈ కార్యక్రమం పెంపొందిస్తుంది.

**జిల్లాలో పకడ్బందీగా అమలు కావాలి**

జోగులాంబ గద్వాల్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 'నో బ్యాగ్ డే'ను కేవలం బ్యాగులు తీసుకురాని రోజుగా కాకుండా విద్యార్థుల ఆరోగ్యం, ఆనందం, సృజనాత్మకత, నైపుణ్యాభివృద్ధికి ఉప యోగపడే రోజుగా నిర్వహించాల్సిన అవసరం ఉంది. పాఠశాలల యాజమా న్యాలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేస్తే విద్యార్థులపై బ్యాగ్ భారం తగ్గించడంతో పాటు వారికి ఆహ్లాదకరమైన అభ్యాస వాతావరణం కల్పించవచ్చు.పిల్లల భుజాలపై పుస్తకాల బరువు తగ్గాలి..వారి చేతుల్లో సృజనాత్మ కత పెరగాలి!



## కలెక్టరేట్ ప్రజావాణికి 41 ఫిర్యాదులు

- ప్రజావాణి ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి
- అదనపు కలెక్టర్లు సంగీత, పాండు

సంగారెడ్డి, ఆగస్టు 31:-వుదయం:

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి ఫిర్యాదు, వినతిని క్షు ణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించడంతో పాటు సంబంధిత దరఖాస్తుదారులకు స్పష్టమైన సమాధానం అందించాలని అదనపు కలెక్టర్లు సంగీత, పాండు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంగీత, పాండు ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధిం చిన ఫిర్యాదులు, వినతులను స్వీకరించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి, సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. దర ఖాస్తులపై తీసుకున్న చర్యలను నమోదు చేసి, నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాలని ఆదేశించారు.మండల స్థాయిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) కార్యాలయాల్లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్లు సూచించారు. తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు ప్రజలు సంబంధిత మండల స్థాయి ప్రజావాణిలో ఫిర్యాదులు, వినతులు సమర్పించవచ్చని తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు చి త్తశుద్ధితో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అదనపు కలెక్టర్లు సూచించారు. సోమవారం నిర్వహిం చిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 71 ఫిర్యాదులు, వినతులు అందాయనీ, వీటిలో కలెక్టరేట్ లో 41, సంగారెడ్డి డివి జన్‌లో 22, జహీరాబాద్ డివిజన్ 05, నారాయణఖేడ్ డివిజన్ 03 ఫిర్యాదులు, వినతులు అందగా, అందోల్ డివిజన్‌లో ఎలాంటి ఫిర్యాదులు, వినతులు అందలే దని తెలిపారు.ప్రజావాణిలో ప్రధానంగా రెవెన్యూ, హౌసింగ్, పెన్షన్లు, పంచాయ తీరాజ్, కాలుష్య నియంత్రణ మండలి, పోలీస్, ఆర్టీసీ, నిమ్జ్, ఎంప్లాయ్‌మెంట్, ఎస్సీ, బీసీ అభివృద్ధి, సహకార, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, వ్యవసాయం, డీఆర్డీఏ, గ్రౌండ్ వాటర్, నీటిపారుదల, ఆర్‌సీఓ, కార్మిక, జిల్లా పరిషత్, మున్సి పల్, విద్య తదితర శాఖలకు సంబంధిం చిన సమస్యలపై ఫిర్యాదులు, వినతులు అందాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధి కారులు, సంబంధిత శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చిన్ననాటి నుంచే ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక

నారాయణపేట ఆగస్టు31
(వుదయం ప్రతినిధి)



విద్యార్థులకు చిన్ననాటి నుంచే డబ్బు వినియోగం, పొదుపు, పెట్టుబడులు, ఆర్థిక ప్రణాళిక వంటి అంశాలపై అవ గాహన కల్పించడం ఎంతో ముఖ్యమ ని జిల్లా కలెక్టర్ ప్రియాంక అన్నారు. సోమవారం జిల్లా కేంద్రం లోని ఎర్ర గుట్ట వద్ద గల గురుకుల బాలికల పాఠ శాలలో స్వత: పాండేషన్ సౌజన్యంతో జిల్లాలోని ఎంఈవో, హెచ్ ఎం లకు ఫైనాన్స్ లిటరసీ, మనీ మంత్ర పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలె క్టర్ ప్రియాంక ముఖ్య అతిథిగా హాజర య్యారు.

**ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ**

ఫైనాన్షియల్ లిటరసీ కార్యక్రమానికి జిల్లాలోని 88 ప్రాథమికోన్నత పాఠశా లలు, ఎంపిక కావడం విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులకు కూడా గొప్ప అవకాశమన్నారు. డబ్బు సంపాదిం చడం ఎంత ముఖ్యమో, సంపాదిం చిన డబ్బును సక్రమంగా పొదుపు చేయడం, సరైన విధంగా పెట్టుబడి పెట్టడం, భవిష్యత్ అవసరాలకు అను గుణంగా ఆర్థిక ప్రణాళిక రూపొందిం చుకోవడం అంతకంటే ముఖ్యమని తెలిపారు.ప్రస్తుతం సోషల్ మీడియా, టెక్నాలజీ ద్వారా త్వరగా ఎక్కువ డబ్బు సంపాదించవచ్చనే ఆకర్షణీయమైన ప్రకటనలు, తప్పుడు పెట్టుబడి పద్ధతు లు విద్యార్థులు, యువతను ప్రభావితం చేసే అవకాశం ఉందన్నారు. అత్యాశకు లోనై ఆర్థికంగా నష్టపోయి, సమస్యల ను ఎదుర్కొంటున్న ఘటనలు మనం చూస్తున్నామని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితులను నివారించేందుకు వి ద్యార్థులకు ఆర్థిక విషయాలపై సరైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.పాఠశాల స్థాయిలోనే ఆర్థిక అక్షరాస్యతను సాధారణ విద్యా విధానంలో భాగంగా ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అభిప్రాయప డ్డారు. 12వ తరగతి వరకు చాలామంది విద్యార్థులు స్వయంగా పెద్ద మొత్తంలో డబ్బును నిర్వహించే అవకాశం ఉండదని, భవిష్యత్తులో ఒకేసారి పెద్ద మొత్తంలో డబ్బు చేతికి వచ్చినప్పుడు దానిని ఎలా సక్రమంగా వినియోగిం చాలో తెలియక ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుందని అన్నారు.

స్వతహ ఫౌండేషన్ సహకారంతో జిల్లాలో ఫైనాన్షియల్ లిటరసీ కార్యక్ర మం అమలు కావడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని మరిన్ని పాఠశాలలకు విస్తరించేలా రానున్న రోజుల్లో ప్రణాళిక రూపొం దిస్తామని తెలిపారు.ఉపాధ్యాయులు తమ రెగ్యులర్ డే ప్లాన్, సబ్జెక్ట్ ప్లాన్‌లతో పాటు ఫైనాన్షియల్ లిటరసీకి కూడా ప్రత్యేక సమయం కేటాయించాలని కలెక్టర్ సూచించారు. హెడ్‌మాస్టర్లు ఈ కార్యక్రమాన్ని పాఠశాల స్థాయిలో సమ ర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవా లని కోరారు.విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే భాషలో రూపొందించిన పుస్తకాలు, బోధనా సామగ్రి వెనుక ఎంతోమంది కృషి ఉందని, వాటిని విద్యా ర్థులకు నాణ్యమైన రీతిలో అందించడం ఉపాధ్యాయుల బాధ్యత అని అన్నారు. భవిష్యత్తులో పాఠశాలలను ఆకస్మికం గా సందర్శించినప్పుడు ఫైనాన్షియల్ లిటరసీ కార్యక్రమం ఏ విధంగా అమ లవుతుందో పరిశీలిస్తానని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులంద రూ బాధ్యతగా తీసుకొని విజయవంతం గా అమలు చేస్తారనే నమ్మకం తనకు ఉందని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు, ఏ ఎం వో విద్యా సాగర్, ఆ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టులకు వారంలో అక్రిడేషన్లు



- అర్హులైన ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ అందిస్తాం
- టీయూడబ్ల్యూజే (హెచ్ 143) యూనియన్ నాయకులకు కలెక్టర్ హామీ

నాగర్ కర్నూల్ ఆగస్టు 31
(వుదయం బ్యూరో)

జర్నలిస్టు అక్రిడేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి వారం రోజుల్లో అక్రిడేషన్ కార్డులు అందిస్తామని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ హామీ ఇచ్చారు. సోమవారం ప్రజావాణి సమావేశ భవనంలో జిల్లా కలెక్టర్ ను తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (హెచ్ 143) యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అబ్దుల్లా ఖాన్, రాష్ట్ర నాయకులు చందు నాయక్, హౌదేకార్ ఉమాశంకర్, తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ సంఘం జిల్లా అధ్య క్షుడు ఖానాపురం ప్రదీప్ ఆధ్వర్యంలో అక్రిడేషన్ కార్డుల విషయమై జిల్లాలోని జర్నలిస్టులతో కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా జర్నలి స్టు అక్రిడేషన్ కార్డుల ఆలస్యంపై కలెక్టర్ తో చర్చించారు. కొందరు ఉద్దేశపూర్వ కంగా అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు అందకుండా ఫిర్యా దులు చేసి అడ్డుకుంటున్నారని వారి అర్హతకు గుర్తింపు ఇస్తూ అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలని కోరారు. అదే విధంగా నల్లమల ప్రాంతంలోని మన్న నూర్,దోమలపెంట సెంటర్లలో పని చేస్తున్న జర్నలిస్టులు అందరికీ ప్రత్యేక సర్క్యులర్ ప్రకారం అక్రిడేషన్ కార్డులు అందించాలని కోరారు. అదేవిధంగా ది వ్యాంగుడైన ప్రసాద్ ఫోటో జర్నలిస్టుకు పెన్షన్ వస్తుందన్న ఫిర్యాదు తో అక్రిడేష న్ కార్డును రాకుండా అడ్డుకుంటున్నా రని అతను సీనియర్ ఫోటోగ్రాఫర్ గా ఉన్న ఇతనికి అక్రిడేషన్ కార్డును జారీ చేయాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ జర్నలి స్టుల సమస్యలపై టియుడబ్ల్యూజే (హెచ్ 143 )నాయకులు కలెక్టర్ దృష్టికి తేగా ఈ అంశాలపై సానుకూలంగా స్పం దిస్తూ వారం రోజుల్లో అందరికీ అక్రి డేషన్ కార్డులు అందే విధంగా చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం కలెక్టరే ట్ ఆవరణలో యూనియన్ నాయకులు అబ్దుల్లా ఖాన్, చందు నాయక్, శేఖరా చారి,ఖానాపురం ప్రదీప్, టీజేఏ యూనియన్ నాయకులు మహమ్మద్ దస్తగిరి మీడియాతో మాట్లాడుతూ ఇప్ప టికే నాగర్ కర్నూల్ జిల్లాలో అక్రిడేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఆలస్యం అవుతుం దని మూడో విడతలో 300 మందికి పైగా దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టులు అక్రిడేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తు న్నారని వారు అన్నారు. జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ కు వినతి పత్రం అందించగా వారం రోజుల్లో అక్రిడేషన్ కార్డులు అందిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారని సూచించారు. వారం రోజుల్లో అక్రిడేషన్ కార్డులు జారీ చేస్తామని కలె క్టర్ ప్రకటించడం పట్ల యూనియన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు అహ్మదుల్లా ఖాన్,బాలస్వామి, సత్యం, బాబు సాగర్, షేక్ ఫరీద్ అహ్మద్, షేక్ యాకుబ్ బావజీర్, మల్లిపెద్ది రమేష్, శేఖర్, సునిగిరి సురేష్, మహమ్మద్ సాదిక్, టీ ప్రదీప్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ అంజయ్య, ఫ్రీ లాన్స్ జర్న లిస్టు వనపట్ల సుబ్బయ్య లతోపాటు జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన జర్నలిస్టులు యూనియన్ నాయకులు ఫోటో ,వీడియో, డెస్క్, వివిధ ఉర్దూ దినపత్రికల జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

మహబూబ్ నగర్ ఆగస్టు31
(వుదయం ప్రతినిధి)

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి సత్వరం పరిష్కరించా లని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టర్ కా ర్యాలయం సమావేశ మందిరంలో ని ర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అర్జీదారుల నుంచి వినతులను స్వీకరిం చారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి అర్జీని అధికారులు జాగ్రత్తగా పరిశీలించి, సమస్య స్వభావాన్ని పూర్తిగా అర్థం చేసుకోవాలని, అవసరమైతే క్షేత్రస్థాయి లో పరిశీలన చేపట్టి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సూచించారు.ప్రజావాణిలో మున్సిప ల్, పంచాయతీరాజ్, నీటిపారుదల, సంక్షేమం, వ్యవసాయం, ఎక్సైజ్, పౌరసరఫరాలు, భూ సర్వే-రికార్డులు, గృహ నిర్మాణం, రోడ్లు-రవాణా, పోలీస్, గిరిజన అభివృద్ధి, విద్యుత్, విద్య, వైద్య-ఆరోగ్యం, మైనింగ్, అటవీ, గ్రామీణాభి వృద్ధి తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 87 వినతులను అధికారులు స్వీకరించారు.

**అధికారులతో సమీక్ష సమావేశం....**

ప్రజావాణి అనంతరం జిల్లా అధికా రులతో నిర్వహించిన సమీక్ష సమావే శంలో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రభు త్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిర్దేశిత లక్ష్యాల మేరకు వేగవంతంగా అమలు చేసేందుకు అన్ని శాఖల అధి కారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి శాఖ తనకు కేటా యించిన లక్ష్యాలను సమీక్షించుకుని, సాధించిన పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు.వనమ హోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో చేపడుతున్న మొక్కల నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ప్రతి శాఖకు కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు నాటి, వాటికి జియోట్యాగింగ్ చేయాలని, నాటిన మొక్కల సంరక్షణ కు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు శాఖల వారీగా నాటిన మొక్కల పురోగతి వివ రాలను ఈ రోజు సాయంత్రంలోగా సమర్పించాలని అధికారులను ఆదేశిం చారు.ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్య క్రమాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రజల కు పూర్తిస్థాయిలో చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. చేయూత పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు, వన మహోత్సవం, భూభారతి, ప్రజావాణి తదితర కార్యక్రమాల అమలుపై శాఖల వారీగా క్రమం తప్పకుండా సమీక్ష నిర్వ హించాలని సూచించారు.

గ్రామాల్లో అందుబాటులో ఉన్న మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించుకుని, అవసరమైన పనులను గుర్తించి ప్రారంభించాలని సూచించారు.ప్రజావాణి, ఆర్టీఐ దరఖా స్తులు, కోర్టు కేసులు, ఎస్సీ, ఎస్టీ కమిష న్‌కు సంబంధించిన అంశాలు తదితర పెండింగ్ వ్యవహారాలను అధికారులు క్రమం తప్పకుండా సమీక్షించుకోవా లని అన్నారు. ప్రతి శాఖలో పెండింగ్ అంశాలను గుర్తించి, నిర్ణీత గడువులో గా పరిష్కరించేందుకు కార్యాచరణ రూపొందించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు తమ శాఖల పనితీరును ఎప్పటికప్పుడు విశ్లేషించు కుని, అవసరమైన చోట అంతర్‌శాఖల సమన్వయంతో ముందుకు సాగాలని అదనపు కలెక్టర్ అన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో చురుకుగా పర్యటించి, ప్రభుత్వ కార్యక్రమాల అమలును ప్రత్య క్షంగా పరిశీలించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు.

ఈ సమావేశంలో డీఆర్వో ఏ. నిర్మల, జెడ్పీ సీఈఓ ఇన్‌చార్జి డీపీఓ వెంకటరె డ్డి, డీఆర్డీఓ నర్సింహులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## వారం రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారం

వనపర్తి సెప్టెంబర్ 31
(వుదయం ప్రతినిధి)



ప్రజల ఫిర్యాదులు, అర్జీల పరిష్కారం లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు, ప్రతి ఫిర్యాదును వారం రోజుల గడువులో పరిష్కరించాలిప్రజలు వారి అర్జీలు, దర ఖాస్తులను తమ కార్యాలయానికి సం బందించిన 8185885127 వాట్సాప్ నెంబర్ కు పంపవచ్చుచెరువులు, ప్రభు త్వ భూముల అక్రమణలను ఉపేక్షించేది లేదు, ఆర్ ఆర్ యాక్ట్ ప్రకారం చర్యలు చేపట్టాలి : రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాం స్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మండల స్థాయిలో ప్రజలకు అందుతు న్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్ర మాలు, ప్రజా ఫిర్యాదులపై రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి సోమవారం ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో అధికారుల తో మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులకు మంత్రి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.

**ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు**

ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగి సమయం, పనిదినాలు వృథా చేసుకోవాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు. వాట్సాప్ ద్వారా కూడా ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని సంబంధిత అధికారులు పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలు తమ అర్జీలు, దరఖాస్తులను అధికారుల తో పాటు మంత్రి కార్యాలయానికి సం బందించిన 8185885127 వాట్సాప్ నెంబర్ కు పంపవచ్చని సూచించారు. ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదును వారం రోజుల్లోగా పరిష్కరించాలని, కోర్టు పరిధిలో ఉన్న సమస్యలు మినహా ఏ ఫిర్యాదును కూడా వారం రోజులకు మించి పెండింగ్‌లో ఉంచేందుకు అవకాశం లేదని మంత్రి స్పష్టం చేశారు. సంబంధిత అర్జీలకు లిఖిత పూర్వకంగా బాధ్యతగా అర్జీదారుకు తెలియజేయాల న్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారం లో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి హెచ్చరించారు. ప్రజల పిటిష న్లను తిరస్కరించడం, నిబంధనలకు విరుద్ధంగా లేదా తప్పుడు ఆదేశాలు ఇవ్వడం వంటి చర్యలకు పాల్పడే అధి కారులపైనా చర్యలు తప్పవన్నారు. బదిలీ అయినప్పటికీ గతంలో చేసిన తప్పిదాలకు బాధ్యత తప్పదని స్పష్టం చేశారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రతి మండలంలో నెల కోసారి సమీక్ష సమావేశం నిర్వహిస్తా నని మంత్రి తెలిపారు. అధికారులు తమ పరిధిలోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

**ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యంపై మంత్రి ఆగ్రహం**

సమీక్ష సమావేశంలో కొన్ని ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో జరుగుతు న్న జాప్యంపై మంత్రి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.వీపనగండ్లకు చెందిన బీచుపల్లి గౌడ్ తన భూమికి సంబంధించిన సర్వే సమస్యపై ఫిర్యాదు చేయగా, రెవెన్యూ అధికారులు సమస్య పరిష్కారంలో జాప్యం చేయడంపై మంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకో వాలని అదనపు కలెక్టర్‌ను ఆదేశించా రు.ఉపాధి హామీ పనుల్లో మానవదినాల పెంపుపై దృష్టి

వీబీజీ/రామ్‌జీ పథకం కింద ఉపాధి హామీ పనుల పురోగతిని మంత్రి సమీ క్షించారు. గ్రామ పంచాయతీ కార్యద ర్శులు తమ పరిధిలో కూలీల పని దినాల (Man Days) లక్ష్యాల సాధనకు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని సూచించారు. పని దినాల కల్పనలో ఉత్తమ పనితీరు కనబరిచే పంచాయతీ కార్యదర్శులకు ప్రోత్సాహకంగా కానుక అందజేస్తామని మంత్రి ప్రకటించారు. ప్రజలకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాల్లో అభి వృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు. మండల పరిధిలో కొన సాగుతున్న సింగోటం గోపాల్ దిన్నె నీటి పారుదల ప్రాజెక్ట్ కు సంబందించి త్వరగా భూసేకరణ పూర్తి చేసి అవార్డు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవా లన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి వీపనగండ్ల మండలానికి 375 ఇందిరమ్మ ఇళ్లు కేటాయించగా ఇప్పటివరకు 321 మంది లబ్ధిదారుల ను గుర్తించారని, ఇంకా 54 మంది లబ్ధి దారుల ఎంపిక పెండింగ్‌లో ఉందని అధికారులు మంత్రికి వివరించారు. మొదటి విడత లబ్ధిదారుల ఎంపికే ఇంకా పూర్తికాకపోవడంపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామాల వారీగా ఇంది రమ్మ కమిటీ సమావేశాలు నిర్వహించి, రెండు మూడు రోజుల్లోగా పెండింగ్ లో ఉన్న 54 మంది లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేయాలని ఆదేశించారు. పొర పాటుగా L3 జాబితాలో నమోదైన అర్హులైన లబ్ధిదారులను పంచాయతీ కార్యదర్శులు గుర్తించి సంబంధిత ఎంపీడీవోలకు వివరాలు అందించాలని మంత్రి సూచించారు. హౌసింగ్ లాగి న్‌లోని L3 to L1 Module ద్వారా అర్హులైన వారి ప్రతిపాదనలను వారం రోజుల్లోగా జిల్లా కలెక్టర్‌కు పంపాలని ఆదేశించారు. జిల్లాస్థాయిలో పరిష్క రించగల అంశాలను అక్కడే పరిష్క రించాలని సూచించారు. ఆర్థిక స్తోమత కారణంగా ఇండ్లు కట్టుకోలేని వారికి బ్యాంకు రుణాలను ఇప్పించి ఇల్లు కట్టించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో నే తొలిసారిగా మన తాలూకాలో అసైన్డ్ కమిటీ ఏర్పాటు చేసి సంపత్ రావు పల్లి గ్రామంలో భూమి లేని పేదలకు పట్టాలు ఇప్పించే చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

**ఎస్ఐఆర్‌పై ప్రజలు ప్రత్యేక దృష్టి సారించాలి**

ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ (SIR) ప్రక్రియపై ప్రజలు ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి సూచించారు. అన్‌మ్యాప్డ్, అనామలీస్ కేటగిరీల కింద నోటీసులు అందుకున్న ఓటర్లు సంబంధిత పత్రాలను అధికారులకు సమర్పించి, తమ ఓటు తుది జాబితాలో ఉండేలా చూసుకోవాలని కోరారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి పనులు, ఇతర కార్యక్రమాల అమలులో ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా చేపట్టాలని సూచించారు. ఏదైనా శాఖలో ఏవైనా అవకతవకల కు పాల్పడినట్లు రుజువైతే సంబంధిత చర్యలు తీసుకోవడం జరుగుతుంద న్నారు.ఈ సమావేశంలో అదనపు కలె క్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిరుపతయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జెడ్పీ సీఈవో యాదయ్య, స్థానిక సర్పంచ్ పార్వతమ్మ, వివిధ గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను తక్షణమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ కె. హైమావతి
- కలెక్టరేట్‌లో సమీక్ష: ప్రజావాణి దరఖాస్తులపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి..
- పెండింగ్‌లకు తావులేకుండా క్లియర్ చేయాలని ఆదేశం.
- 103 ఫిర్యాదులు: స్వీకరించిన అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్
- ప్రజా నమ్మకాన్ని కాపాడేలా అధికారులు పనిచేయాలని సూచన

సిద్దిపేట, ఆగస్టు 31
(వుదయం బ్యూరో)

ప్రజలు ఎంతో నమ్మకంతో కలెక్టరేట్ కు వచ్చి ఇచ్చే 'ప్రజావాణి' దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా తక్షణమే పరిష్కరించాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను కఠినంగా ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో శాఖల వారీగా ఆన్‌లైన్ పెండింగ్ వివరాలపై ఆమె సమగ్ర సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. "ప్రజలు తమ సమస్యలు తీరుతాయనే ఆశతోనే ప్రజావాణికి వస్తారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉంది. ఏ శాఖలోనూ దరఖాస్తులను మూలన పడేయకుం డా వెంటనే డిస్పోజల్ పూర్తి చేయాలి" అని స్పష్టం చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ పర్యవేక్షణలో వివిధ ప్రాంతాల



నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. సోమవారం నాటి ప్రజావాణికి మొత్తం 103 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ



కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి (DRO) నాగ రాజమ్మ, SDC సుదర్శన్ రెడ్డి మరియు వివిధ శాఖల జిల్లా అధికా రులు పాల్గొన్నారు.

# బోనస్ కోసం ఏడు రకాల సన్న రకాల పంటల ఆన్‌లైన్ నమోదు చేసుకొనండి

**ప్రతి రైతుకు సంబంధించిన భూమి, సాగు,ఇతర అవసరమైన వివరాలను డిజిటల్‌గా నమోదు చేసి ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకొనండి**
**వ్యవసాయ శాఖ వడ్లకొండ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి జి.హరీష్.**
**పర్వతగిరి , ఆగస్టు 31 (వుదయం ప్రతినిధి ):**



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం రైతులకు ప్రభుత్వ వ్యవసాయ సేవలను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా అందించేందుకు ప్రభుత్వం పలు డిజిటల్ కార్యక్రమాలను అమలు చేస్తోంది. ఇందులో భాగంగా డిజిటల్ క్రాప్ సర్వే, బోనస్ కోసం ఏడు రకాల సన్న రకాల పంటల ఆన్‌లైన్ నమోదు మరియు ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ శాఖ వడ్లకొండ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి జి.హరీష్. తెలిపారు. ఈ కార్యక్రమాలకు పర్వతగిరి మండల,వ్యవసాయ శాఖ వడ్లకొండ క్లస్టర్ రైతులు సహకరించాలని వారు కోరారు.

డిజిటల్ క్రాప్ సర్వే..

పంటల సాగు విస్తీర్ణం, పంట రకం తదితర వివరాలను క్షేత్రస్థాయిలో డిజిటల్ విధానంలో నమోదు చేయడం జరుగుతుంది. రైతులు తమ పొలాల్లో సాగు చేసిన పంట వివరాలను సర్వే వాలంటీర్‌కు తెలియజేసి, డిజిటల్ క్రాప్ సర్వేను విజయవంతం చేయడానికి సహకరించాలని జి. హరీష్ కోరారు. బోనస్ కోసం ఏడు రకాల సన్న రకాల పంటల ఆన్‌లైన్ నమోదు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం బోనస్ పొందేందుకు అర్హత కలిగిన ఏడు రకాల సన్న రకాల పంటల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరుగుతుంది. రైతులు తాము విత్తనాలు కొనుగోలు చేసిన డీలర్ వద్ద పంట రకం వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి. గత సంవత్సరంలో పండించిన విత్తన రకాలు లేదా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన పంట రకాల వివరాలను సంబంధిత ఏఈఓ (వ్యవసాయ విస్తరణ అధికారి) వద్ద నమోదు చేసుకోవచ్చు. ఆన్‌లైన్ నమోదు చేసుకోవడానికి చివరి తేదీ: 09092026.

రైతులు చివరి తేదీలోపు తమ పంట వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారని తెలిపారు.

ఫార్మర్ రిజిస్ట్రీ

ప్రతి రైతుకు సంబంధించిన భూమి, సాగు మరియు ఇతర అవసరమైన వివరాలను డిజిటల్‌గా నమోదు చేసి ఫార్మర్ రిజిస్ట్రీ రూపొందించడం జరుగుతుందన్నారు. రైతులు తమ ఆధార్, మొబైల్ నంబర్, భూమి వివరాలు తదితర సమాచారం సక్రమంగా ఉండేలా చూసుకోవాలి. వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి సరిచేయించుకోవాలని అధికారులు సూచించారని తెలిపారు కావున రైతులందరూ డిజిటల్ క్రాప్ సర్వే, బోనస్ కోసం ఏడు రకాల సన్న రకాల పంటల ఆన్‌లైన్ నమోదు మరియు ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమాల్లో తప్పనిసరిగా పాల్గొని, వ్యవసాయ శాఖ సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని వ్యవసాయ శాఖ అధికారులు కోరారని వ్యవసాయ విస్తరణ అధికారి వడ్లకొండ క్లస్టర్ జి హరీష్ తెలిపారు.

# కాంగ్రెస్ 1000 రోజుల వైఫల్యాలపై పోరుబాటకు సై అంటున్న వర్ధన్నపేట బిఆర్ఎస్ పార్టీ..



**సెప్టెంబర్ 2 నుంచి వారం రోజుల పాటు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాలపై బీఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమాలు.**
**వెయ్యి రోజులైనా నెరవేరని హామీలపై ప్రజలను చైతన్యవంతం చేద్దాం.**
**కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు హామీలను మరియు 1000 రోజుల అసమర్థ పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..**
**మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్**
**వర్ధన్నపేట/ఐనవోలు , ఆగస్టు 31 (వుదయం ప్రతినిధి ):**

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపుమేరకు సెప్టెంబర్ 2వ తారీకు నుండి కాంగ్రెస్ ప్రభుత్వం 1,000 రోజుల విఫల పాలన పై బిఆర్ఎస్ పార్టీ వారం రోజులపాటు నిరసన తెలిపాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది, దానిలో భాగంగా హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం బిఆర్ఎస్ క్యాంప్ కార్యాలయం నందు సోమవారం వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు హామీలతో ప్రభుత్వం ఏర్పడి చేసిందని తెలిపారు, అడ్డగోలుగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి వంద రోజుల్లోనే 6 గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి తర్వాత అన్ని వర్గాల ప్రజలను నట్టేట ముంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి 1000 రోజులు నిండుతున్న సందర్భంగా ఆ పార్టీ మోసాన్ని ప్రజల్లో ఎండగట్టేందుకు బీఆర్ఎస్ పార్టీ పెద్ద ఎత్తున కార్యాచరణకు సిద్ధమైందని ఇందులో భాగంగా సెప్టెంబర్ 2 నుంచి వారం రోజుల పాటు సమాజంలోని అన్ని రంగాలకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాన్ని ప్రజల్లోకి పెద్ద ఎత్తున వినూత్నంగా తీసుకెళ్లేందుకు వివిధ కార్యక్రమాలు చేపట్టనుంది, అదేవిధంగా వారం రోజులు పాటు జరిగే నిరసనలు ఏ విధంగా జరపాలని నాయకులకు మరియు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎస్ ఐ ఆర్ సభ్యత్వ నమోదు ఇంచార్జి మసూద్ మాజీ రైతు బంధు సమితి అధ్యక్షురాలు ఎల్లవుల లలిత యాదవ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, మాజీ జడ్పీటీసీ మార్గం బిక్షపతి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బండి రజని, తంపుల మోహన్, ఎర్రబెల్లి రాజేశ్వరరావు, తుళ్ల కుమార్, గోధుమల మధు, మాజీ డివిజన్ అధ్యక్షులు నరేడ్ల శ్రీధర్, నేరెళ్ల రాజు, కేతిరి రాజశేఖర్, జైపాల్, వినోద్, మాజీ కార్పొరేటర్ ఆవల రాధికా రెడ్డి, సిరంగి సునీల్, రాజు నాయక్, గార్లు మరియు నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



**మహాదేవపూర్: ఆగస్టు 31 (వుదయం ప్రతినిధి):**

పెద్దంపేట గ్రామంలో బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం పరామర్శించారు ఈ సందర్భంగా సర్పంచ్ బీసుల లావణ్య రాజేష్ మాట్లాడుతూ ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు,టీపీసీసీ, ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు ఆదేశాల మేరకు మహాదేవపూర్ మండలం పెద్దంపేట గ్రామానికి చెందిన జనాగం హార్తిక ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, వారి దినకర్మలో పాల్గొని వారి కుటుంబసభ్యులను పరామర్శించడం జరిగిందని అన్నారు బాధిత కుటుంబానికి 25 కిలోల బియ్యం, నూనె క్యాన్ అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం రాజు గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు గావిడి బాపు, వార్డు మెంబర్ చిడం సంజీవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సులను ఆపాలని ప్రజావాణిలో ఎంపీడీవోకు వినతి పత్రం.



**సర్పంచ్ల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి రమేష్.**
**ఖానాపురం, ఆగస్టు 31 (వుదయం ప్రతినిధి):**

మండల కేంద్రంలోని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆర్టీసీ డీలక్స్ బస్సులను, ఎక్స్‌ప్రెస్ బస్సులను తప్పనిసరిగా స్టేజిల వద్ద ఆపాలని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో వనపర్తి అద్వైతకు వినతి పత్రం అందజేసినట్లు సర్పంచ్ల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని రెండు స్టేజీల వద్ద ఎక్స్‌ప్రెస్ బస్సులను, డీలక్స్ బస్సులను తప్పనిసరిగా ఆపాలని వినతిపత్రంలో ఎంపీడీవోను కోరినట్లు ఆయన తెలిపారు. ఇటి విషయమై ఎంపీడీవో సంబంధిత ఆర్టీసీ డిఎంతో మాట్లాడి ఎక్స్‌ప్రెస్ బస్సులను, డీలక్స్ బస్సులను మండల కేంద్రంలోని రెండు స్టేజీల వద్ద ఆవే విధంగా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ కి ప్రజలకు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తక్కలపల్లి రమేష్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు వార్డు సభ్యులు అజహర్, గుండ్లపల్లి విజయ్, మాజీ ఉప సర్పంచ్ మేడిద కుమార్ పార్టీ నాయకులు మర్రి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజావాణి లో 23 గ్రీవెన్స్ దరఖాస్తులు నమోదు

**మండల ప్రజావాణి దరఖాస్తుల ను వేగవంతంగా పరిష్కరించండి**
**పర్వతగిరి ఎంపీడీఓ మాలోత్ శంకర్ నాయక్**
**గత గ్రీవెన్స్ ఫిర్యాదుల స్థితి గతులను విభాగాల వారిగా సమీక్ష**
**వివిధ విభాగాల నుండి 23 ఫిర్యాదుల స్వీకరణ**
**పర్వతగిరి , ఆగస్టు 31 (వుదయం ప్రతినిధి) :**




పర్వతగిరి మండల పరిధిలో ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తుల ను వేగవంతంగా పరిష్కరించాలని ఎంపీడీఓ మాలోత్ శంకర్ నాయక్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశం హాల్ లో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమం లో ఎంపీడీఓ పాల్గొని సమర్థవంతంగా సమస్యల పరిష్కారానికి తగు సూచనలు చేశారు. అంతకు ముందు గత వారం గ్రీవెన్స్ లో స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కార తీరును విభాగాల వారిగా అధికారులను అడిగి తెలుసుకొని పెండింగ్ లో ఉంచకూడదని ఆదేశించారు.

ప్రజావాణిలో నేడు సోమవారం స్వీకరించిన 23 దరఖాస్తుల వివరాలు:.. వివిధ విభాగాల వారిగా రెవిన్యూ శాఖ (17 ), పంచాయతీ రాజ్ శాఖ కు (03), హౌసింగ్ శాఖ కు (02), వ్యవసాయ శాఖ కు ( 01)పిటిషన్ బదిలీ చేయబడినది అని ఎంపీడీఓ మాలోత్ శంకర్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యలయం నుండి ఆర్ ఐ. కస్నా నాయక్ , వ్యవసాయ అధికారి , హౌసింగ్ ఏఈ ఉదయ్ చందర్ , స్థానిక ఎస్ఐ. బి. ప్రవీణ్ ,తదితర అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక కాంట్రాక్టర్లపై అధికారుల వివక్ష

**పరాయి కాంట్రాక్టర్లకే పనుల అప్పగింత!**
**ఆవేదన చెందుతున్న స్థానిక కాంట్రాక్టర్లు**
**ఉపాధి కోల్పోతున్నామని వాపోతున్న వైనం**
**జయశంకర్ భూపాలపల్లి: ఆగస్టు 31(వుదయం జిల్లా ప్రతినిధి):**

జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండల పరిధిలో చేపడుతున్న పలు అభివృద్ధి, నిర్మాణ పనుల కేటాయింపులో స్థానిక కాంట్రాక్టర్లకు తీవ్ర అన్యాయం జరుగుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల చిన్న చూపు, ఏకపక్ష నిర్ణయాల వల్ల వేరే ప్రాంతాల కాంట్రాక్టర్లకే పెద్దపీట వేస్తున్నారని స్థానిక కాంట్రాక్టర్లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా ఉన్న కాంట్రాక్టర్లకు నాణ్యమైన పనులు చేసే సామర్థ్యం, యంత్రాలు, మానవ వనరులు ఉన్నప్పటికీ, అధికారులు మాత్రం కావాలనే తమను పక్కన పెడుతున్నారని వారు ఆరోపిస్తున్నారు. వేరే ప్రాంతాలకు చెందిన కాంట్రాక్టర్లకు నిబంధనలు సడలించి మరీ పనులు కట్టబెడుతున్నారని, దీని వెనుక భారీగా ముడుపులు చేతులు మారాయనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.తాము ఇక్కడే ఉంటూ స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులు పూర్తి చేయడానికి సిద్ధంగా ఉన్నాం. కానీ అధికారులు బయటి ప్రాంతాల కాంట్రాక్టర్లకు టెండర్లు కట్టబెట్టడం వల్ల స్థానిక యజమానులు, కార్మికులు ఉపాధి కోల్పోతున్నారు. వేరే ప్రాంత కాంట్రాక్టర్లు అరకొర పనులు చేసి వెళ్లిపోతుంటే, ఆ తర్వాత సమస్యలు వస్తే బాధ్యత వహించేవారు కరువవుతున్నారు అని పలువురు స్థానిక కాంట్రాక్టర్లు తమ బాధను వెళ్లగక్కారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, స్థానిక కాంట్రాక్టర్లకు ప్రాధాన్యతనిచ్చేలా చర్యలు తీసుకోవాలని, పారదర్శకంగా టెండర్ల ప్రక్రియను నిర్వహించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో అధికారుల తీరుకు నిరసనగా ఆందోళన బాట పడతామని హెచ్చరించారు.

ఇదిలా ఉంటే ఉపాధి హామీ పథకం ద్వారా వచ్చిన నిధులతో నిర్వహిస్తున్న అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ఆయా వార్డులకు సంబంధించిన వార్డు సభ్యులను ఆహ్వానించకపోవడంపై వార్డు సభ్యులు అసంతృపై వ్యక్తం చేస్తున్నట్లు,పనులకు సంబంధించి ముందస్తుగానే రికార్డులు తయారు చేసి పనుల మంజూరుకు అనుమతులు పొందుతున్నట్లు సమాచారం..?

# ప్రభుత్వ ఉద్యోగి పదవి విరమణ తప్పదు


## . ప్రధానోపాధ్యాయురాలని శాలువాతో సన్మానం.

**ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్ పర్సన్ వల్లే శ్రీనివాస్.**
**ఖానాపురం, ఆగస్టు 31 (వుదయం ప్రతినిధి):**



ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్ పర్సన్ వల్లే శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని ధర్మారావుపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయురాలు మాతరాసి రమాదేవిగంగాధర్ పదవి విరమణ సందర్భంగా దంపతులను పూలమాల వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్ పర్సన్ మాట్లాడుతూ పదవి విరమణ పొందుతున్న ప్రధానోపాధ్యాయురాలు విద్యార్థులకు ఎనలేని సేవలందించారని వారి సేవలను విద్యార్థులు చిరస్థాయిగా గుర్తుపెట్టుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ముదురు కుమారస్వామి, నాయకులు లెంకలపల్లి రవికుమార్, పాడకంటి జలేంద్రచారి, చేపూరి సత్యనారాయణ, వెంకన్న, వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయుడు విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య బాధితులకు అండగా సీఎం సహాయనిధి



**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి..**
**రాయపర్తి ఆగస్టు 31 (వుదయం ప్రతినిధి):**

అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్య తరగతి కుటుంబాలకు సీఎం సహాయనిధి అండగా నిలుస్తోందని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు

.పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం రాయపర్తి మండలంలోని గ్రామాలకు చెందిన అనారోగ్య బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఒక్కో కుటుంబానికి చికిత్స ఖర్చుల భారం తగ్గేలా ప్రభుత్వం సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాలు ఖరీదైన వైద్య చికిత్స కోసం అప్పులపాలు కాకుండా ఆదుకోవడమే సీఎం సహాయనిధి ప్రధాన ఉద్దేశమన్నారు.

తీవ్ర అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ఈ పథకం ఎంతో భరోసానిస్తోందని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.పాలకుర్తి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి బాధితుడికి సీఎం సహాయనిధి అందేలా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ద్వారా దరఖాస్తులను పరిశీలించి, మంజూరు ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని చెప్పారు.చికిత్స ఖర్చులతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు చెక్కుల పంపిణీ ఎంతో ఊరటనిచ్చిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హామ్యా నాయక్, మండల నాయకులు కుందూరు రామ్ రెడ్డి, సర్పంచ్ లు రాయిని యాకన్న, చెవ్వు హేమలత కాశినాదం, గుగ్లోత్ సుజాత శ్రీనివాస్, జలగం యాకయ్య , ఇల్లందుల భగవాన్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ.

## ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

**సర్పంచ్ల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి రమేష్.**
**ఖానాపురం, ఆగస్టు 31 (వుదయం ప్రతినిది):**



ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్ మండల ప్రజలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను ఆయా డీలర్లతో పాలకవర్గంతో కలిసి లబ్ధిదారులకు సర్పంచ్ స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రస్తుతం అందజేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులతో పాటు నూతనంగా రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు

వెంటనే స్మార్ట్ రేషన్ కార్డులను అందజేయాలని సంబంధిత శాఖ అధికారులను సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉప్పు రాజు, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, వార్డు సభ్యులు మమ్మద్ అజహర్, గుండ్లపెల్లి విజయ్, ఇలపొంగు కొమురమ్మ, రేషన్ డీలర్ యడ్ల సునీత, నాయకులు లబ్ధిదారులు భూక్యా నవీన్, బొప్పిడి పూర్ణచంద్రరావు యడ్ల కాంతిరెడ్డి, మల్లారెడ్డి, వెంకటనరసయ్య, వెంకట రత్నం, సాంబయ్య, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# కొమురమ్మ భౌతికకాయానికి పార్టీ నాయకుల నివాళి..

**పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు...**



రాయపర్తి ఆగస్టు 31 (వుదయం ప్రతినిధి): మండల కేంద్రానికి చెందిన డీలర్ పరకాల నాగరాజు తల్లి కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడి మృతి చెందిన కొమురమ్మ భౌతికకాయాన్ని పార్టీ నాయకులు సందర్శించి నివాళులర్పించారు. రాయపర్తి లో ఆమె భౌతికకాయంపై పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ.. కొమురమ్మ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆమె మృతి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు తీరని లోటన్నారు. మృతురాలి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి, వారి బాధను పంచుకున్నారు.ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగకుమార్ గౌడ్, గ్రామ సర్పంచ్ గారె సహేంద్ర బిక్షపతి, కాంచనపల్లి వనజారని, రామ్ రెడ్డి, సోమన్న,పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఇచ్చిన హామీలు ఎక్కడ. ముఖ్యమంత్రికి సూటి ప్రశ్న

**అఖిల భారత హిందూ మహాసభ నాయకుడు కొనకటి రమేష్ రెడ్డి.**
**ఖానాపురం, ఆగస్టు 31 (వుదయం ప్రతినిధి):**



ఎన్నికలకు ముందు దివ్యాంగులకు ఇచ్చిన హామీలు ఎక్కడపోయాయని ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని అఖిల భారత హిందూ మహాసభ నాయకుడు కనుక రమేష్ రెడ్డి ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు దివ్యాంగులకు నెలకు ఆరు వేల రూపాయలు పెన్షన్ అందజేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి గద్దెనెక్కి మూడు సంవత్సరాలు కస్తున్న నేటి వరకు దివ్యాంగులకు ఇచ్చిన హామీలు ఎక్కడ పోయాయని ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రిని

పత్రిక ముఖంగా నిలదీస్తున్నట్లు తెలుపుతూ, ఎన్నికల సమయంలో దివ్యాంగుల సంక్షేమం కోసం అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు ఆ హామీల అమలుపై స్పష్టమైన సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలుపుతూ, దివ్యాంగుల ఓట్లతో అధికారంలోకి వచ్చి వారి హక్కులను విస్మరిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని ఎన్నికల హామీలు అమలు అయ్యే వరకు దివ్యాంగుల పక్షాన ప్రజాస్వామ్య పద్ధతుల్లో ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తూనే ఉంటామని తెలిపారు.

# 6న ఇనగాల వెంకట్రామ్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సెప్టెంబర్ 6న ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా భారీ రక్తదాన శిబిరాలు**
**హనుమకొండ, ఆగస్టు 31 (వుదయం ప్రతినిధి) :**



హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 6వ తేదీ (ఆదివారం) 'ఇనగాల యువసేన' ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో భారీ రక్తదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ సందర్భంగా 'ఇనగాల యువసేన' ఉమ్మడి వరంగల్ జిల్లా గౌరవాధ్యక్షులు బొమ్మతి చంద్రపాల్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బొజ్జ భాను సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ఇనగాల వెంకట్రామ్ రెడ్డి సమాజ సేవకు నిదర్శనంగా వారి పుట్టినరోజున పలుచోట్ల రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

రక్తదాన శిబిరాల వేదికలు

హన్మకొండ రెడ్ క్రాస్ బ్లడ్ సొసైటీ,

గూడెప్పాడ్ ఎన్ ఎస్ ఆర్ ప్రాంగణం,

పరకాల నియోజకవర్గ కేంద్రం, ఈ స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమంలో ఇనగాల యువసేన ఉమ్మడి జిల్లా, మండల, గ్రామ స్థాయి అధ్యక్షులు, సభ్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు వివిధ అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. సమాజంలో రక్తం కొరతతో ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని, ఆ ప్రాణాలను కాపాడే దిశగా ప్రతి ఒక్కరూ భాగస్వాములుకావాలని వారు కోరారు.

# మేనిఫెస్టో హామీలను వెంటనే అమలు చేయాలి

**హక్కుల సాధన కోసం కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలి.**

**బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు గోనే యువరాజు.**
**వరంగల్ జిల్లా నర్సంపేట వుదయం ప్రతినిధి ఆగస్టు 31.**



ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి సుమారు 1000 రోజులు గడిచినా కార్మికులకు ఇచ్చిన హామీల్లో ఒక్కటీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఆయన విమర్శించారు.

సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో గోనె యువరాజు మాట్లాడుతూ సంఘటిత, అసంఘటిత కార్మిక వర్గానికి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తలు, మధ్యాహ్న భోజన కార్మికులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వీవోఏలు, గ్రామ పంచాయతీ, మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.18 వేలు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అలాగే అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్రస్థాయిలో ఫెడరేషన్ ఏర్పాటు చేస్తామని, ఆటో కార్మికులకు జీవనభృతిగా రూ.12 వేల చొప్పున అందించి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినా ఇప్పటివరకు అమలు చేయలేదని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

సెప్టెంబర్ 2 నుంచి 10 వరకు ఆందోళనలు సెప్టెంబర్ 2 ఆశా, అంగన్‌వాడీ, ఫీల్డ్ అసిస్టెంట్, మధ్యాహ్న భోజన కార్మికులు సెప్టెంబర్ 3 భవన నిర్మాణ, బీడీ, హమాలీ, మిషన్ భగీరథ కార్మికులు సెప్టెంబర్ 4 జిహెచ్ఎంసి, మున్సిపల్ కార్మికులు సెప్టెంబర్ 5 పబ్లిక్ సెక్టార్, ఆర్టీసీ, విద్యుత్, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ రంగాల కార్మికులు

సెప్టెంబర్ 6 ఆటో, ట్యాక్సీ, లారీ, గిగ్ వర్కర్స్, సింగరేణి కార్మికులు సెప్టెంబర్ 7: ప్రైవేట్ పరిశ్రమలు, వైద్యశాఖ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు సెప్టెంబర్ 8 వివో ఏ, ఆర్ పి, జిహెచ్ఎంసి చెత్తబండ్ల కార్మికులు సెప్టెంబర్ 9: స్ట్రీట్ వెండర్స్, హోటల్, గ్రామపంచాయతీ కార్మికులు సెప్టెంబర్ 10: ఎన్జీవో, ఉద్యోగ సంఘాల పోరాటాలకు సంఘీభావ కార్యక్రమాలు ఈ కార్యక్రమాల్లో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గోనె యువరాజు పిలుపునిచ్చారు. కార్మికుల హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్, హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ, నవ తెలంగాణ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కందికొండ శ్రీనివాస్, దాదువాయి యూనియన్ రాష్ట్ర నాయకుడు పెరమండ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

# నూతన స్మార్ట్ కార్డుల పంపిణీ..

**సర్పంచ్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేత..**
**రాయపర్తి ఆగస్టు 31 (వుదయం ప్రతినిధి):**



గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులకు నూతన స్మార్ట్ కార్డులను సర్పంచ్ గుగులోత్ స్వప్న విజయ్ కుమార్ సోమవారం పంపిణీ చేశారు. జేతురం తండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నూతన స్మార్ట్ కార్డుల ద్వారా ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలను మరింత సులభంగా పొందే అవకాశం ఉంటుందన్నారు. గ్రామంలోని అర్హులైన

ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.లబ్ధిదారులు స్మార్ట్ కార్డులు అందుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో జిపిఓ లు పూజారి సురేష్, దాసరి రాజు ,పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# శిరీష హత్య కేసు నిందితులను కఠినంగా శిక్షించాలి.



**కుల సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ పీక కిరణ్ డిమాండ్.**
**భూపాలపల్లి ఆగస్టు 31 వుదయం ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన నర్స్ శిరీషపై హైదరాబాద్ పహాడీ షరీఫ్ స్టేషన్ పరిధిలోని తుక్కుగూడ వద్ద దారుణంగా కొట్టి అత్యాచారం చేసి హత్య చేయడాన్ని కుల సంఘాల జేఏసీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా చైర్మన్ పీక కిరణ్ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతి, ఆగ్రహం వ్యక్తం చేస్తూ పత్రికా ప్రకటన విడుదల చేశారు. సత్వర న్యాయం చేయాలి: ప్రైమ్ కేర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నర్సింగ్ సిబ్బందిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న శిరీష రూమ్‌లో అనుమానాస్పద స్థితిలో శవమై తేలడం అత్యంత ఘోరమైన చర్య అని పేర్కొన్నారు.

కఠిన చర్యలు తీసుకోవాలి: : జిల్లా కో కన్వీనర్ రామగిరి రాజు. బాధితురాలి బట్టలు చిరిగిపోయి, ఒంటిపై తీవ్రమైన గాయాలు ఉన్నట్లు ఆమె మిత్రులు చెబుతున్నారని, దీనికి కారణమైన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మహిళల భద్రతపై ఆందోళన:ప్రజాసేవ చేసే నర్సులు మరియు ఉద్యోగినుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతోందని,

పని ప్రదేశాల్లోనూ మరియు వారి నివాసాల వద్ద భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పోరాటం కొనసాగిస్తాం:'జస్టిస్ ఫర్ శిరీష' పేరుతో బాధితురాలి కుటుంబానికి పూర్తి న్యాయం జరిగే వరకు కుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని పీక కిరణ్ స్పష్టం చేశారు.

# 35 దాటాక..
## ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదట!



వయసు పెరిగే కొద్దీ శరీరంలో కొన్ని మార్పులు చోటుచేసుకోవడం సహజమే. అలాగే 35 ఏళ్లు దాటిన మహిళల్లోనూ శారీరకంగా, సౌందర్యపరంగా కొన్ని మార్పులొస్తుంటాయి. అలాగని అన్నింటికీ హార్మోన్లలో వచ్చే హెచ్చుతగ్గులే కారణమని తేలిగ్గా తీసుకోకూడదంటున్నారు నిపుణులు. ఎందుకంటే కొన్ని అసాధారణ మార్పులు అంతర్గతంగా ఉన్న ఆరోగ్య సమస్యలకు సూచికలని చెబుతున్నారు. కాబట్టి ఈ వయసులో తమ శరీరంలో వచ్చే మార్పుల్లో ఏవి సాధారణం? ఏవి అసాధారణం? అన్న విషయాల్లో ప్రతి మహిళా అవగాహన పెంచుకోవడం ముఖ్యమంటున్నారు. దీనికి సంబంధించి నిపుణులేమంటున్నారో తెలుసుకుందాం రండి..

35 దాటిన కొంతమంది మహిళలు చిన్న పనులకే అలసిపోవడం, నీరసించిపోవడం గమనిస్తుంటాం. ఇందుకు వయసు పెరిగే కొద్దీ ఇంటి బాధ్యతలు పెరిగిపోవడం, వీటితో పాటు ఆఫీస్ పనుల్నీ బ్యాలన్స్ చేసుకోలేక సతమతమైపోవడం.. వంటివీ కారణం కావచ్చంటున్నారు నిపుణులు. కాబట్టి ఇలాంటి బిజీ షెడ్యూల్‌లో.. అరటిపండ్లు, ఓట్స్, నట్స్, గింజలు, కోడిగుడ్లు, ఆకుకూరలు.. వంటి శక్తినిచ్చే పదార్థాలు తీసుకోవడం మంచిదని చెబుతున్నారు. కొంతమంది మహిళల్లో 35 ఏళ్లు దాటాక ప్రి–మెనోపాజ్ లక్షణాలు మొదలవుతాయి. వీటివల్ల రాత్రుళ్లు నిద్రపట్టకపోవడం, ఒక్కసారిగా మెలకువ వచ్చి ఒళ్లంతా చెమటలు పట్టడం.. గమనించచ్చు. అయితే ఇది సహజమే అయినా నిద్రలేమి వల్ల ఆరోగ్యానికి నష్టం వాటిల్లకూడదంటే.. పడుకొనే ముందు గోరువెచ్చటి నీళ్లతో స్నానం చేయడం, గోరువెచ్చటి పాలు తాగడం, సంగీతం వినడం, అలాగే రోజూ కచ్చితమైన నిద్ర వేళల్ని పాటించడం మంచిదంటున్నారు నిపుణులు. అలాగే ఈ వయసులో కొంతమంది మహిళల్లో నెలసరి విషయంలో కొన్ని మార్పులొస్తుంటాయి. ఈ క్రమంలో బ్లీడింగ్ తక్కువగా అవడం, ఇర్రెగ్యులర్ పీరియడ్స్.. వంటివి కనిపిస్తుంటాయి. ముందస్తు మెనోపాజ్ వల్ల ఇలా జరిగే అవకాశం ఉంటుందంటున్నారు నిపుణులు.

వయసు పెరిగే కొద్దీ చర్మంలో కొలాజెన్ ఉత్పత్తి తగ్గిపోతుంది. ఫలితంగా వృద్ధాప్య ఛాయలు రావడం, చర్మం పొడిబారడం, సాగే గుణాన్ని కోల్పోవడం.. వంటి లక్షణాలు కనిపిస్తాయంటున్నారు నిపుణులు. 35 దాటిన మహిళల్లోనూ ఇవి సహజమేనని చెబుతున్నారు. అలాగే హార్మోన్ల మార్పుల వల్ల జుట్టు రాలిపోవడం, నెరిసిపోవడం.. వంటి లక్షణాలూ కొందరిలో కనిపిస్తాయంటున్నారు. సాధారణంగా కొంతమంది మహిళల్లో వయసు పెరిగే కొద్దీ ఎముక సమస్యలు, కీళ్ల నొప్పులు రావడం గమనిస్తుంటాం. ఇందుకు ఈ వయసులో శరీరం.. తీసుకున్న ఆహారం నుంచి క్యాల్షియంను గ్రహించే సామర్థ్యం కోల్పోవడమూ ఓ కారణమంటున్నారు నిపుణులు. అలాగే శారీరక శ్రమ తగ్గిపోవడం వల్ల కూడా ఎముకలు దృఢత్వాన్ని కోల్పోయే అవకాశం ఉంటుందంటున్నారు. కాబట్టి క్యాల్షియం అధికంగా లభించే సోయా ఉత్పత్తులు, పాల పదార్థాలు, ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలంటున్నారు. అలాగే విటమిన్ 'డి' కోసం చేపలు, ఉడికించిన కోడిగుడ్లు.. వంటివి మెనూలో చేర్చుకోవడం మంచిదని చెబుతున్నారు. అలాగే 35 ఏళ్లు దాటిన కొందరు మహిళల్లో అజీర్తి, గ్యాస్ట్రిక్, కడుపుబ్బరం, మలబద్ధకం.. వంటి జీర్ణ సంబంధిత సమస్యలూ కనిపిస్తాయంటున్నారు నిపుణులు. హార్మోన్లలో హెచ్చుతగ్గులు, జీవనశైలి మార్పులే వీటికి కారణమని చెబుతున్నారు. కాబట్టి ఈ సమస్యల నుంచి విముక్తి పొందాలంటే పీచు అధికంగా ఉండే తృణధాన్యాలు, చిక్కుళ్లు, పప్పులు, గింజ ధాన్యాలు.. వంటివి ఎక్కువగా తినాలి. రాత్రుళ్లు సులభంగా జీర్ణమయ్యే పదార్థాలు కొద్ది మొత్తంలో తీసుకోవాలని చెబుతున్నారు నిపుణులు.

అయితే పైన పేర్కొన్న లక్షణాలు 35 దాటిన కొందరు మహిళల్లో సహజమే అయినా.. కొన్ని లక్షణాల్ని మాత్రం అస్సలు నిర్లక్ష్యం చేయద్దంటున్నారు నిపుణులు. అవేంటంటే.. వయసు పెరిగే కొద్దీ నీరసం, అలసట సహజమే అయినా.. ఈ లక్షణాలు పదే పదే కనిపించినా, తీవ్రంగా ఉన్నా.. అసాధారణంగా పరిగణించి వైద్యులను సంప్రదించాలంటున్నారు నిపుణులు. అప్పుడే వీటికి గల కారణాలేంటో తెలుసుకొని తగిన చికిత్స తీసుకోగలుగుతారు.

ఈ వయసులో కొంతమంది ఒక్కసారిగా బరువు పెరగడం లేదంటే తగ్గడం గమనిస్తుంటాం.

# చక్కని ఆరోగ్యం

అలర్జీ కారణంగా ముక్కు దిబ్బడ, తుమ్ములు, ముక్కు కారడం వంటి సమస్యలతో బాధపడేవారికి ఉపయోగపడే జనరిక్ నాసల్ స్ప్రేకు అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (యూఎస్ఎఫ్‌డీఏ) అనుమతి లభించింది. ఫ్లూటికాసోన్ ప్రొపియోనేట్ నాసల్ స్ప్రే 0.05 మిల్లీగ్రాములు/స్ప్రే మోతాదుకు ఈ ఆమోదం లభించినట్లు గ్లెన్‌మార్క్ ఫార్మాస్యూటికల్స్ వెల్లడించింది. రినైటిస్ చికిత్స కోసం ఉపయోగించే ఈ జనరిక్ నాసల్ స్ప్రేకు అమెరికా ఆరోగ్య నియంత్రణ సంస్థ నుంచి అనుమతి లభించడం ద్వారా

## అలర్జీలను తగ్గించే కొత్త ఔషధం..
## యూఎస్ఎఫ్‌డీఏ అనుమతి..



గ్లెన్‌మార్క్ అమెరికా మార్కెట్లో తన శ్వాసకోశ చికిత్సల విభాగాన్ని మరింత విస్తరించే అవకాశం ఏర్పడింది. కంపెనీ నియంత్రణ సంస్థకు సమర్పించిన సమాచారంలో ఈ విషయాన్ని వెల్లడించింది. గ్లెన్‌మార్క్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ఫ్లూటికాసోన్ ప్రొపియోనేట్ నాసల్ స్ప్రే అమెరికాలో ఇప్పటికే అందుబాటులో ఉన్న ఫ్లోనేజ్ నాసల్ స్ప్రేకు బయో ఈక్వివలెంట్, థెరప్యూటికల్లీ ఈక్వివలెంట్‌గా ఉంటుంది. ఫ్లోనేజ్ నాసల్ స్ప్రేను హేలియన్ యూఎస్ హోల్డింగ్స్ ఎల్ఎల్‌సీ మార్కెట్ చేస్తోంది. కొత్త జనరిక్ ఉత్పత్తిని అమెరికాలో గ్లెన్‌మార్క్ ఫార్మాస్యూటికల్స్ ఇంక్., యూఎస్ఏ ద్వారా పంపిణీ చేయనున్నట్లు కంపెనీ వెల్లడించింది. అలర్జిక్ రినైటిస్‌లో ముక్కు లోపలి భాగంలో వాపు, ముక్కు కారడం, తుమ్ములు, ముక్కు దిబ్బడ, దురద వంటి లక్షణాలు కనిపిస్తాయి. పుప్పొడి, దుమ్ము, కొన్ని అలర్జెన్లకు శరీరం అతిగా స్పందించడం వల్ల ఈ సమస్య ఏర్పడుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో ముక్కు ద్వారా ఉపయోగించే కొన్ని కార్టికోస్టెరాయిడ్ స్ప్రేలు లక్షణాలను నియంత్రించడంలో సహాయపడతాయి. అమెరికా మార్కెట్లో శ్వాసకోశ చికిత్సలకు సంబంధించిన ఉత్పత్తుల విభాగాన్ని విస్తరించడంలో ఈ ఆమోదం మరో ముందడుగు అని కంపెనీ నార్త్ అమెరికా విభాగం ప్రతినిధి తెలిపారు. ఈ రంగంలో కంపెనీ ఇప్పటికే ఏర్పాటు చేసుకున్న పునాదిని మరింత బలోపేతం చేసేందుకు ఈ ఉత్పత్తి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ ఏడాది జూన్‌తో ముగిసిన 12 నెలల కాలానికి సంబంధించిన ఐక్యూవీఐఏ విక్రయాల డేటాను ఉటంకిస్తూ కంపెనీ మరో వివరాన్ని వెల్లడించింది. అమెరికా మార్కెట్లో ఫ్లోనేజ్ నాసల్ స్ప్రే విక్రయాలు సుమారు 295.2 మిలియన్ అమెరికన్ డాలర్లుగా ఉన్నాయని తెలిపింది.

జనరిక్ ఔషధాలకు సాధారణంగా ఇప్పటికే ఉన్న బ్రాండ్ ఔషధాలకు సమానమైన క్రియాశీల పదార్థం, బలం, ఉపయోగం వంటి లక్షణాలు ఉంటాయి. అయితే ఒక జనరిక్ ఉత్పత్తికి నియంత్రణ సంస్థ అనుమతి లభించినంత మాత్రాన అది ప్రతి రోగికి స్వయంగా సరిపోతుందని అర్థం కాదు. ముఖ్యంగా నాసల్ స్ప్రేలను ఉపయోగించే ముందు సంబంధిత వైద్య సలహా, ఉత్పత్తి సూచనలను పరిగణనలోకి తీసుకోవడం అవసరం. యూఎస్ఎఫ్‌డీఏ ఆమోదంతో ఫ్లూటికాసోన్ ప్రొపియోనేట్ నాసల్ స్ప్రేను అమెరికా మార్కెట్లో జనరిక్ ఉత్పత్తిగా అందించే అవకాశం గ్లెన్‌మార్క్‌కు లభించింది. అలర్జిక్ రినైటిస్ వంటి సమస్యలకు ఉపయోగించే శ్వాసకోశ చికిత్సల విభాగంలో కంపెనీ ఉనికిని పెంచుకోవడంలో ఈ ఆమోదం కీలకంగా మారే అవకాశం ఉంది.

## పేపర్ కప్పుల్లో వేడి టీ, కాఫీ తాగుతున్నారా?

సింగిల్ యూజ్ పేపర్ కప్పుల్లో కాఫీ, టీలాంటి వేడి ద్రవాలు పోసినప్పుడు లక్షలాది మైక్రోప్లాస్టిక్ కణాలు విడుదలవుతాయని ఆస్ట్రేలియాలోని యూనివర్సిటీ ఆఫ్ క్వీన్స్‌లాండ్ అధ్యయనం వెల్లడించింది. విశ్వవిద్యాలయానికి చెందిన 'క్వీన్స్‌లాండ్ అలయన్స్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ హెల్త్ సైన్సెస్' బృందం శిలాజ ఆధారిత పాలిథిన్(పీఈ) పూత పూసిన కప్పులు, అలాగే పాలీలాక్టిక్ యాసిడ్(పీఎల్ఏ) పూత పూసిన కప్పులపై అధ్యయనం చేసింది.



ఈ రెండు రకాల కప్పులు ప్లాస్టిక్ కణాలను విడుదల చేస్తున్నట్లు తేలిందని, అయితే పీఎల్ఏ లేదా బయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్ పూత కలిగిన కప్పులు 12 రెట్లు ఎక్కువ కణాలను విడుదల చేశాయని డాక్టర్ ఎల్విస్ ఒకోఫో తెలిపారు. కప్పు కాగితంతో తయారైనంత మాత్రాన అది ప్లాస్టిక్ రహితమని అర్థం కాదు. ఎందుకంటే నీటి నిరోధకతను, నిర్మాణ స్థిరత్వాన్ని అందించడానికి చాలా కప్పుల్లో సన్నని ప్లాస్టిక్ పూత ఉంటుందని అన్నారు. దీని అర్థం పేపర్ కప్పుల వాడకాన్ని ఆపేయాలని కాదని, వాటి లోపలి పూతకు ఉపయోగించే పదార్థాల గురించి వినియోగదారులకు సమాచారం అందించాలనేదే తమ ఉద్దేశమని డాక్టర్ ఒకోఫో అన్నారు. ఈ అధ్యయనం 'ఏసీఎస్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ' జర్నల్‌లో ప్రచురితమయ్యింది.

## చక్కెర వద్దే వద్దు!

బిడ్డకు అన్నప్రాసన చేసింది మొదలు అలవాటు పడతారని అమ్మలు రకరకాల ఆహారాలు తినిపిస్తుంటారు. అయితే, అందులో భాగంగా తీపినీ పెట్టేస్తుంటారు. కానీ బిడ్డకు తొలి వెయ్యి రోజులు కీలకమని పరిశోధనలు చెప్పే మాట. అంటే... గర్భధారణ నుంచి వాళ్లకు రెండేళ్లు నిండేదాకా అన్నమాట. ఈ సమయంలో సాధ్యమైనంత వరకూ చక్కెర వాడకాన్ని తగ్గించాలని చెబుతున్నారు పరిశోధకులు. దానివల్ల వారి భవిష్యత్తు ఆరోగ్యానికీ బాటలు వేసినట్లే అట. మొదటి వెయ్యి రోజుల్లో చక్కెర తక్కువగా తిన్న వారిలో భవిష్యత్తులో క్యాన్సర్ ముప్పు తక్కువగా ఉండడంతోపాటు, జీవ సంబంధమైన వృద్ధాప్యం నెమ్మదిగా జరుగుతుందని గుర్తించారు. అంతేకాదు, వాళ్ల వయసు 70 దాటాక కూడా తక్కువ చక్కెరకు ప్రాధాన్యతనిస్తూ, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను కొనసాగిస్తున్నారట. దీని కోసం పరిశోధకులు ఓ అరుదైన ప్రయోగం చేశారు. రెండో ప్రపంచ యుద్ధం తరవాత చాలాకాలం బ్రిటన్ చక్కెర రేషనింగ్ అమలులోకి తెచ్చింది. 1953లో అది ముగియడంతో ప్రజలు ఎక్కువ చక్కెర తినడం ప్రారంభించారట. అందుకే... 1951–56మధ్య బ్రిటన్‌లో జన్మించిన వేలమందికి సంబంధించిన హెల్త్ డేటాను పరిశీలించారు. వాళ్లు గర్భంలో ఉన్నప్పుడు, బాల్యంలో భిన్నంగా చక్కెర ప్రభావానికి లోనయినట్లు గుర్తించి, అది వారిలో ఎలాంటి మార్పులు తీసుకొచ్చిందో గమనించారు.



సాధారణంగా, రెండేళ్లలోపు పిల్లల్లో శరీరం వేగంగా అభివృద్ధి చెందుతూ ఉంటుంది. జీవక్రియ రూపుదిద్దుకోవడంతోపాటు, రోగనిరోధక వ్యవస్థ కూడా బలపడుతుంటుంది. రుచి ప్రాధాన్యతలు ఏర్పడేది కూడా ఇప్పుడే. అవే జీవితాంతమూ కొనసాగుతాయి. అందుకే, ఈ దశలో పెట్టే ఆహారం ఎంతో కీలకమని, ముఖ్యంగా పంచదారకి దూరంగా ఉంచాలని తల్లిదండ్రులకు సూచిస్తున్నారు నిపుణులు.

## తిన్న వెంటనే.. ఇలా చేస్తే!

భోజనం చేసిన వెంటనే.. చేసే కొన్ని పొరపాట్ల కారణంగా జీర్ణ వ్యవస్థ పనితీరుపై ప్రతికూల ప్రభావం పడుతుందని, తద్వారా కొంతమందిలో లేనిపోని అనారోగ్యాలకు దారి తీస్తుందని చెబుతున్నారు నిపుణులు.

తిన్న వెంటనే స్నానం చేస్తుంటారు కొందరు. అలాంటి వారు ఈ అలవాటును మానుకోవడం మంచిదని చెబుతున్నారు నిపుణులు. సాధారణంగా తీసుకున్న ఆహారం జీర్ణం కావడానికి తగిన శక్తి, పొట్టకు సరైన రక్తప్రసరణ అవసరం. అయితే స్నానం రక్తప్రసరణపై ప్రభావం చూపి శరీర ఉష్ణోగ్రతను అదుపు చేస్తుందట. ఫలితంగా ఆహారం జీర్ణం కావడానికి మరింత ఎక్కువ సమయం పడుతుంది. దీని కారణంగా పొట్టలో అసౌకర్యం కలిగే అవకాశం ఉంటుందంటున్నారు నిపుణులు. భోజనం చేసిన వెంటనే కొంతమందికి టీ/కాఫీ తాగే అలవాటుంటుంది. అయితే దీనివల్ల మనం తీసుకున్న ఆహారంలోని వివిధ పోషకాలను శరీరం గ్రహించే శక్తి క్షీణిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే పండ్లను భోజనం చేసిన తర్వాత కన్నా.. బ్రేక్‌ఫాస్ట్‌గా, మిడ్‌మీల్‌గా (అల్పాహారం, లంచ్‌కి మధ్యలో), అదీ కాదంటే సాయంత్రం స్నాక్‌గా తీసుకుంటే మంచి ఫలితం ఉంటుందంటున్నారు. అయితే ఒక్కొక్కరి ఆరోగ్య స్థితి, శరీరతత్వం ఒక్కోలా ఉంటాయి. కాబట్టి ఈ సమస్యలన్నీ అందరిలోనూ తలెత్తాలని లేదు. ఒకవేళ ఈ అలవాట్ల కారణంగా ఆరోగ్యపరంగా ఏదైనా అసౌకర్యం కలిగినట్లనిపిస్తే వెంటనే వాటిని ఆపేసి.. డాక్టర్ సలహా తీసుకోవడం మంచిదన్నది నిపుణుల సూచన.



## యూరిక్ యాసిడ్‌ను తగ్గించే ఈ ఐదు పానీయాల గురించి మీకు తెలుసా..?

యూరిక్ యాసిడ్ సమస్యతో బాధపడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ఈ సమస్యతో బాధపడే వారు మందులపై మాత్రమే ఆధారపడాల్సిన అవసరం లేదు. ఇంట్లో సులభంగా లభించే ఆహార పదార్థాలతో తయారుచేసే కొన్ని పానీయాలు సహజంగా యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. శరీరంలో ప్యూరిన్‌లు విచ్ఛిన్నమైనప్పుడు యూరిక్ యాసిడ్ తయారవుతుంది. ఇది మూత్రపిండాల (Kidneys) ద్వారా బయటకు పోతుంది. కానీ యూరిక్ యాసిడ్ ఎక్కువైతే కీళ్లలో చిన్న స్ఫటికాలు ఏర్పడి నొప్పి, వాపు కలిగిస్తాయి. యూరిక్ యాసిడ్ స్థాయి ఎక్కువైతే గౌట్ సమస్య వస్తుంది. కీళ్లలో నొప్పి, వాపు, మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే అవకాశం ఉంటుంది. యూరిక్ యాసిడ్‌ను తగ్గించే ఆ ఐదు పానీయాలు ఏవో తెలుసుకుందాం.. రోజూ ఉదయం ఖాళీ కడుపుతో నీరు తాగడం చాలా మంచిది. ఇది శరీరంలో ఉన్న యూరిక్ యాసిడ్‌ను పలుచబరచి, మూత్రం ద్వారా బయటకు పంపడంలో సహాయపడుతుంది.

దోసకాయ జ్యూస్ : దోసకాయలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది శరీరాన్ని చల్లగా ఉంచి, యూరిక్ యాసిడ్‌ను బయటకు పంపడంలో సహాయపడుతుంది. అలాగే వాపును తగ్గిస్తుంది.



కలబంద జ్యూస్ జీర్ణ వ్యవస్థను శుభ్రపరుస్తుంది. ఇది వాపును తగ్గించి, కీళ్ల నొప్పి నుంచి ఉపశమనం ఇస్తుంది.

క్యారెట్ జ్యూస్ : క్యారెట్లలో ఉండే పోషకాలు శరీరానికి శక్తినిస్తాయి. ఇది మూత్రపిండాల పని తీరును మెరుగుపరచి, యూరిక్ యాసిడ్ నియంత్రణకు సహాయపడుతుంది.

గ్రీన్ టీ : గ్రీన్ టీలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇది శరీరంలో ఉన్న హానికర పదార్థాలను తగ్గించి, యూరిక్ యాసిడ్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఈ పానీయాలు సహజంగా సాయపడతాయి కానీ సమస్య ఎక్కువగా ఉంటే తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలి.

## నిద్రకీ... స్వీట్ స్పాట్!

రాత్రంతా మేల్కోవడం, లేదంటే రోజంతా నిద్రపోవడం.... చాలామంది అమ్మాయిలకు ఇది అలవాటే కదా! కానీ, దానివల్ల త్వరగా వృద్ధాప్యం వస్తుందని మీకు తెలుసా? అవును... నిద్రకీ ఓ పరిమితి ఉంది. అది ఎక్కువైనా, తక్కువైనా ముప్పేనట. ఆరుగంటల కంటే తక్కువ నిద్రపోయినా లేదూ ఎనిమిది గంటల కంటే ఎక్కువ నిద్రపోయినా... ఇవి రెండూ ఏజింగ్ త్వరగా అయ్యేందుకు కారణమవుతున్నాయని 'నేచర్' తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. దీనివల్ల మెదడు, గుండె, వ్యాధి నిరోధక శక్తి మీద ప్రతికూల ప్రభావం పడుతుందట. నిద్ర బాగా తక్కువైనప్పుడు మధుమేహం, ఊబకాయం, హృద్రోగాల ముప్పు అధికంగా ఉంటే.. ఎక్కువ నిద్ర అనేది మానసిక సమస్యలు, వాపు, జీవక్రియ సమస్యలతో ముడిపడి ఉంటుంది. అందుకే, మధ్యస్థంగా 6.4– 7.8 గంటలు నిద్రపోయే వ్యక్తులలో శరీర అవయవాలన్నీ సక్రమంగా పనిచేసి, వృద్ధాప్య ఛాయలను ఆలస్యం చేస్తాయట. అందుకే, ఈ మధ్యస్థ సమయాన్ని 'స్వీట్ స్పాట్'గా పరిగణిస్తున్నారు శాస్త్రవేత్తలు. మరి మీరు ఎలా నిద్ర పోతున్నారు?!



## వెల్లుల్లి.. తింటున్నారా?

ఉల్లిలాగే.. వెల్లుల్లి కూడా ఆరోగ్యానికి ఎంతో మంచిది. వెల్లుల్లిని రోజూ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా పలు ఆరోగ్య ప్రయోజనాలు పొందచ్చంటున్నారు నిపుణులు. వెల్లుల్లిని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అది శరీరం లోపల రక్తం గడ్డ కట్టకుండా కాపాడుతుందట. ఇందులోని యాంటీ క్లాటింగ్ గుణాలే దీనికి కారణం. ముఖ్యంగా గుండె జబ్బులతో బాధపడే వారు వెల్లుల్లిని రోజూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల గుండెకు రక్తప్రసరణ మెరుగుపడుతుందని నిపుణులు చెబుతున్నారు. అయితే అప్పటికే మందులు వాడుతున్న వారికి ఇది ప్రత్యామ్నాయం కాదంటున్నారు. అలాగే వివిధ రకాల శస్త్ర చికిత్సలు చేయించుకోబోయే వారు వెల్లుల్లి వినియోగం విషయంలో ఓసారి వైద్యుడిని సంప్రదించి తగిన సలహా తీసుకోవాలని సూచిస్తున్నారు నిపుణులు.

అధిక బరువుతో ఇబ్బందిపడేవారు వెల్లుల్లిని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల ప్రయోజనం పొందే అవకాశాలున్నాయంటున్నారు నిపుణులు. కారణం వెల్లుల్లిలో ఉండే అలిసిన్ అనే పదార్థమే. ఇందులోని ఔషధ గుణాలు రక్తంలోని ట్రైగ్లిజరైడ్స్‌ని తగ్గించి, శరీర బరువును తగ్గించడంలో సహకరిస్తాయని చెబుతున్నారు.

వెల్లుల్లి తీసుకోని వారితో పోల్చితే.. తరచూ ఆహారంలో భాగంగా దీన్ని తీసుకునే వారిలో జలుబు, ఊపిరితిత్తులకు సంబంధించిన సమస్యలు తక్కువగా వస్తాయట. వీటితో పాటు వెల్లుల్లిలోని యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాల కారణంగా గొంతు సంబంధిత సమస్యలు బాధించవట. అందుకే గొంతు నొప్పితో బాధపడేవారు వెల్లుల్లిని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చంటున్నారు నిపుణులు.




## ఎన్ఎస్ఈలో 1%వాటా విక్రయించనున్న ఎస్బీఐ గ్రూప్

నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) రూ.30,000 కోట్ల ఐపీఓ సందర్భంగా, ఆ సంస్థలో తమకున్న వాటాలో 1 శాతాన్ని విక్రయించాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ), దాని అనుబంధ సంస్థ ఎస్బీఐ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్ యోచిస్తున్నాయి. ఈ విషయాన్ని ఎస్బీఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి ధ్రువీకరించారు. ఎస్బీఐ 15.90 లక్షల షేర్లను విక్రయించడం ద్వారా ఎన్ఎస్ఈలో వాటాను 0.65% మేర తగ్గించుకోనుంది. ప్రస్తుతం ఎస్బీఐకి ఎన్ఎస్ఈలో 3.23% వాటా ఉంది. ఎస్బీఐ క్యాపిటల్ మార్కెట్స్ 8.78 లక్షల షేర్లను విక్రయించడం ద్వారా, 0.35% వాటా తగ్గించుకోనుంది. ఎస్బీఐ క్యాపిటల్ మార్కెట్స్‌కు ప్రస్తుతం ఎన్ఎస్ఈలో 4.33% వాటా ఉంది.




# నష్టాల్లో ముగిసిన సూచీలు..



దేశీయ స్టాక్‌మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. భౌగోళిక ఉద్రిక్త పరిస్థితులు సూచీలపై మరోసారి ప్రభావం చూపాయి. అమెరికా– ఇరాన్ పరస్పరం దాడులకు దిగడం, క్రూడాయిల్ ధరలు మళ్లీ పెరగడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దీంతో అంతర్జాతీయ మార్కెట్లతో పాటు మన మార్కెట్ సూచీలు నష్టపోయాయి. ముఖ్యంగా ఐటీ, మెటల్, రియల్టీ, మీడియా షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. అంతర్జాతీయ మార్కెట్‌ల నుంచి ప్రతికూల సంకేతాలతో సెన్సెక్స్ ఉదయం 77,130.73 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 77,264.51) వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 76,751.32 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 307.24 పాయింట్ల నష్టంతో 76,957.27 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 95.25 పాయింట్ల నష్టంతో 24,080.40 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 95.22గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, ఐటీసీ, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఇన్ఫోసిస్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. సన్‌ఫార్మా, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఎస్బీఐ, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 91.31 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4,451 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.


# జీఎస్టీ 2.0 లేకుంటే పరిస్థితి ఇంకోలా ఉండేది: మారుతీ ఛైర్మన్

కేంద్ర ప్రభుత్వం గతేడాది తీసుకొచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణల వల్ల ఆటోమొబైల్ ఇండస్ట్రీతో పాటు, అన్ని రంగాలకు ఊతం లభించిందని మారుతీ సుజుకీ ఇండియా ఛైర్మన్ ఆర్‌సీ భార్గవ అన్నారు. పశ్చిమాసియా యుద్ధ ప్రభావం ఉన్నా.. ఆయా రంగాలు రాణిస్తున్నాయంటే ఈ పన్ను సంస్కరణలే కారణమన్నారు. దీని వల్ల అనిశ్చితి పరిస్థితులను ఎదుర్కోవడానికి అవసరమైన రక్షణ లభించిందని పేర్కొన్నారు. కంపెనీ వార్షిక సాధారణ సమావేశం సందర్భంగా వాటాదారులనుద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రస్తుతం చిన్న కార్ల మార్కెట్ వేగంతో దూసుకెళుతుందన్నారు. గడిచిన ఐదేళ్లలో సాధించిన వృద్ధి కంటే, గతేడాది సెప్టెంబరులో ప్రకటించిన జీఎస్టీ సంస్కరణలు అందుకు ఊతమిచ్చాయని పేర్కొన్నారు. పశ్చిమాసియా యుద్ధ పరిస్థితుల వల్ల కొన్ని సవాళ్లు ఉన్నా.. దేశ ఆర్థిక వ్యవస్థ రాణిస్తోందంటే కారణం జీఎస్టీలో మార్పులే కారణమన్నారు. ఒకవేళ జీఎస్టీపై నిర్ణయం తీసుకోకపోయి ఉంటే.. గడ్డు పరిస్థితులు ఎదుర్కోవాల్సి వచ్చేదన్నారు. జీఎస్టీ సంస్కరణల అనంతరం ఆటోమొబైల్ పరిశ్రమ గురించి తాను వేసిన అంచనాలు నిజమయ్యాయని ఈ సందర్భంగా భార్గవ పేర్కొన్నారు. సంస్కరణల ఫలాలు కేవలం ఆటోమొబైల్ రంగానికే కాకుండా.. దేశ ఆర్థిక వ్యవస్థలోని ఇతర రంగాలకూ విస్తరించాయన్నారు. దేశ జీడీపీ అంచనాల కంటే మెరుగ్గా రాణిస్తోందన్నారు. ఈ చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్న ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. అభివృద్ధిని వేగవంతం చేయడానికి, భారత ఆర్థిక వ్యవస్థలో పోటీతత్వాన్ని పెంచడానికి, విస్తృత ఆర్థిక కార్యకలాపాల ద్వారా మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించడానికి అవసరమైన సంస్కరణలకు మద్దతు ఇవ్వాలని అన్ని రాజకీయ పార్టీలను కోరారు. దేశ బలం దాని ఆర్థిక వ్యవస్థపై ఆధారపడి ఉంటుందని భార్గవ పేర్కొన్నారు.





## కుంగిన జీ ఎంటర్‌టైన్‌మెంట్ షేర్లు

ఎస్సెల్ గ్రూప్ ఛైర్మన్ సుభాష్‌చంద్రకు చెందిన మీడియా కంపెనీ జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ షేర్లు కుంగాయి. సోమవారం నాటి ట్రేడింగ్ సెషన్‌లో ఇంట్రాడేలో 14 శాతం మేర క్షీణించాయి. రూ.86.90 వద్ద కనిష్ఠాన్ని తాకాయి. ఆ తర్వాత కాస్త కోలుకున్నాయి. గడిచిన నాలుగు సెషన్లలో ఈ షేరు విలువ



17 శాతం మేర పతనమై.. మూడు నెలల కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ఎన్‌సీఎల్‌టీ తీర్పునకు వ్యతిరేకంగా కెనరా బ్యాంక్, యూనియన్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ అప్పీల్‌కు వెళతామని ప్రకటించిన నేపథ్యంలో ఈ షేర్లు కుంగాయి. ఎస్సెల్ గ్రూప్ వ్యవస్థాపకులు సుభాష్ చంద్ర వ్యక్తిగత దివాలా పరిష్కార ప్రణాళిక ఆమోదం పొందడంపై అసమ్మతి రుణదాతలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశారు. రుణదాతలు పేర్కొన్న రూ.22,006.57 కోట్ల క్లెయిమ్‌లకు గానూ కేవలం రూ.6.5 కోట్లే చెల్లించేలా ఉన్న దివాలా ప్రణాళికకు ఎన్‌సీఎల్‌టీ ఆమోదం తెలపడంతో ఈ వివాదం మొదలైంది. దీనిపై బ్యాంకులు అభ్యంతరం వ్యక్తంచేస్తున్నాయి. ఆయన కుటుంబంతో సంబంధం ఉన్న 5 ఆర్థిక సంస్థల ఓట్లతోనే రుణ ప్రణాళిక ఆమోదం పొందినట్లు ఆరోపిస్తున్నాయి. దీంతో ఈ వ్యవహారంపై అప్పీల్‌కు వెళ్లనున్నట్లు ప్రకటించాయి. అయితే, ఈ రుణాలకు తాను వ్యక్తిగత హామీదారుగా మాత్రమే ఉన్నానని, అసలు క్లెయిమ్ రూ.3,992 కోట్లు మాత్రమేనని సుభాష్ చంద్ర పేర్కొనడం గమనార్హం.

## అంతరిక్ష రంగం తరహాలో అణు విద్యుదుత్పత్తి!



అంతరిక్షరంగంలో ప్రైవేటు సంస్థలకు అవకాశం కల్పించాక, ఎంతటి విజయాలు లభిస్తున్నాయో చూస్తున్నామని.. అదే తరహాలో అణు ఇంధన రంగంలోనూ వాణిజ్య ఉత్పత్తికి ప్రైవేటు సంస్థలకు అవకాశం కల్పించాలని దేశ అణు కార్యక్రమంతో 5 దశాబ్దాలకు పైగా అనుబంధం ఉన్న టాటా కన్సల్టింగ్ ఇంజినీర్స్ (టీసీఈ) కోరింది. అణు ఇంధన విభాగం (డీఏఈ) జాతీయ వ్యూహాత్మక లక్ష్యాలపై ప్రధానంగా దృష్టి కొనసాగిస్తూనే, వాణిజ్య విద్యుత్ ఉత్పత్తి బాధ్యతలను ప్రైవేటు సంస్థలకు బదిలీ చేయాలని విజ్ఞప్తి చేసింది. అంతరిక్ష రంగం వృద్ధి వేగాన్ని పెంచడంలో తోడ్పడిన ప్రభుత్వ రంగ అంతరిక్ష సంస్థ ఇస్రో నుంచి ఈ విషయంలో డీఏఈ స్ఫూర్తిని పొందాలని టీసీఈ ఎండీ, సీఈఓ అమిత్ శర్మ సూచించారు. 'డీఏఈ జాతీయ వ్యూహాత్మక లక్ష్యాల కోసం ఏర్పాటైందే కానీ విద్యుత్ ఉత్పత్తి చేయడానికి కాదు. అది తన ప్రధాన గుర్తింపును నిలుపుకోవాలి. అణు విద్యుదుత్పత్తిపై ప్రైవేటు రంగాన్ని పూర్తిగా పని చేయనివ్వాల'ని అమిత్ కోరారు. ప్రైవేటు రంగ సంస్థలు తమ నమూనాలను పరీక్షించుకునేందుకు, ముంబయిలోని బాబా అటామిక్ రీసెర్చ్ కేంద్రం (బార్క్) వంటి సంస్థల్లోని ప్రయోగశాలలను అందుబాటులో ఉంచాలని అమిత్ సూచించారు. చైనా, అమెరికా, దక్షిణ కొరియా వంటి దేశాలు ఇప్పటికే వ్యవస్థాగత కార్యక్రమాల ద్వారా ఇలాంటి చర్యలు చేపడుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

# టాటా ఈవీ బుకింగులు మూడింతలు

విద్యుత్ వాహన (ఈవీ) విభాగంలో మార్కెట్ వాటాను టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ లిమిటెడ్ (టీఎంపీవీ) పెంచుకుంటోంది. గత 6 నెలల్లో ఈవీ బుకింగుల్లో మూడు రెట్ల పెరుగుదల నమోదైందని సంస్థ తెలిపింది. అయితే ఉత్పత్తి సామర్థ్యం పరిమితంగా ఉండటంతో, ఆర్డర్లను వెంటనే ఇవ్వలేకపోతున్నట్లు తెలిపింది. 'గత 2–3 నెలలను గమనిస్తే మేము ప్రతి నెలా మార్కెట్ వాటా పెంచుకుంటున్నాం. గత 6 నెలల్లో మాకు, మార్కెట్‌లో రెండో స్థానంలో ఉన్న సంస్థకు మధ్య వ్యత్యాసం మరింత పెరిగింది. ఈవీల బుకింగుల్లో మేము 3 రెట్ల వృద్ధి సాధించాం. మాకు ఉన్న ఏకైక పరిమితి మా ఉత్పత్తి సామర్థ్యమే' అని టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ ముఖ్య వాణిజ్య అధికారి (సీఓఓ) వివేక్ శ్రీవత్స వెల్లడించారు. టీఎంపీవీలో టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ భాగంగా ఉంది. 'వినియోగదార్లకు మా ఉత్పత్తులపై నమ్మకం పెరుగుతున్నందునే, ఇంతటి గిరాకీ లభిస్తోంది. వివిధ రకాల అవసరాలకు సరిపోయే ఈవీలను విస్తృత శ్రేణిలో అందిస్తున్నామ'ని శ్రీవత్స తెలిపారు. ప్రస్తుత జోరు గమనిస్తే సెప్టెంబరు–డిసెంబరు (పండల) కాలం చరిత్రలోనే అత్యంత ఉత్సాహభరితంగా ఈవీలకు ఉంటుందని ఆశిస్తున్నట్లు



పేర్కొన్నారు. తమ విద్యుత్ వాణిజ్య వాహనాల (సీవీల)కూ గిరాకీ బలంగా ఉంటుందని అంచనా వేస్తున్నట్లు టాటా మోటార్స్ లిమిటెడ్ ఎండీ, సీఈఓ గిరీశ్ వాఘ్ తెలిపారు. చైనా నుంచి రావాల్సిన బ్యాటరీ సెల్స్ సరఫరాలో ఆటంకాల వల్ల తమ ఇంట్రా ఈవీపై ప్రభావం పడిందని.. సెప్టెంబరు చివరికి ఈ సమస్యలు పూర్తిగా పరిష్కారమవుతాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈవీలకు సానుకూల గిరాకీ ఉన్నట్లు చెప్పారు. గత ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థంలో కనిపించిన ఊపును కొనసాగిస్తూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో 3,400కు పైగా విద్యుత్ వాణిజ్య వాహనాలకు ఆర్డర్లు లభించినట్లు వెల్లడించారు. 'పీఎం–ఇబస్ సేవా'లో కొత్త టెండర్లు రాబోతున్నాయని, వాటిపైనా ఆశాభావంతో ఉన్నామని వాఘ్ వెల్లడించారు. పూర్తిగా రిటెయిల్ విపణిలో ఉన్న చిన్న వాణిజ్య వాహనాల (ఎస్‌సీవీ) పికప్ విభాగం చాలా బాగా రాణిస్తోందని ఆయన పేర్కొన్నారు. 2026–27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో కంపెనీ విద్యుత్ ఎస్‌సీవీల్లో 4 రెట్లకు పైగా వృద్ధి నమోదు చేసింది. సుమారు 3,200 వాహనాలు విక్రయించింది. 850కి పైగా ఈవీ బస్సుల ఆర్డర్లు ఉన్నాయి.




## జర్మనీ నాలుగోసారి



పురుషుల హాకీ ప్రపంచకప్‌ను జర్మనీ నిలబెట్టుకుంది. ఆదివారం ఉత్కంఠభరిత ఫైనల్లో ఆ జట్టు 1–0తో స్పెయిన్‌పై విజయాన్నందుకుంది. ఈ గెలుపుతో అత్యధిక టైటిళ్లు (4) సాధించిన దేశంగా పాకిస్థాన్‌తో సమంగా నిలిచింది. తుదిపోరులో రెండు జట్లూ నువ్వానేనా అన్నట్లు తలపడ్డాయి. ముఖ్యంగా ఇరు దేశాల రక్షణశ్రేణి ఆకట్టుకుంది. తొలి పది నిమిషాల్లోనే జర్మనీ, స్పెయిన్‌లకు పెనాల్టీ కార్నర్‌లు దక్కినప్పటికీ సద్వినియోగం చేసుకోలేకపోయాయి. దీంతో మ్యాచ్ సగం అయ్యేసరికి ఏ జట్టూ గోల్స్ ఖాతా తెరవలేకపోయింది. మూడో క్వార్టర్‌లో స్పెయిన్ దాదాపు పదిసార్లు జర్మనీ గోల్‌పోస్టుపై దాడులు జరిపినప్పటికీ ఫలించలేదు. 44వ నిమిషంలో మైకెల్ స్ట్రూతాఫ్ బంతిని నెట్‌లోకి పంపించి జర్మనీని ఆధిక్యంలోకి తీసుకెళ్లాడు. తర్వాత కూడా స్కోరు సమం చేసేందుకు స్పెయిన్ దూకుడు పెంచింది. కానీ జర్మనీ డిఫెన్స్ ముందు ఆ జట్టు ప్రయత్నాలు సఫలం కాలేదు. అంతకుముందు రసవత్తరంగా సాగిన మూడో స్థానం మ్యాచ్‌లో అర్జెంటీనా 2–1తో ఆతిథ్య నెదర్లాండ్స్‌ను ఓడించింది.

# అప్పుడు మేం జాగ్రత్తగా ఉండాల్సింది..

# బీసీసీఐతో చర్చిస్తున్నాం: తమీమ్



భారత్‌తో సిరీస్ నిర్వహించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్లు బంగ్లాదేశ్ బోర్డు ఛైర్మన్ తమీమ్ ఇక్బాల్ వెల్లడించాడు. అయితే, గతంలో వరల్డ్ కప్ వివాదం సమయంలో తాము ఇంకాస్త జాగ్రత్తగా ఉండాల్సిందని అంగీకరించాడు. ముస్తాఫిజుర్ రెహమాన్ అంశం కూడా చాలా దూరం వెళ్లిందని తెలిపాడు. రాజకీయాలను క్రీడలతో ముడిపెట్టొద్దని కోరాడు. ఈ సందర్భంగా టీమ్‌ఇండియా తప్పకుండా బంగ్లాదేశ్ పర్యటనకు వస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశాడు. 'భారత్‌తో సిరీస్ జరగాలా వద్దా? అనే దానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ఈ విషయంలో రెండు బోర్డులూ చిత్తశుద్ధితోనే ఉన్నాయి. అందుకోసం క్రికెట్ క్యాలెండర్‌లో విండో కూడా ఉంచాం. ఎప్పుడు జరుగుతుందనేది అనేది మాత్రం ప్రస్తుతం చెప్పలేను. తప్పకుండా బంగ్లాదేశ్‌లో భారత్ పర్యటిస్తుందని ఆశిస్తున్నా'' అని తమీమ్ తెలిపాడు. ''ముస్తాఫిజుర్ రెహమాన్ అంశంతో దేశం మొత్తం తీవ్ర నిరుత్సాహానికి గురైంది. కానీ, మా బోర్డు ఇంకాస్త జాగ్రత్తగా వ్యవహరించాల్సింది. వరల్డ్ కప్‌లో ఆడి ఉంటే బాగుండేది. అప్పుడు కూడా నేను ఇదే మాట చెప్పా. వివాదం మొదలైన తొలి రోజే వెనక్కి తీసుకురాలేనంత దూరం దాన్ని లాగితే.. సమస్యను పరిష్కరించడం కష్టతరంగా మారుతుంది. ఇక, క్రీడలను ఎప్పుడూ రాజకీయాలతో ముడిపెట్టొద్దు. ఇరాన్‌ను చూడండి.. అమెరికాతో యుద్ధం జరుగుతున్నా సరే ఫుట్‌బాల్ వరల్డ్ కప్ ఆడేందుకు వెళ్లింది. భారత్ – బంగ్లా సమస్య కంటే కూడా ఆ రెండు దేశాల సమస్య ఇంకా పెద్దదే కదా. మేం గత వరల్డ్ కప్ ఆడాల్సింది. మరింత సంయమనంతో పరిస్థితిని అదుపులోకి తీసుకొస్తే బాగుండేది'' అని తమీమ్ వ్యాఖ్యానించాడు. ఈ ఏడాది ఆరంభంలో బంగ్లాదేశ్‌లో హిందువులపై వరుస దాడుల నేపథ్యంలో భారత్‌తో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అలాంటి సమయంలో ముస్తాఫిజుర్‌ను ఐపీఎల్‌లో ఆడించనుండటంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. దీన్ని పరిగణనలోకి తీసుకున్న బీసీసీఐ.. బంగ్లా పేసర్‌ను రిలీజ్ చేయాలని కేకేఆర్‌ను ఆదేశించింది. దీంతో అతడిని కోల్‌కతా జట్టు నుంచి రిలీజ్ చేసింది.

# అఫ్గాన్‌తో టీ20 సిరీస్‌కు హార్దిక్ - నితీశ్ కుమార్ రెడీ?



దాదాపు ఐదు నెలల తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగు పెట్టేందుకు హార్దిక్ పాండ్య సిద్ధమయ్యాడు. సెప్టెంబర్‌లో అఫ్గానిస్థాన్‌తో భారత్ టీ20 సిరీస్‌ను ఆడనుంది. టీమ్‌ను ఇంకా ప్రకటించలేదు. అయితే, తాను సెలక్షన్స్‌కు అందుబాటులో ఉంటానని హార్దిక్ సమాచారం ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. అతడితో పాటు తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి కూడా గాయం నుంచి కోలుకున్నాడు. వీరిద్దరూ ప్రస్తుతం బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్(CoE)లో ఉన్న సంగతి తెలిసిందే. వాషింగ్టన్ సుందర్ సీవోఈలో ఫిట్‌నెస్‌ను నిరూపించుకోవాల్సి ఉంది. ఇప్పుడు అతడు చెన్నైలో ఉన్నాడు. సెప్టెంబర్ రెండో వారం నుంచి భారత్ వేదికగా అఫ్గాన్ టీ20 సిరీస్‌ను ఆడనుంది. ఈ వారంలోనే టీమ్‌ఇండియాను సెలక్షన్ కమిటీ ప్రకటించే అవకాశం ఉంది. ఇక బుమ్రా విషయంలోనూ మేనేజ్‌మెంట్ ఆచితూచి వ్యవహరిస్తోంది. అఫ్గాన్‌తో టీ20 సిరీస్‌లో అతడు ఆడే అవకాశాలు తక్కువ. ఆసియా గేమ్స్‌తోపాటు అక్టోబర్‌లో న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్ నేపథ్యంలో బుమ్రాపై వర్క్‌లోడ్ లేకుండా చూడాల్సిన అవసరం ఉంది. ''అఫ్గాన్‌తో పొట్టి సిరీస్ కోసం జట్టు ఎంపికే తొలి లక్ష్యం. అందుబాటులో ఉండే ప్లేయర్లపై ఇప్పటికే సెలక్షన్ కమిటీ దృష్టిసారించింది. గాయాల నుంచి కోలుకుని ఫిట్‌నెస్ సాధిస్తేనే వారిని పరిగణనలోకి తీసుకుంటారు. నితీశ్, హార్దిక్ చాన్నాళ్ల నుంచి సీవోఈలో ఉన్నారు. వ్యక్తిగత కమిట్‌మెంట్స్ నేపథ్యంలో అప్పుడప్పుడు బయటకు వెళ్లారు. నితీశ్ కేవలం వారాంతంలోనే ఇంటికి వెళ్లి వచ్చేవాడు. పాండ్య బెంగళూరుకు మారిపోయాడు. ఇక సుందర్ కూడా ఫిట్‌నెస్‌ను నిరూపించుకొంటే సెలక్షన్స్‌కు అందుబాటులో ఉన్నట్లే'' అని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి.

# తొలి రౌండ్‌లోనే జకోవిచ్‌కు షాక్



యూఎస్ ఓపెన్‌లో అప్పుడే సంచలనం నమోదైంది. టెన్నిస్ దిగ్గజం నొవాక్ జకోవిచ్‌కు ఆదిలోనే షాక్ తగిలింది. 25వ గ్రాండ్‌స్లామ్ లక్ష్యంతో బరిలోకి దిగిన అతడికి.. అర్జెంటీనాకు చెందిన పాతికేళ్ల కుర్రాడు మరియానో నవోనె రూపంలో తొలి రౌండ్‌లోనే చుక్కెదురైంది. దాదాపు నాలుగున్నర గంటలపాటు సాగిన ఈ పోరులో నవోనె అనూహ్య విజయం సాధించాడు. 7–6 (7/5), 5–7, 4–6, 6–2, 6–1 తేడాతో జకోవిచ్‌పై గెలిచాడు. ఓటమి అనంతరం జకో భావోద్వేగంతో కోర్టును వీడాడు.

టైటిల్ ఫేవరెట్‌గా తొలి రౌండ్ బరిలోకి దిగిన జకోవిచ్‌కు ఈ మ్యాచ్ అంత తేలికేం కాదని మొదటి సెట్ నుంచే అర్థమైంది. నవోనె అద్భుతంగా ఆడటంతో జకోకు గట్టి పోటీ తప్పలేదు. మొదటి సెట్‌ను 6–7తో కోల్పోయాడు. కానీ, ఆ తర్వాత పుంజుకొని వరుసగా రెండు సెట్లను గెలిచి ఆధిక్యంలోకి వచ్చాడు. అయితే, నాలుగో సెట్‌ను మళ్లీ కోల్పోయి జకోవిచ్ ఇబ్బందుల్లో పడ్డాడు. ఇక్కడి నుంచే శారీరకంగానూ ఇబ్బంది పడ్డాడు. న్యూయార్క్ ఉక్కపోతకు తట్టుకోలేక పలుమార్లు ఐస్ బ్యాగ్‌ను మెడ, ముఖంపై ఉంచుకున్నాడు. చివరి సెట్‌కు ముందు మెడికల్ టైమౌట్ కూడా తీసుకున్నాడు. నడుం నొప్పితో చివర్లో వేగంగా కదలలేకపోయాడు. మరోవైపు కుర్రాడు నవోనె కీలక సమయంలో దూకుడు ప్రదర్శించాడు. చివర్లో వరుసగా సెట్లను గెలిచి మ్యాచ్‌ను సొంతం చేసుకున్నాడు. యూఎస్ ఓపెన్ ప్రారంభానికి ముందే సినర్ వైదొలిగిన సంగతి తెలిసిందే. ఇప్పుడు జకోవిచ్ కూడా నిష్క్రమించడంతో టెన్నిస్ స్టార్ అల్కరాజ్‌కు మార్గం సుగమం అయినట్లే. మెద్వెదెవ్, జ్వెరెవ్ వంటి ఆటగాళ్లు మాత్రమే అల్కరాజ్‌కు కాస్త పోటీ ఇవ్వగలరు.

## ఎందుకీ గాయం డ్రామా..? పాక్ ప్లేయర్‌ను వెక్కిరించిన స్టువర్ట్ బ్రాడ్

రెండో టెస్టులోనూ పాకిస్థాన్‌కు ఓటమి తప్పలేదు. ఇంగ్లాండ్ పూర్తి ఆధిక్యంతో విజయం సాధించింది. దీంతో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో పాకిస్థాన్ చివరి స్థానానికి చేరుకుంది. ఈ రెండు జట్లూ ఫైనల్‌కు వచ్చే అవకాశాలు లేవు. అయితే, రెండో టెస్టు సందర్భంగా ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ స్టువర్ట్ బ్రాడ్ చేసిన వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఇంతకీ అసలేం జరిగింది? బ్రాడ్ ఏమన్నాడు..? ఇంగ్లాండ్‌తో రెండో టెస్టులో పాకిస్థాన్‌కు 389 పరుగుల భారీ టార్గెట్ ఎదురైంది. కానీ, 194 పరుగులకే కుప్పకూలి భారీ తేడాతో ఘోర ఓటమిని చవిచూసింది. ఈ జట్టు ప్రధాన బ్యాటర్ ఇమామ్ ఉల్ హక్ గాయం కారణంగా బ్యాటింగ్‌కు దిగలేదు. అయితే, అతడు గాయంతో వార్మప్ చేస్తున్న దృశ్యాలు కెమెరాలో కన్పించాయి. దీనిపై స్టువర్ట్ బ్రాడ్ స్పందిస్తూ.. పాక్ ఆటగాడిని ఎద్దేవా చేశాడు. ''ఇదంతా డ్రామానే. కెమెరాల ముందు షో చేసేందుకే అన్నట్లుగా ఉంది. మీడియా, తన సహచరుల నుంచి అటెన్షన్ కోసం వార్మప్ చేస్తూ గాయం వల్ల బాధపడుతున్నట్లు కనిపించాడని అనిపించింది. ఇదంతా ఎవరూ చూడకుండా గదిలో చేస్తే ఫర్వాలేదు.



# సెప్టెంబర్ 6న #NBK111 టైటిల్ & రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్



**వుదయం సినిమా:** గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్‌బస్టర్ దర్శకుడు గోపీచంద్ మలినేని మోస్ట్ ఎవైటెడ్ మూవీ #NBK111 కోసం మరోసారి జతకట్టారు. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు భారీగా నిర్మిస్తున్నారు. బాలకృష్ణ పుట్టినరోజున విడుదలైన "ఎంట్రీ ఆఫ్ అన్ ఎరా" ఫస్ట్ గ్లింప్స్‌తో భారీ అంచనాలు రేకెత్తించింది. బాలయ్య పవర్ ఫుల్ అవతార్‌లో అదరగొట్టారు. #NBK111 నుంచి మరో పెద్ద అప్‌డేట్ రాబోతోంది. చిత్ర నిర్మాతలు సెప్టెంబర్ 6వ తేదీన టైటిల్, విడుదల తేదీని ప్రకటించనున్నారు. గ్లింప్స్ విడుదలైనప్పటి నుండి ప్రేక్షకులు ఈ సినిమా నుండి వచ్చే ప్రతి అప్‌డేట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'వీర సింహారెడ్డి' వంటి బ్లాక్‌బస్టర్‌ను అందించిన బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబినేషన్ కావడంతో మరిన్ని అంచనాలని పెంచుతోంది. #NBK111 లో మనోజ్ మంచు, కాజల్ అగర్వాల్ కీలక పాత్రలలో నటిస్తున్నారు. అరవింద్ ఎస్ కశ్యప్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, ఎస్ థమన్ సంగీతాన్ని సమకూరుస్తున్నారు. ఎ.ఎస్. ప్రకాష్ ప్రొడక్షన్ డిజైన్‌ను చూసుకుంటుండగా, నవీన్ నూలి ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. సాయి మాధవ్ బుర్రా సంభాషణలు అందిస్తుండగా, రామ్ లక్ష్మణ్, రవి వర్మ , వెంకట్ యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ చేస్తున్నారు. నటీనటులు: నందమూరి బాలకృష్ణ, మనోజ్ మంచు, కాజల్ అగర్వాల్.

# 'వేట'..పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభం



**వుదయం సినిమా:** ఎస్ఆర్‌డి ప్రొడక్షన్స్, ఈటీవీ విన్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'వేట'. సందీప్ సరోజ్, సాత్విక జంటగా ఫణి అడపాక, జయలక్ష్మీ అడపాక నిర్మాణంలో అశోక్ కోటిపల్లి తెరకెక్కిస్తున్న ఈ మూవీని సోమవారం (ఆగస్ట్ 31) నాడు ఘనంగా పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. ఈ పూజా కార్యక్రమాలకు కొణిదెల నాగబాబు, కేఎస్ రవి కుమార్, వీఎన్ ఆదిత్య, మెహర్ రమేష్, సాయి రాజేష్, ఎస్‌కేఎన్ తదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ముహూర్తపు సన్నివేశానికి నాగబాబు స్క్రిప్ట్ అందజేయగా.. కేఎస్ రవి కుమార్ క్లాప్ కొట్టారు. సాయి రాజేష్, ఎస్‌కేఎన్, వీఎన్ ఆదిత్య, ఫణి అడపాక కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో మెహర్ రమేష్, యదు వంశీ, అనుదీప్ దేవ్ పాల్గొన్నారు. ఈ ఈవెంట్‌లోహీరో సందీప్ సరోజ్ మాట్లాడుతూ .. ''కమిటీ కుర్రోళ్లు' చిత్రంతో అందరికీ పరిచయం అయ్యాను. ఈ రోజు మా కొత్త సినిమా ప్రారంభోత్సవం సందర్భంగా వచ్చిన నాగబాబు గారికి, ప్రతీ ఒక్కరికీ థాంక్స్. 'వేట' అనేది చిరంజీవి టైటిల్. మా ఈ కథకి ఈ టైటిల్ యాప్ట్‌గా ఉంటుంది. మా సినిమాని అందరూ సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నాను' అని అన్నారు. కేఎస్ రవి కుమార్ మాట్లాడుతూ .. 'డైరెక్టర్ అశోక్ 'వేట' కథని నాకు కాల్‌లో వివరించారు. కథ నాకు అద్భుతంగా అనిపించింది. అందరూ కొత్త వాళ్లు కలిసి పని చేస్తున్న ఈ చిత్రం పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను. ఈ చిత్రంలో ఊర్లో పెద రాయుడు టైపు పాత్ర నాది. నా కారెక్టర్ నాకు నచ్చింది. జెన్ జీ ఆడియెన్స్‌కి కూడా ఈ సినిమా నచ్చుతుంది. ఈ మూవీ బిగ్ సక్సెస్ అవుతుందని ఆశిస్తున్నాను' అని అన్నారు.దర్శకుడు అశోక్ కోటిపల్లి మాట్లాడుతూ .. ''వేట' మూవీ ప్రారంభోత్సవానికి వచ్చిన నాగబాబు గారికి, ఇతర అతిథులందరికీ ధన్యవాదాలు. ఇదే నా మొదటి సినిమా. కథ చెప్పిన వెంటనే కేఎస్ రవి కుమార్ గారు అంగీకరించారు. ఈ సినిమాతో నాకు అవకాశం ఇచ్చిన నిర్మాతలకు, ఈటీవీ విన్ టీంకు థాంక్స్' అని అన్నారు. నిర్మాత ఫణి అడపాక మాట్లాడుతూ .. ''ఈటీవీ విన్‌తో కలిసి చేస్తున్న మూడో ప్రాజెక్ట్. సందీప్ సరోజ్, సాత్విక జంటగా నటిస్తున్నారు.

# 'ధర్మస్థల నియోజకవర్గం' ప్రీ రిలీజ్ ఈవెంట్



**వుదయం సినిమా:** మూవింగ్ డ్రీమ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పతాకంపై సుమన్, సాయికుమార్, నటరాజ్, రాయంచ కొక్కుర వరుణ్ సందేశ్, వితికా షేరు ప్రధాన పాత్రలలో నటిస్తున్న చిత్రం 'ధర్మస్థల నియోజకవర్గం'. జై జ్ఞాన ప్రభ తోట దర్శకత్వంలో మేరుం భాస్కర్ నిర్మిస్తోన్న ఈ పొలిటికల్ ఎంటర్‌టైనర్ చిత్రం.. సెప్టెంబర్ 4న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. స్టార్ డైరెక్టర్ వి. వి. వినాయక్ ముఖ్య అతిథిగా ఈ రోజు హైదరాబాద్ లో ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 'ధర్మస్థల నియోజకవర్గం' గొప్ప సినిమా అవుతుంది – స్టార్ డైరెక్టర్ వి. వి. వినాయక్ చంద్రబోస్ కాల్ చేసి ఈ సినిమా గురించి చెప్పారు. డ్రగ్స్ కు వ్యతిరేకంగా దర్శకుడు జై జ్ఞాన ప్రభ మంచి సినిమా చేశాడంటూ ఆయన చెప్పారు. కథ బాగా నచ్చి ఈ సినిమాకు ఒక్క రూపాయి తీసుకోకుండా సంతోషంగా అన్ని పాటలు రాసినట్లు చంద్రబోస్ గారు నాతో అన్నారు. ఈ సినిమా గొప్ప సినిమా అవుతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఆయన అంతగా చెప్పిన తర్వాత నాకు కూడా ఇది గొప్ప సినిమా అవుతుందని అనిపించింది. ఈ చిత్రం ఘన విజయం సాధించి డైరెక్టర్, ప్రొడ్యూసర్, హీరో అందరికీ మంచి పేరు తీసుకురావాలి. నా మొదటి సినిమా ఆదిలో ఫస్ట్ పాట రాసింది చంద్రబోస్ గారే. డైరెక్టర్ జ్ఞాన ప్రభ మొదటి సినిమాకు కూడా చంద్రబోస్ గారే లిరిక్స్ రాశారు. ఈ సినిమా కూడా ఆది అంత ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నా. అన్నారు.

# 'కూర్మ అవతార్' ట్రైలర్ లాంచ్



**వుదయం సినిమా:** కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ ప్రధాన పాత్రలో హర్ష వర్ధన్ కడియాల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'కూర్మ అవతార్'. నరేంద్ర కొండ సమర్పణలో పంచవక్త్ర పిక్చర్స్ & రుక్విణ స్టూడియోస్ బ్యానర్స్ పై పూజిత, సేవిత నిర్మిస్తున్నారు. రాజ్ తరుణ్, వరలక్ష్మి శరత్ కుమార్, సాయి కుమార్, శివాజీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ రోజు మేకర్స్ ఈ సినిమా టీజర్ ని గ్రాండ్ గా లాంచ్ చేశారు. ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.టీజర్ లాంచ్ ఈవెంట్ లో నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. టీజర్ మైండ్ బ్లోయింగ్ గా ఉంది. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. డైరెక్టర్ హర్ష సర్ప్రైజ్ చేశాడు. ఈ సినిమా 'నరసింహ అవతార్', 'ఇరుముడి' సినిమాల్లాగే పెద్ద హిట్ అవుతుందని కోరుకుంటున్నాను. విజువల్స్ చూస్తుంటే ఈ సినిమా కోసం ఎంత కష్టపడ్డారో అర్థమవుతుంది. అలాగే రాజ్ తరుణ్ గారు, వరలక్ష్మి శరత్‌కుమార్ గారు, టీమ్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్. సాయికుమార్ గారు 'ఇరుముడి' సినిమాలో మొన్ననే గురుస్వామిగా ఈ రెండు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించారు. ఆ సినిమా మా అందరిలో చాలా గొప్ప ధైర్యాన్ని ఇచ్చింది. ప్రేక్షకులు అలా తండోపతండాలుగా థియేటర్స్‌కి వస్తుంటే మా అందరికీ ధైర్యం వస్తుంది.'ఇరుముడి' సినిమా ఇండస్ట్రీ మొత్తానికి ఒక మంచి ఎనర్జీ ఇచ్చింది. శివ రాజ్‌కుమార్ గారు ఒక సూపర్‌స్టార్. మొన్ననే పెద్దితో సర్ప్రైజ్ చేశారు. మొన్న ఒక కథ విన్నప్పుడు, 'ఆ కథ కోసం శివ రాజ్‌కుమార్ గారి దగ్గరికి వెళ్ళండి' అని మా టీమ్‌కి చెప్పాను. తొందరలోనే వాళ్లు అప్రోచ్ అవుతారు. ఈ టీజర్‌లాగే రెండు గంటల సినిమా అద్భుతంగా ఉండాలని కోరుకుంటున్నాను. కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. 'కూర్మావతార్' సినిమాలో భాగం కావడం అదృష్టంగా భావిస్తున్నాను. నేను బాలయ్య గారి 'శాతకర్ణి' సినిమాలో చేశాను. రీసెంట్‌గా రామ్ చరణ్ గారి 'పెద్ది' సినిమాలో చేశాను. ఇప్పుడు 'కూర్మావతార్' సినిమాతో రావడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమాకు కొత్త దర్శకుడు హర్ష దర్శకత్వం వహిస్తున్నారు. నేను ఎప్పుడూ కొత్త దర్శకుడు, పాత దర్శకుడు అని చూడను. కథ నచ్చితే సినిమా చేస్తాను. దర్శకుడిని నమ్ముతాను. హర్ష అద్భుతమైన విజన్‌తో ఈ సినిమాను తీశారు. ఈ సినిమాలో సాయికుమార్ గారితో వర్క్ చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. మేము ఇప్పటి వరకు ఎన్నో సినిమాలు కలిసి చేశాం. వరలక్ష్మి శరత్ కుమార్ చాలా అద్భుతమైన పెర్ఫార్మర్.

# "రోమాంచకం" ప్రీ రిలీజ్



**వుదయం సినిమా:** బ్లాక్ బస్టర్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా సమర్పణలో భద్రకాళీ పిక్చర్స్ బ్యానర్ నిర్మిస్తున్న సినిమా "రోమాంచకం". సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్ కుమార్ జంటగా నటిస్తున్న ఈ చిత్రాన్ని ప్రణయ్ రెడ్డి వంగా నిర్మిస్తున్నారు. నూతన దర్శకుడు వేణుగోపాల్ రెడ్డి రూపొందిస్తున్నారు. ప్రేమ, హాస్యం, ఉత్కంఠ కలగలిపిన ఇంట్రెస్టింగ్ యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ గా ప్రేక్షకుల్ని ఉర్రూతలూగించేందుకు ఈ సినిమా సెప్టెంబర్ 3న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఏషియన్ సినిమాస్ ద్వారా ఈ చిత్రాన్ని సునీల్ నారంగ్ ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటకలో రిలీజ్ చేస్తున్నారు. ఈ రోజు స్టార్ హీరో విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా "రోమాంచకం" చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్ లో గ్రాండ్ గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోయాక్టర్ కమల్ మాట్లాడుతూ – నేను ఎప్పటి నుంచో ఇండస్ట్రీలో కొనసాగుతున్నాను. కానీ భద్రకాళీ పిక్చర్స్ ఆఫీస్ నుంచి ఈ సినిమా కోసం కాల్ వచ్చినప్పుడు చాలా హ్యాపీగా ఫీలయ్యాను. అదే నా లైఫ్ లో రోమాంచకం మూవ్ మెంట్. ఎందుకంటే నేను సందీప్ వంగా గారికి పెద్ద అభిమానిని. ఆయన సినిమాలను ఇష్టపడతాను. ఈ చిత్రం పెద్ద విజయం సాధించి టీమ్ అందరికీ పేరు తీసుకురావాలని కోరుకుంటున్నా. అన్నారు.యాక్టర్ సతీష్ మాట్లాడుతూ – నేను యాక్టర్ గా మారి ఇలాంటి ఒక మంచి సినిమాలో నటిస్తానని ఊహించలేదు. ఈ చిత్రంలో హీరో తండ్రి పాత్రలో నటించాను. ఈ అవకాశం ఇచ్చిన డైరెక్టర్ వేణుగోపాల్ గారికి థ్యాంక్స్. రోమాంచకం మూవీ యూత్ తో పాటు ఫ్యామిలీ ఆడియెన్స్ ను బాగా ఎంటర్ టైన్ చేస్తుంది అన్నారు.

# ఘనంగా జరిగిన గుడ్ టైం టీజర్

**వుదయం సినిమా:** కో క్రాఫ్ట్ మీడియా సమర్పణలో, మూవీ బ్రాట్స్ బ్యానర్ పై రమేష్ జిల్లా నిర్మాతగా, చాణక్య జిల్లా దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం గుడ్ టైం. సన్ స్టూడియోస్, లహరి మ్యూజిక్ ఆధ్వర్యంలో తాజాగా గుడ్ టైం మూవీ టీజర్ లాంచ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రమణారెడ్డి, లక్ష్మన్ గుంటూరు, వంశీ నందిపాటి, శశికిరణ్ టిక్క, నందు, ఐశ్వర్య



తదితరులు పాల్గొన్నారు.యు ఎఫ్ ఓ జోనల్ హెడ్ లక్ష్మణ్ గుంటూరు మాట్లాడుతూ... గుడ్ టైం సినిమాకు ఇక్కడి నుంచి మంచి టైం మొదలవుతుందని, తెలుగు సినిమా పరిశ్రమకు కూడా ఇది గుడ్ టైం అని తెలిపారు. చిన్న సినిమాలు ఈ సమయంలో అద్భుతంగా ఆడుతున్నాయని తెలిపారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ దినేష్ కార్తీక్ మాట్లాడుతూ.. సినిమా టీజర్ లాంచ్ ఈవెంట్ కు వచ్చిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. రెండు సంవత్సరాల క్రితం డైరెక్టర్ చాణక్య తనకు కథ చెప్పి, సినిమా పేరు గుడ్ టైం అని చెప్పినప్పుడు చాలా బాగా అనిపించింది మా గుడ్ టైం నడుస్తుంది అని అప్పుడే అనిపించింది అని తెలిపారు. సినిమా అవుట్ పుట్ చూసి కాన్ఫిడెంట్ తో ఉన్నట్లు తెలిపారు. మూవీ టీమ్ అందరికీ ఇది గుడ్ టైం అని తెలిపారు.హీరోయిన్ అన్యుక్త నలాని మాట్లాడుతూ... దర్శకుడు కథ చెప్పినప్పుడు ఎక్సైట్ అయ్యానని ఇలాంటి పాత్రలో తనను సెలెక్ట్ చేసిన దర్శకుడు చాణక్యకు ధన్యవాదాలు తెలిపారు.

# 'గర్జించే పోలీస్' నుంచి సాంగ్



**వుదయం సినిమా:** యాక్షన్, ఎమోషన్ అంశాలతో తెరకెక్కుతున్న 'గర్జించే పోలీస్' చిత్రంలోని సాంగ్ లాంచ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులు, సినీ ప్రముఖులు పాల్గొని పాటను విడుదల చేసి చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సాయి వెంకట్ మాట్లాడుతూ... "గర్జించే పోలీస్ సినిమాలోని పాటలు చాలా సూపర్‌గా ఉన్నాయి. సాంగ్ చాలా బాగుంది. సినిమా కూడా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను. చిత్ర యూనిట్‌కు నా శుభాకాంక్షలు" అన్నారు.దర్శకుడు టి. రాము మాట్లాడుతూ... "గర్జించే పోలీస్ సాంగ్ లాంచ్ కార్యక్రమం జరగడం చాలా ఆనందంగా ఉంది. సినిమా విషయంలో నేను చాలా హ్యాపీగా ఉన్నాను. ప్రేక్షకులను ఆకట్టుకునేలా యాక్షన్, ఎమోషన్ అంశాలతో సినిమాను రూపొందిస్తున్నాం. పాటలకు మంచి స్పందన వస్తుందని ఆశిస్తున్నాను" అన్నారు. నిర్మాత రామశర్మ మాట్లాడుతూ... "గర్జించే పోలీస్ సినిమా విషయంలో చాలా సంతోషంగా ఉన్నాను. దర్శకుడు టి. రాము సినిమాను అద్భుతంగా తెరకెక్కిస్తున్నారు. పాటలు, యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయి. ఈ సాంగ్‌కు మంచి ఆదరణ లభిస్తుందని నమ్ముతున్నాను" అన్నారు. ఈ సినిమాని త్వరలో విడుదల చేయాలని అనుకుంటున్నారు.

# శ్రీ విష్ణు – సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నం.39..

**వుదయం సినిమా:** యువ కథానాయకుడు శ్రీ విష్ణు, ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం ప్రొడక్షన్ నం.39. నేటి యువత జీవితంలో ఎదురయ్యే అనుభవాలు, భావోద్వేగాలు, కలలు, ఆశలు, ఆకాంక్షలు, సవాళ్లను ప్రతిబింబించే కథతో ఈ చిత్రం రూపొందుతోంది. ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అయ్యే సన్నివేశాలు, అన్ని రకాల భావోద్వేగాలతో కూడిన ఓ సరికొత్త ప్రయాణాన్ని ఈ సినిమా ఆవిష్కరించనుంది. ఈ సినిమా ప్రపంచాన్ని పరిచయం చేస్తూ మేకర్స్ తాజాగా ఓ చిన్న గ్లింప్స్‌ను విడుదల చేశారు. యువత జీవితానికి దగ్గరగా ఉండే అంశాలతో రూపొందుతున్న ఈ గ్లింప్స్ సినిమాపై ఆసక్తిని పెంచడంతో పాటు, కథ ఎలా ఉండబోతుందనే విషయంపై మరింత క్యూరియాసిటీని కలిగిస్తోంది. సహజమైన భావోద్వేగాలతో కూడిన ఈ కథ ప్రతి ఒక్కరి జీవితంలోనూ ఏదో ఒక సందర్భాన్ని గుర్తు చేసేలా ఉండబోతోంది.ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ ప్రారంభమైంది. హారికా సూర్యదేవర నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ఎస్. నాగ వంశీ సమర్పిస్తున్నారు. సన్నీ సంజయ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.యువతకు కనెక్ట్ అయ్యే కథాంశం, సహజమైన భావోద్వేగాలు, ఆహ్లాదకరమైన కథనంతో తెరకెక్కుతున్న ప్రొడక్షన్ నం.39 ప్రతి ఒక్కరూ తమను తాము చూసుకునేలా "ఇది మన అందరి కథ" అనే భావనను అందించనుంది.



Printed, Published & Owned by Sirikonda Maria, Ashish Publications H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 4-1-47, Kothur Janda, Hanmakonda, Warangal Urban - 506001, Telangana.
Editor : Sirikonda Maria, RNI No. TELTEL/2015/65064, E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676.